RNI.No. APTEL/2014/57702 Estd.: 2000 www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 12 | సంచిక : 77 | గుంటూరు | ఆదివారం, జూలై 20, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 1.00 | పేజీలు : 12




## గేమ్ ఛేంజర్‌గా

# రింగ్ రైలు

- నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక.. రహదారులు, రైలు మార్గాల విస్తరణ, రవాణా సౌకర్యం మెరుగుకు ప్రాధాన్యం
- అనేక జాతీయ రహదారులు నిర్మించారు. ఇంకా నిర్మాణలో అనేక రహదారులు ఉన్నాయి
- ఇక రైలు మార్గాల విస్తరణ కూడా జరుగుతోంది.
- హైదరాబాద్ చుట్టూ రింగ్ రైలు మార్గాన్ని నిర్మించే ప్రాజెక్టు, దేశంలోనే మొట్టమొదటి రకం ప్రయత్నంగా గుర్తింపు
- ఇటీవల పూర్తయిన ఫైనల్ లొకేషన్ సర్వేతో, ఈ ప్రాజెక్టు దిశగా కీలక అడుగు

హైదరాబాద్

కేంద్రంలో ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక, నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక.. రహదారులు, రైలు మార్గాల విస్తరణ, రవాణా సౌకర్యం మెరుగుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. అనేక జాతీయ రహదారులు నిర్మించారు. ఇంకా నిర్మాణలో అనేక రహదారులు ఉన్నాయి. ఇక రైలు మార్గాల విస్తరణ కూడా జరుగుతోంది. ఈ క్రమంలో తెలంగాణలో కూడా రహదారులు, రైలు మార్గాల విస్తరణ జరుగుతోంది. తాజాగా. హైదరాబాద్ చుట్టూ రింగ్ రైలు మార్గాన్ని నిర్మించే ప్రాజెక్టు, దేశంలోనే మొట్టమొదటి రకం ప్రయత్నంగా గుర్తింపు పొందింది. ఇటీవల పూర్తయిన ఫైనల్ లొకేషన్ సర్వేతో, ఈ ప్రాజెక్టు దిశగా కీలక అడుగు పడింది. సికింద్రాబాద్ నుంచి దేశంలోని వివిధ రాష్ట్రాలకు వెళ్లే ఆరు రైలు మార్గాలతో అనుసంధానం కానున్న ఈ ప్రాజెక్టు, రాష్ట్ర రవాణా వ్యవస్థను విప్లవాత్మకంగా మార్చనుంది. హైదరాబాద్ చుట్టూ నిర్మించే ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టు రాష్ట్ర రవాణా వ్యవస్థను మార్చివేయనున్న ఒక గేమ్?ఛేంజర్. ఈ 536- 564 కిలోమీటర్ల - మిగతా3లో



తెలంగాణ హైకోర్టు నూతన సీజేగా

## జస్టిస్ ఏకే సింగ్ ప్రమాణస్వీకారం

- రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- గతంలో ఆయన త్రిపుర హైకోర్టు న్యాయమూర్తిగా
- ఈ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరు

తెలంగాణ హైకోర్టు నూతన సీజేగా జస్టిస్ ఏకే సింగ్ ప్రమాణస్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో ఆయన చేత గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించారు. గతంలో ఆయన త్రిపుర హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. ఈ ప్రమాణస్వీకారం - మిగతా3లో

## ఇది ఎన్నో ఏళ్ల కల

### దాన్ని ప్రధాని మోదీ సాకారం చేశారు

- 'కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఎన్నో ఏళ్ల కళ
- ప్రధాని మోదీ ఆ కలను సాకారం చేశారు
- డిసెంబర్ వరకు సివిల్ కన్‌స్ట్రక్షన్ మొత్తం పూర్తి అవుతుంది
- 2026లో మాన్యుఫాక్చరింగ్ మొదలవుతుంది
- ఇంజన్లు, బోగీలు, మెట్రో ట్రైన్స్ తయారీ జరుగుతుంది



హన్మకొండ

నాలుగు దశాబ్దాల ఓరుగలు వాసుల కల సాకారమైందన్నారు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి. కాజీపేట రైల్వేస్టేషన్‌కు సంబంధించి కోచ్‌ల తయారీ ఫ్యాక్టరీ, వ్యాగన్ తయారీ, ఓవర్ హాలింగ్ పనులు జరుగుతున్న క్రమంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్.. జూన్ 19 కాజీపేటలో పర్యటించారు. అక్కడ జరుగుతున్న పనులను కిషన్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఎన్నో ఏళ్ల కళ. ప్రధాని మోదీ ఆ కలను సాకారం చేశారు. డిసెంబర్ వరకు సివిల్ కన్‌స్ట్రక్షన్ మొత్తం పూర్తి అవుతుంది. 2026లో మాన్యుఫాక్చరింగ్ మొదలవుతుంది. ఇంజన్లు, బోగీలు, మెట్రో ట్రైన్స్ తయారీ జరుగుతుంది. అతి పెద్ద మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌గా కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ - మిగతా3లో



## 2027 నాటికి మూడో అతి పెద్ద ఆర్థికశక్తిగా భారత్

- కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- 2014లో భాజపా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి దేశంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది



## వచ్చే వారం యూకే పర్యటనకు మోదీ..

- ఎఫ్‌టీఏపై సంతకం చేయనున్న ప్రధాని
- మూడేండ్ల చర్చల ఫలితంగా గత మే నెలలో భారత్-యూకేల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది
- దీనిద్వారా యూకేలో భారతీయ వస్తుసేవలకు మార్కెట్ పెరగనుంది

## నేను ఎవరికీ భయపడేది లేదు...

- బండి సంజయ్‌కి స్ట్రాంగ్ కౌంటర్
- హుజురాబాద్ తెలంగాణ ప్రతీకకు అడ్డా
- ఇక నుంచి అక్కడ స్ట్రైట్ ఫైట్ ఉంటుంది
- స్ట్రీట్ ఫైట్ మాత్రం ఉండదు
- రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలను దాటి తాను ముందుకు వచ్చా
- దక్షిణ భారతదేశంలో తన నియోజకవర్గానికి నేరుగా వచ్చి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశం పెట్టారు



హైదరాబాద్

కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కి బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. హుజురాబాద్‌లో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శామీర్‌పేట్‌లోని ఈటల రాజేందర్ ఇంటికి శనివారం కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఈటల రాజేందర్ మాట్లాడారు. హుజురాబాద్ తెలంగాణ ప్రతీకకు అడ్డా అని ఉద్ఘాటించారు. ఇక నుంచి అక్కడ స్ట్రైట్ ఫైట్ ఉంటుందని.. స్ట్రీట్ ఫైట్ మాత్రం ఉండదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలను దాటి తాను ముందుకు వచ్చానని చెప్పుకొచ్చారు. అప్పుడు కేసీఆర్ తన విషయంలో చేసింది అదేనని గుర్తుచేశారు. అయినా హుజురాబాద్ - మిగతా3లో



## హైదరాబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం

- 9 జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలర్ట్‌ను జారీ
- రాబోయే రెండు గంటల్లో రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు
- ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన జిల్లాలకు మినహా అన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ



## ఏకపక్ష ఆంక్షలను ఎప్పటికీ పాటించబోం

- ఈయూపై భారత్ ఆగ్రహం
- ద్వంద్వ ప్రమాణాలు పాటించడం మంచిది కాదు
- ముఖ్యంగా ఇంధన వాణిజ్య విషయంలో అలా చేయడం తగదు
- ఏకపక్షంగా విధించే ఆంక్షలను భారత్ ఎప్పటికీ పాటించదు

# సంపాదకీయం

## జిలేబీ, సమోసాలపై హెచ్చరికలా!

ఆరోగ్యకరమైన ఆహారం అలవాట్ల వల్లనే జీవనశైలి చక్కగా సాగుతుంది. తీసుకున్న ఆహారంలో అత్యధిక మోతాదులో నూనెలు, చక్కెర, వినియోగిస్తుండటంతో అనేక రకాల వ్యాధులు దాపురిస్తున్నాయి. ముఖ్యంగా స్థూలకాయం, మధుమేహం, అధిక రక్తపోటు, హృద్రోగాలు సంక్రమించడానికి అతిగా వేపుళ్లు, చక్కెర, నూనెవంటకాలు, ఉప్పు కారంతో నిండిన స్నాక్స్ వంటివి కారణమవుతున్నాయని నివేదికలు చెబుతున్నాయి. ఇలాంటి ఆహార, పానీయాలు తీసుకోవడం మానకుంటే దేశంలో 44 కోట్ల మంది స్థూలకాయులుగా మారిపోతారని లాన్సెట్ జర్నల్ నివేదిక ఇటీవలనే హెచ్చరించింది. ఈ నేపథ్యంలో అనారోగ్యకర ఆహారపు అలవాట్లపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం కూడా కొన్ని లక్షాలని అమలు చేయడానికి సిద్ధమవుతోంది. ఇదే లక్ష్యంతో నాగపూర్ ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) క్యాంపస్‌లో ఏయే ఆహార పదార్థాలను తీసుకుంటే ఎలాంటి వ్యాధులు వస్తాయో హెచ్చరిస్తూ భారీ పోస్టర్లు, బోర్డులు ప్రదర్శించడానికి సన్నాహాలు మొదలయ్యాయి. సమోసా, జిలేబీ, (%ఘుఎశీయిు,జీుశ్రీవఎఱ%) వడాపావ్, లడ్డూలు తదితర సంప్రదాయ వంటకాలతోపాటు చిరుతిళ్లవల్ల తలెత్తే అనారోగ్య సమస్యల గురించి వివిధ మార్గాల ద్వారా హెచ్చరికలు ముమ్మరంగా ప్రచారం చేయాలని కేంద్ర ఆరోగ్యశాఖ అన్ని ప్రభుత్వశాఖలు, విభాగాలకు ఆదేశాలిచ్చింది. ఈ శాఖ కార్యదర్శి శ్రీవాత్సవ జూన్ 21న వివిధ శాఖలకు లేఖలు రాశారు. మొదట ప్రయోగాత్మకంగా నాగపూర్ ఎయిమ్స్ నుంచి ఈ కేంపైన్ ప్రారంభమవుతుంది.

ఈ విధమైన చొరవ రెండు నెలల క్రితం సిబిఎస్ఇ చేపట్టింది. సిబిఎస్ఇ తన అనుబంధ స్కూళ్లు అన్నిటికీ చక్కెర తక్కువగా ఉండే ఆహార పదార్థాలు పిల్లలు తీసుకునే విధంగా సూచనలతో సుగర్‌బోర్డులు ప్రదర్శించాలని ఆదేశించింది. చక్కెర అధిక శాతం వినియోగించడం వల్ల 2005 2021 మధ్యకాలంలో పురుషుల్లో 15% నుంచి 24% అలాగే మహిళల్లో 12% నుంచి 23% ఊబకాయం పెరిగిందని ఎన్ఎఫ్‌హెచ్ఎస్ డేటా వెల్లడించింది. దేశంలోని స్నాక్స్‌లో చక్కెర, నూనె ఏమోతాదులో వాడుతుంటారో స్పష్టం కానప్పటికీ, వీటిని ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో హెచ్చరికల అవసరం ఎంతైనా ఉంది. పొగాకు ఉత్పత్తులపై ఏ విధంగా హెచ్చరికలు ప్రదర్శిస్తున్నారో అదే విధంగా స్నాక్స్‌పై కూడా హెచ్చరికలు అమలు చేయడం తప్పనిసరి. అయితే జిలేబీ, సమోసా తదితర వంటకాల్లో నూనె, చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉంటున్నాయని, సిగరెట్ ప్యాకెట్లపై పెట్టిన హెచ్చరిక బోర్డుల్లాగే ప్రజలకు అవగాహన కల్పించేందుకు బోర్డులు ఏర్పాటు చేయాలని కేంద్రం ఆదేశించినట్టు వచ్చిన వార్తలను కేంద్రం కొట్టిపారేసింది. సాధారణ ఆరోగ్య సలహా మాత్రమే జారీచేశామని సంబంధిత వంటకాల పేర్లను ప్రస్తావించలేదని స్పష్టం చేసింది. అయితే ఆరోగ్య నిపుణులు చెబుతున్న ప్రకారం జిలేబీ, సమోసా, లడ్డూల్లో అధిక మొత్తంలో నూనె, చక్కెర స్థాయిలు ఉండటం వాస్తవమే. వీటిని మోతాదుకు మించి తీసుకుంటే అనారోగ్యానికి దారితీసే అవకాశాలు ఉన్నాయి. ఉదాహరణకు ఒక గులాబ్ జామ్‌లో దాదాపు నాలుగైదు టీస్పూన్‌ల చక్కెర ఉంటుంది. అదే ఒక సమోసాలో 11 నుంచి 12 గ్రాముల ఆయిల్ ఉంటుందని అంచనా. ఇలాంటి ఆహార పదార్థాలు రోజూ తింటే ఊబకాయం, మధుమేహం, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ వీటిపై నిషేధం విధించాలన్న ఆలోచన ప్రభుత్వాలకు లేదు. కానీ వీటి విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. స్నాక్స్‌పై ఆరోగ్యమంత్రిత్వశాఖ ఇప్పుడు కళ్లుతెరిచి హెచ్చరికలు జారీ చేయడం విస్మయం కలిగిస్తోంది. ఎందుకంటే అనారోగ్యకర ఆహార ప్యాకేజీలపై ప్రజలకు హెచ్చరికలు జారీ చేయాలన్న సంగతే గత కొన్నేళ్లుగా పట్టించుకోవడం లేదు. ఈ ప్యాకేజీల మార్కెట్‌ను క్రమబద్ధీకరించడం కానీ, ప్రకటనలను నివారించడం కానీ ఏవీ జరగడం లేదు. కొవ్వు, చక్కెర, ఉప్పు అత్యధిక స్థాయిలో ఉండే ఆహార పదార్థాల ప్యాకేజీలపై విదేశాల్లో అదనపు పన్నులు విధిస్తూ వినియోగాన్ని తగ్గించ గలుగుతున్నారు.

డయాబెటిస్, గుండె జబ్బులు, క్యాన్సర్, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు, రక్తపోటు వంటి కామన్ నాన్‌కమ్యూనికబుల్ వ్యాధుల నివారణకు, నియంత్రణకు జాతీయ కార్యాచరణ ప్రణాళిక అమలు చేసినట్టుగానే ఫుడ్‌సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఎఐ) నిబంధనలు కూడా సవరించవలసి ఉంది. ఈమేరకు ఫుడ్ ప్యాకెట్ల కవర్‌పై లేబుళ్లపై ఆయా పదార్థాల పోషక విలువల శాతం వివరిస్తూ హెచ్చరికలు ముద్రించవలసి ఉంది. ఎఫ్ఎస్ఎస్ఎఐ (ప్యాకేజింగ్ అండ్ లేబెల్లింగ్) రెగ్యులేషన్ 2020 లో సవరణలు జరిగాయి. సుప్రీం కోర్టు కూడా ఈఫుడ్ ప్యాకెట్లపై లేబిళ్లు ప్రచురించాలని కూడా ఆదేశించింది. హెచ్ఎఫ్ఎస్ఎస్ (హైలెవెల్స్ ఆఫ్ ఫ్యాట్, సుగర్, అండ్ సాల్ట్) ఫుడ్ అండ్ బెవరేజి ఉత్పత్తులపై లేబిళ్లు ముద్రించాలని, అందులో హెచ్చరికలు సూచించాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. హెచ్ఎఫ్ఎస్ఎస్ అంటే అత్యధిక స్థాయిల్లో కొవ్వు, చక్కెర, ఉప్పు ఉన్నాయని నిర్వచించాల్సి ఉంది. కానీ ఇంతవరకు ఇది ఖరారు కాలేదు సరికదా ఆమోదం పొందలేదు. ఐసిఎంఆర్ఎన్ఐఎన్ అధ్యయనంలో హెచ్చరికల లేబిళ్లు, న్యూట్రీస్టార్ రేటింగ్స్, ఒక మోస్తరు అనారోగ్యకర ఆహార పదార్థాలనైనా వినియోగించేందుకు నిర్ణయం తీసుకోడానికి తోడ్పడ్డాయని తేలింది.

అనారోగ్యకర ఆహార పదార్థాల వినియోగాన్ని చట్టపరంగా నియంత్రించే పాలనాపరమైన విధానాలు అమలు కాకుంటే వాటిపై అవగాహన కల్పించడానికి ఎంతగా హెచ్చరికలు ముద్రించినా అవి గుర్తులు గానే మిగిలిపోతాయి తప్ప ఎలాంటి ప్రయోజనం నెరవేరదు.

# ఒక తీపి అనుభూతికి అంకితమైన దినోత్సవం

## జాతీయ ఐస్‌క్రీమ్ దినం

వేసవి ఎండల్లో చల్లదనం కోరుకునే ప్రతి మనిషి హృదయంలో ఒకే ఒక్క మధురమైన ఆలోచన మెల్లగా ప్రవేశిస్తుంది ఎ ఐస్‌క్రీమ్. అది కేవలం రుచి కాదు ఒక జ్ఞాపకం, ఒక చిరునవ్వు, ఒక తీపి అనుభూతి. చిన్నారుల కళ్లు మెరిపించే తీయదనం, యువత మధ్య మైత్రిని పెంపొందించే ఆహ్లాదకరమైన సందర్భం, కుటుంబాలలో ఒక అప్రతిమ బంధాన్ని నిర్మించే ఉత్సాహాన్నీ ఇది కలిగిస్తుంది. ఈ విశిష్టతకు గుర్తుగా ప్రతి సంవత్సరం జూలై మూడవ ఆదివారం జాతీయ ఐస్‌క్రీమ్ దినోత్సవం ఘనంగా నిర్వహించ బడుతోంది. ఈ సంవత్సరం అది జూలై 20, 2025 న జరుపు కుంటున్నారు.

ఐస్‌క్రీమ్ చరిత్రకు మనం గమనించే ప్రతి అడుగు విశేషమైనదే. క్రీస్తుపూర్వం రెండవ శతాబ్దం నుంచే చైనాలో మంచుతో కలిపిన పండ్ల రసాన్ని ఆస్వాదించే సాంప్రదాయం ఉందని చరిత్ర చెబుతుంది. రోమన్ సామ్రాజ్యం లోనూ, పర్షియన్ రాజరికంలోనూ మంచుతో తీపి పదార్థాలను ఉపయోగించే వారట. అయితే ఆధునిక ఐస్‌క్రీమ్‌కు శాస్త్రీయ రూపం 16వ శతాబ్దం ఇటలీ నుంచే ఆవిర్భవించింది. చైనా నుంచి వచ్చిన తయారీ పద్ధతులను మార్కో పోలో ఇటలీకి పరిచయం చేశాడు. అక్కడి నుండి ఐస్‌క్రీమ్ రుచులు ఫ్రాన్స్, ఇంగ్లండ్ మీదుగా 18వ శతాబ్దంలో అమెరికా భూభాగంలోకి అడుగు పెట్టాయి.

అమెరికాలో మొదటిసారిగా 1744లో ఐస్‌క్రీమ్ ప్రస్తావన లభించింది. 1790 నాటికి జార్జ్ వాషింగ్టన్ విందుల్లో దీన్ని ఉపయోగించాడన్న ఆధారాలు ఉన్నాయి. అయితే 1851లో జాకబ్ ఫస్సెల్ అనే వ్యాపారి వాణిజ్య పరంగా ఐస్‌క్రీమ్ తయారీ ప్రారంభించడంతో ఇది సామాన్యులకు కూడా అందుబాటులోకి వచ్చింది. అప్పటివరకు రాజ కుటుంబాలకు మాత్రమే పరిమితమైన ఈ తీయదనం, ప్రజల జీవితాల్లో ఒక భాగంగా మారిపోయింది.

ఈ నేపథ్యంతో, 1984లో అప్పటి అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రేగన్





జూలై మాసాన్ని "నేషనల్ ఐస్‌క్రీమ్ మంత్"గా ప్రకటించడమే కాదు, జూలై మూడవ ఆదివారం రోజున "నేషనల్ ఐస్‌క్రీమ్ డే"గా అధికారికంగా గుర్తింపు ఇచ్చారు.

ఐస్‌క్రీమ్‌ను అమెరికన్ ప్రజల జీవనశైలిలో భాగమైన "సాంస్కృతిక మధురత"గా అభివర్ణించారు. ప్రస్తుతం ఈ దినోత్సవాన్ని అమెరికాతో పాటు అనేక దేశాలలో, భారత దేశంలో కూడా ఎంతో ఉత్సాహంగా జరుపు కుంటున్నారు. ప్రముఖ బ్రాండ్లు ప్రత్యేక రుచులు, ఆఫర్లు, "బయ్ వన్ గెట్ వన్", "రూ. 1 లో స్కూప్", "ఫ్లేవర్ సర్‌ప్రైజ్" వంటి ఆఫర్లతో వినియోగ దారులను ఆకర్షిస్తున్నాయి. సోషల్ మీడియాలో హ్యాష్‌ట్యాగ్‌తో వేలాది మంది తమ అనుభవాలను పంచు కుంటున్నారు. ఐస్‌క్రీమ్ రకాలు అనేకం ఎ ఇటలీ గలాటో నుండి భారతీయ కూల్ఫీ వరకుబీ సాఫ్ట్ సర్వ్ నుండి ఫ్రోజెన్ యోగర్ట్ వరకూబీ చాక్లెట్ బైట్ నుండి పచ్చిమామిడి మజ్జిగ వరకూ. వెగన్ ఐస్‌క్రీమ్‌లు, డైరీ-ఫ్రీ, షుగర్ ఫ్రీ, ప్రొటీన్ ఐస్‌క్రీమ్‌లు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తయారవు తున్నాయి. ఇది ఆరోగ్యానికి హానికరమని చెప్పడంలో వాస్తవం ఉండక పోయినా, సరిఅయిన పరిమితిలో తీసుకుంటే ఐస్‌క్రీమ్ మానసిక ఆనందాన్ని కలిగించే టానిక్‌లా పనిచేస్తుంది. ఇండియాలో ఈ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోంది. 2023 నాటికి భారత ఐస్‌క్రీమ్ మార్కెట్ ?6,200 కోట్లను దాటి పోయింది. 5,000కి పైగా బ్రాండ్లు ఎ అమూల్, మదర్ డైరీ, నాచురల్స్, క్రీమ్‌బెల్ల, హెవెన్స్, హావ్‌మోర్ వంటివి విస్తృత స్థాయిలో వ్యాపారాన్ని చేస్తున్నారు. ఇప్పుడు ఐస్‌క్రీమ్‌ను కేవలం వేసవిలో కాకుండా, పండుగల, వేడుకల భాగంగా, లేదా రోజువారీ డెజర్ట్‌గా కూడా తీసు కుంటున్నారు. పుట్టిన రోజులు, పెళ్లిళ్లు, ఫ్యామిలీ గెదరింగ్స్, పబ్లిక్ ఈవెంట్స్ ఎ ఏ సందర్భమైనా ఐస్‌క్రీమ్ లేకుండా పూర్తికాలేదు. ఇది చిన్నపిల్లల ముచ్చట్లలో ఆవిరైపోయే ఓ మజిలీ, ప్రేమికుల మధ్య పంచుకునే మధురత, వృద్ధుల నోట గుర్తొచ్చే బాల్యానుభూతి. ఒక్క స్కూప్ చల్లదనం మనసు లోనూ ఒక వెచ్చదనాన్ని కలిగించ గలదు. ఈ దినోత్సవాన్ని ప్రత్యేకంగా చేయడానికి మనం ఇంట్లోనే ఐస్‌క్రీమ్ తయారు చేయవచ్చు. పిల్లలతో కలిసి తీయదనాన్ని సృష్టించడం ద్వారా వారి మనో వైకల్యాలనూ పెంపొందించవచ్చు. స్వచ్ఛమైన పదార్థాలతో తయారైన ఐస్‌క్రీమ్‌లు ఆరోగ్యకరమై ఉంటాయి. యువత ఈ రంగంలో నూతన వ్యాపార అవకాశాలను పరిశీలించవచ్చు. ఈ నేపథ్యంలో చెప్పదగ్గ విషయం ఒక్కటే ఎ ఐస్‌క్రీమ్ అనేది కేవలం తీపి పదార్థం కాదుబీ అది ఒక అనుభూతి, ఒక జీవనశైలి, ఒక బంధాన్ని, ఒక నవ్వును, ఒక జ్ఞాపకాన్ని కలిగించే మధురత. మన జీవితాల్లోని చిన్న ఆనందాలను గుర్తు చేస్తూ, వాటిని గౌరవించు కోవడం అనేది ఈ దినోత్సవం ద్వారా మనం నేర్చుకోవాల్సిన ముఖ్యమైన సందేశం. ఈ జూలై 20న ఎ మనం చిన్నపిల్లలా నవ్వుతూ, కుటుంబంతో కలిసి ఒక స్కూప్ ఐస్‌క్రీమ్ తింటూ జీవితాన్ని మళ్లీ ఒకసారి తీపిగా ఆస్వాదిద్దాం.


రామ కిష్టయ్య సంగన భట్ల...

# వ్యూహాల వేదిక చెస్ ఆటకు అంతర్జాతీయ ఘనత"




ప్రపంచ మేధో క్రీడలలో అగ్రస్థానంలో నిలిచిన చెస్ ఆటకు అంకితంగా ప్రతి సంవత్సరం జూలై 20న అంతర్జాతీయ చెస్ దినోత్సవం జరుపు కుంటారు. ఇది కేవలం ఆట మాత్రమే కాకుండా మానవ మేధస్సు, వ్యూహాత్మక ఆలోచన, బుద్ధి వికాసానికి మార్గదర్శకంగా నిలిచే ఒక అద్భుతమైన మేధో ప్రయోగశాల. చెస్ ఆటకు భారత దేశమే జన్మస్థలం. గుప్త వంశపు కాలంలో ఆవిర్భవించిన చతురంగం అనే ఆటే ప్రస్తుతం చెస్‌గా పరిణామమైంది. నలుగురు ఆటగాళ్లతో ఆరంభమైన ఈ వ్యూహాత్మక క్రీడ, కాలక్రమేణా పర్షియన్ల వద్ద షత్రంజ్‌గా మారింది. అక్కడి నుంచి అరబ్ దేశాల గుండా యూరోపుకు చేరి చివరికి 'చెస్'గా అభివృద్ధి చెందింది. 1924 జూలై 20న ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో అంతర్జాతీయ చెస్ సమాఖ్య ఫిడే ( FIDE ) స్థాపించ బడింది. దీని గుర్తుగా 1966లో ఫిడే ఈ రోజును అంతర్జాతీయ చెస్ దినోత్సవంగా ప్రకటించింది. తరువాత 2019లో ఐక్యరాజ్య సమితి కూడా దీనిని అధికారికంగా గుర్తించింది. అప్పటి నుంచీ ఈ దినం ప్రపంచ వ్యాప్తంగా చెస్ ఔత్సాహికులు, నిపుణులు, శిక్షణ సంస్థలు జరుపు కుంటున్నాయి.

చెస్ అనేది కేవలం ఆట కాదు ఇది మానసిక శక్తిని పెంపొందించే సాధన. ఇందులో ప్రతిదీ వ్యూహాత్మకత. ప్రతి కదలిక ముందే ఊహిస్తూ నిర్ణయం తీసుకోవాలి. ఇది వ్యూహాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యం, ఏకాగ్రత, జ్ఞాపక శక్తి, ఆత్మ నియంత్రణ, సహనం వంటి అంశాలను అభివృద్ధి చేస్తుంది. సహనంతో కూడిన దీర్ఘ దృష్టిని పెంపొందిస్తుంది. చిన్న పిల్లలలో ఆలోచనా సామర్థ్యం పెరుగుతుంది. పెద్దవారికి ఒత్తిడిని నియంత్రించే ఒక మానసిక వ్యాయామంగా చెస్ సేవలందిస్తోంది. దీని వల్ల అభ్యాసకునిలో విశ్లేషణాత్మక దృష్టి, సృజనాత్మకత పెరుగుతుంది. ఇది భౌతిక శ్రమను కాకుండా మేధస్సును పరీక్షించే ఆట. భారత దేశం చెస్ క్రీడలో అనూహ్య ప్రావీణ్యాన్ని ప్రదర్శిస్తున్నది. విశ్వనాథన్ ఆనంద్ వంటి ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన మేధావిని ఈ దేశం ప్రపంచానికి అందించింది. ఆయన ప్రభావంతో దేశంలో చెస్ ఉద్యమంగా మారింది. ప్రగ్యానంద, డి గుకేష్, అర్జున్ ఎరిగైసీ, లియోన్ మెండోన్సా వంటి అనేకమంది యువ గ్రాండ్ మాస్టర్లు అంతర్జాతీయ స్థాయిలో ఘనతలను నమోదు చేస్తూ భారత ప్రతిష్ఠను నిలబెడుతున్నారు. ఇటీవల డి గుకేష్ పిన్న వయసులోనే ప్రపంచ ఛాంపియన్‌షిప్‌కు అర్హత పొందడం చరిత్ర సృష్టించిన ఘట్టం. భారత యువత చెస్ పట్ల చూపుతున్న ఆసక్తి భవిష్యత్ తరాలకు మేధో మార్గాన్ని చూపుతోంది. కరోనా సమయంలో చెస్ గేమ్‌కి విపరీతంగా ఆన్‌లైన్ ప్రాచుర్యం లభించింది. "చెస్ డాట్ కామ్", "లిచెస్", "చెస్24" వంటి డిజిటల్ ప్లాట్‌ఫార్ములు ప్రపంచం నలుమూలల ఆటగాళ్లను కలిపాయి. ఇంటి నుంచే వందలాది ఆటగాళ్లతో పోటీలు, శిక్షణలు, సిమల్టేనియస్ ఎగ్జిబిషన్లు నిర్వహించగలిగే అవకాశం కల్పించాయి. డిజిటల్ టోర్నమెంట్లు, వీర్చువల్ చెస్ క్లాసులు, బ్రాడ్‌కాస్టింగ్ ద్వారా చెస్ ఆట ప్రపంచ యువతకు మరింత చేరువైంది. ఈ గేమ్‌కి భౌగోళిక, భాషా అవరోధాలేమీ ఉండవు. అందుకే చెస్ అంతర్జాతీయ స్నేహసూక్తికి మారుపేరు. ప్రపంచ వ్యాప్తంగా జూలై 20న అనేక దేశాలలో చెస్ టోర్నమెంట్లు, ప్రదర్శనలు, వర్క్‌షాప్‌లు, గ్రాండ్ మాస్టర్లతో ప్రత్యక్ష గేమ్‌లు, బుక్ లాంచ్‌లు, చరిత్రపై డాక్యుమెంటరీలు, యువత కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. భారతదేశంలోనూ పాఠశాలల స్థాయిలో టోర్నీలు, చెస్ శిక్షణా శిబిరాలు, గణిత శాస్త్రం, భౌతిక శాస్త్రం వంటి పాఠ్యాంశాలతో చెస్ గేమ్‌ను అనుసంధానం చేయాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు. భవిష్యత్ దిశలో చెస్ ఆటను పాఠశాలల విద్యలో భాగం చేయడం అత్యవసరం. ఇది విద్యార్థులలో స్వావలంబన, లోతైన ఆలోచన, సరైన నిర్ణయం తీసుకునే సామర్థ్యం వంటి జీవన నైపుణ్యాలను అలవర్చగలదు. చాలా దేశాలలో, ముఖ్యంగా రష్యా, చైనాలలో చెస్ చదువుతో అనుసంధానమై ఉంది. భారత్‌లోనూ అదే మార్గాన్ని అనుసరించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం, క్రీడా సంస్థలు, సమాజం చెస్ ఆటకు మరింత ప్రోత్సాహం అందించాలి. చెస్ ఆట అనేది శరీరాన్ని కదిలించని పోరాటం, కానీ మనసును మెలికలు తిరిగించే యుద్ధరంగం. ఇది మానవ మేధస్సుకు, ఓర్పుకు, తత్వ చింతనకు, విజ్ఞాన వికాసానికి మార్గాన్ని చూపుతుంది. అంతర్జాతీయ చెస్ దినోత్సవం మానవ జ్ఞానాన్ని సాక్షాత్కరించే ఒక రోజు మాత్రమే కాదు, మానవుడు తాను ఎదుర్కొంటున్న సమస్యలను ఎంత వ్యూహాత్మకంగా పరిష్కరించ గలడో గుర్తు చేసే మహోన్నత సందర్భం. ఒక మంచి చెస్ కదలిక జీవితాన్నే మార్చ గలదు అనే మాట యథార్థం. ప్రపంచాన్ని సమర్థంగా ఆలోచించే దిశగా మనమంతా ఆ కదలికలు మొదలెట్టాల్సిన అవసరం ఇప్పుడు మరింత స్పష్టంగా ఉంది.

# చంద్రుణి చేరిన మానవ గమనం


## చందమామపై నాటి ఓ చిన్న అడుగు, నేటి అంతరిక్ష ఆవిష్కరణలకు ఓ భారీ ముందడుగు

అమెరికాకు చెందిన నాసా (నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్) సాధించిన అద్భుత విజయ చరిత్రగా 20 జూలై 1969 నిలుస్తున్నది. ఇదే రోజు నాసా ప్రయోగించిన "అపోలో 11" అంతరిక్ష నౌకలో "నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్" చందమామ ఉపరితలంపై తొలి మానవ కాలు మోపడం జరిగింది. ఈ అపూర్వ ఘటనకు గుర్తుగా ప్రతి ఏట 20 జూలై రోజున "అంతర్జాతీయ చందమామ దినోత్సవం" లేదా "ఇంటర్నేషనల్ మూన్ డే" నిర్వహించాలని నాటి అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ చేసిన ప్రతిపాదనతో 1975 నుంచి పాటించడం కొనసాగుతున్నది. అపోలో 11 చంద్రుడి ఉపరితలంపై దిగిన ఆరు గంటల తర్వాత బయటకు వచ్చి చంద్రుడి ఉపరితలంపై కాలు మోపి రెండున్నర గంటల పాటు తిరుగుతూ అధ్యయనం చేయడం విశేషం. అదే అంతరిక్ష నౌకలో ఉన్న బజ్ ఆల్డ్రిన్ అనే వ్యోమగామి చందమామపై కాలు మోపిన రెండవ వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయారు. వీరిరువురు కలిసి చంద్ర మండలంపై కలియ తిరుగుతూ, 47.5 పౌండ్ల పదార్థాలను పరిశోధనల నిమిత్తం సేకరించడం జరిగింది. అపోలో 11లో ప్రయాణించిన మూడో వ్యక్తి పైలెట్ మైఖేల్ కోలిన్స్ చంద్రమండలంపైకి దిగకుండా ఆ ఇరువురు వచ్చేంతవరకు నౌకలోనే వేచి ఉన్నారు. ఈ అంతరిక్ష అద్భుత ఘటనను అమెరికన్లు, ప్రపంచ మానవాళి తమ తమ టివీల్లో చూసి ఆశ్చర్యచకితులు కావడం జరిగింది.

నాటి ఓ చిన్న అడుగు, నేటి ఓ భారీ ముందడుగు:

చందమామ ఉపరితలంపై ప్రథమ అడుగు వేసిన నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ వెంటనే మాట్లాడుతూ "నేడు మనిషి వేసిన ఓ చిన్న అడుగు, రేపటి తరం మానవాళికి భారీ ముందడుగు" అంటూ అభివర్ణించడం సముచితంగా ఉన్నది. 1969 -72 మధ్య ఆరు అంతరిక్ష వ్యోమనౌకలు అపోలో 11తో పాటు అపోలో 12, 14, 15, 16, 17ల ద్వారా 12 మంది వ్యోమగాములు చంద్రమండల ఉపరితలంపై కాలు మోపడం జరిగింది. అంతర్జాతీయ చందమామ దినం-2025 ఇతివృత్తంగా "వన్ మూన్, వన్ విజన్, వన్ ఫ్యూచర్ (ఒకే చంద్రుడు, ఒకే లక్ష్యం, ఒకే భవిష్యత్తు)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతున్నది.

చందమామ పుట్టుక, మనుగడ:




స్వయం ప్రకాశిత అతి భారీ అంతరిక్ష గోళాలను నక్షత్రాలు అని, సూర్యుడి లాంటి నక్షత్రం చుట్టు తిరిగే స్వయం ప్రకాశితం కాని అంతరిక్ష గోళాలను గ్రహాలు అని, గ్రహాల చుట్టూ తిరిగే స్వయం ప్రకాశితం కాని అంతరిక్ష గోళాలను ఉప గ్రహాలు అని పిలుస్తున్నాం. శాస్త్రీయ పరికల్పన ప్రకారం, 4.6 బిలియన్ సంవత్సరాల క్రితం భూమి, అంగారక గ్రహం ఢీకొనడం ఫలితంగా చంద్రుడు అనే శాశ్వత ఉపగ్రహం ఏర్పడింది. భూమితో పోల్చితే నాలుగు రెట్లు చిన్నదైన చందమామ వ్యాసార్థం 3,479 కిమీలు, ద్రవ్యరాశి భూమి కన్న 80 రెట్లు తక్కువగా ఉంటూ, సాంద్రత ఘనపు మీటర్‌కు 3,340 కేజీలు ఉంటుంది. భూమి నుండి 2.39 లక్షల కిమీ దూరంలో ఉన్న చంద్రుడి ఉపరితలంపై సగటు ఉష్ణోగ్రత 107 డిగ్రీల సెల్సియస్, రాత్రి పూట -153 డిగ్రీలతో ఉంటూ, 27.3 రోజులకు ఒకసారీ భూమి చుట్టు తిరుగుతుంది. చందమామ స్వయం ప్రకాశితం కానప్పటికీ సూర్యుడి కిరణాలు చంద్రుడిపై పడి పరావర్తనం చెందడంలో రాత్రి వేళల్లో చల్లని వెన్నెలల వర్షాలు కురిసినట్లు చక్కటి అనుభూతి పొందుతాం.

సౌర మండలంలో 5వ అతి పెద్ద ఉపగ్రహమైన చందమామ, భూమి చుట్టూ తిరిగే అతి పెద్ద సహజ ఉపగ్రహంగా పేరుగాంచింది. భూకంపాలను పోలిన చంద్ర కంపనాల్లో పలు వాయువులు విడుదల అవుతాయని గమనించారు.

ఇస్రో చంద్రయాన్ ప్రయాణ ప్రయోగాలు:

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ అయిన ఇస్రో తలపెట్టిన చంద్రయాన్-1 వ్యోమనౌక చంద్రుడి కక్ష్యలో 22 అక్టోబర్ 2008 నుంచి 28 ఆగష్టు 2009 వరకు పరిశోధించడం జరిగింది. చంద్రయాన్-2 ప్రయోగంలో 20 ఆగస్టు 2019 రోజున చంద్రుడి కక్ష్యలోకి విజయవంతంగా చేరిన తర్వాత హార్డ్ ల్యాండింగ్ కారణంగా ప్రయోగం పూర్తి కానప్పటికీ 98 శాతం వరకు ప్రయోగ లక్ష్యలను చేరుకుందని ఇస్రో తెలపడం గమనార్హం. 23 ఆగష్టు 2023న చంద్రయాన్-3 వ్యోమనౌక చంద్రుడి దక్షిణ ధృవంపై విజయవంతంగా చేరడం గమనించాం. రానున్న రోజుల్లో చంద్రయాన్-4, చంద్రయాన్-5 అంతరిక్ష ప్రయోగాలను కూడా చేయాలని ఇస్రో ఆసక్తిగా సిద్ధం అవుతున్నది. అంతర్జాతీయ చందమామ దినం వేదికగా ప్లానిటోరియమ్‌ల సందర్శనలు, అంతరిక్ష అద్భుతాల ఆవిష్కరణలు చేయడం, ఖగోళ - అంతరిక్ష శాస్త్రాల వైపు యువతను ఆకర్షించడం, విద్యాలయాల్లో ఖగోళ క్లబ్బులు ఏర్పాటు చేయడం, బైనాక్యులర్స్ లేదా టెలిస్కోప్ వంటి ఉపకరణాల సహాయంతో సూర్య, చంద్రులను గ్రహణాలను చూడడం, మానవాళి శ్రేయస్సుకు ఉపయోగపడే పరిశోధనల మాలాలను అర్థం చేసుకోవడం లాంటి అంశాలను నిర్వహించవచ్చు.


డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ఖగోళ, అంతరిక్ష శాస్త్రాలను వృత్తిగా నేర్చుకొని అంతరిక్ష అద్భుతాలను ఆవిష్కరించే ప్రయత్నాలకు నేటి యువత పూనుకోవాలని ఆశిద్దాం, అంతరిక్ష శాస్త్రవేత్తలను అభినందిద్దాం.

# టియుడబ్ల్యూజె ఐజెయు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి: ఏనుగు వెంకటేశ్వరరావు



మధిరజూలై19 వుదయం ప్రతినిధి : వైరా పట్టణంలో ఈ నెల 24న జరగబోయే టియు డబ్ల్యూజె ఐజెయు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు కోరారు. శనివారం స్థానిక రెడ్డి గార్డెన్ లో జరిగిన జర్నలిస్టుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనేక సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై టియుడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు చేసి జర్నలిస్టుల హక్కులను సాధించామని ఆయన గుర్తు చేశారు. టియు డబ్ల్యూజె పోరాటాల ఫలితంగానే గ్రామీణ ప్రాంత విలేకరులకు అక్రిడేషన్ వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభలో జర్నలిస్టుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ఈనెల 24న వైరాలో జరిగే టియు డబ్ల్యూజే ఐజెయు జిల్లా మహాసభలకు జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ మహాసభలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హాజరు కానున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు పాగి బాలస్వామి, టి కె ప్రసన్నన్, కాకరపర్తి శ్రీనివాసరావు,మధు, రమేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


# వ్యాయామం ఆరోగ్యానికి ఎంతో రక్ష ఎస్ ఐ పరమేష్



శాయంపేట,జూలై 19 (వుదయం ప్రతినిధి): ప్రతిరోజు వ్యాయామం చేయడం వలన మనిషి శారీరకంగా మానసికంగా దృఢపరుతారని ఎస్సై పరమేష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ మారిన జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకునేందుకు వ్యాయామం ఎంతో తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. వ్యాయామం చేయడం వలన తమ రోజువారి పనులలో చురుకుగా ఉంటారని ఉదయం పూట నడకతో కొన్ని రోగాలకు చెక్ పెట్టవచ్చన్నారు. వ్యాయామం చేయకపోవడం వల్ల చాలామంది రోగాల బారిన పడుతున్నారని ప్రతి ఒక్కరూ తమ దిన చర్యలో భాగంగా వ్యాయామం అలవాటు చేసుకోవాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు వ్యాయామంతో పాటు యోగ చేయడం వలన ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ప్రతిరోజు 30 నిమిషాల నడకతో హ్రుద్రోగా సమస్యలను నివారించవచ్చని తెలిపారు. ప్రధానంగా నేటి యువత వ్యాయామం ,ఆటలు అలవాటు చేసుకోవాలని సూచించారు.

# విద్యార్థి ఉద్యమాల నుండి ప్రజాపక్ష నేతగా తాండ్ర సదానందం

**-మూడోసారి సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవ ఎన్నిక**




పెద్దపల్లి జిల్లా: జూలై 19 (వుదయం ప్రతినిధి): సుల్తానాబాద్ మండలంలోని రేగడి మద్దికుంట గ్రామంలో జన్మించిన తాండ్ర సదానందం, చిన్ననాటి నుండే ప్రజా ఉద్యమాల పట్ల ఆకర్షితుడయ్యారు. చీకురాయి గ్రామంలో పెరిగి, రామగుండం హాస్టల్ జీవితం లోని విద్యార్థి దశలోనే పీడీఎస్‌యూ విద్యార్థి సంఘంతో మమేకమై ఉద్యమాల్లో పాలుపంచుకున్నారు. ఆకాలంలో విద్యార్థుల హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారు. 2003లో సిపిఎం పార్టీలో చేరిన సదానందం, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం, యువజన సంఘం రాష్ట్ర కమిటీల్లో కీలక భూమిక పోషించారు. అనంతరం సీఐటీయూ కార్మిక సంఘం ద్వారా కార్మికుల సమస్యలపై చురుకుగా పోరాడారు. పార్టీ బాధ్యతలు చేపట్టి పెద్దపల్లిలో పేదల కోసం అనేక ఉద్యమాలు చేపట్టారు. 2007%-%08 సంవత్సరాల్లో ఇండ్ల స్థలాలు లేని నిరుపేదల కోసం పెద్దపల్లి ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఐదు రోజుల నిరాహారదీక్ష చేపట్టారు. దీనిపై పోలీసులు అరెస్ట్ చేసి కేసులు నమోదు చేసినా ఆయన వెనక్కి తడలేకుండా భూపోరాటాన్ని మళ్లీ ప్రారంభించారు. ఈ పోరాటంలో భాగంగా వైఎస్సార్ ప్రభుత్వం ల్యాండ్ పర్చేజ్ పథకం కింద 20 ఎకరాల భూమిని కొనుగోలు చేసి పేదలకు కేటాయించడంలో ఘనత సాధించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉద్యమ సమయంలో సిపిఐ తెలంగాణకు మద్దతు ఇచ్చినందున, ఆయన 2012లో చాడా వెంకట రెడ్డి నేతృత్వంలోని సిపిఐ పార్టీలో చేరారు. కరీంనగర్ జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా, తర్వాత పెద్దపల్లి మండల కార్యదర్శిగా, జిల్లా సహాయ కార్యదర్శిగా పదోన్నతి పొందారు. 2020లో మొదటిసారిగా, అనంతరం రెండోసారి మరియు తాజాగా జరిగిన నాల్గవ మహాసభల సందర్భంగా మూడోసారి కూడా సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. రాష్ట్ర నాయకత్వం మరియు కౌన్సిల్ సభ్యుల విశ్వాసానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ కేసులు, నిర్బంధాలు, జైలు జీవితం మధ్యలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా ప్రజల పక్షాన పోరాటాన్ని నిలిపివేయని తాండ్ర సదానందం ప్రస్తుతం సిపిఐ జిల్లా నేతగా పేదల హక్కుల కోసం నిలకడగా పోరాడుతున్నారు.

# పంట పొలాలకు ద్రవ రూపంలో ఉన్న యూరియా, డీఏపీలను వాడాలి.

**-తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందవచ్చు.**
**-వివిధ రకాల పంటలపై రైతులకు అవగాహన.**
**-మండల వ్యవసాయశాఖ అధికారి భోగ శ్రీనివాస్.**



ఖానాపురం జూలై 19 (వుదయం ప్రతినిది): రైతులు పంట పొలాలలో బస్తాల రూపంలో ఉన్న యూరియా, డిఏపి ఎరువులను తగ్గించి ద్రవ రూపంలో ఉన్న యూరియా, డిఏపిని వాడితే పంట పొలాలలో తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వచ్చి రైతుకు లాభం చేకూరుతుందని మండల వ్యవసాయశాఖ అధికారి భోగ శ్రీనివాస్ మండల రైతులకు తెలిపారు. మండలంలోని అశోక్ నగర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏరువాక సాగుబడి కార్యక్రమంలో భాగంగా గ్రామ రైతులకు వివిధ పంటలపైన సమగ్ర యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించినట్లు తెలుపుతూ, పంట పొలాలకు బస్తాల రూపంలో ఉన్న యూరియా, డిఏపీలను అధిక మోతాదులో వాడితే పంట పొలంలో పంటలకు మేలు చేసే క్రిమి కీటకాలు చనిపోతాయని తెలుపుతూ, వ్యవసాయ శాఖ అధికారుల సలహా సూచన మేరకు పంట పొలాలకు ద్రవరూపంలో ఉన్న నానో ప్లస్ యూరియా, డిఏపీలను పంట పొలాలకు వాడితే తక్కువ పెట్టుబడితో పంట పొలాలో అధిక దిగుబడి వస్తుందని పంట పొలంలో ఉన్న క్రిమి కీటకాలకు ఎలాంటి నష్టం ఉండదని పర్యావరణానికి ముప్పు వాటిల్లకుండా ఉంటుందని రైతులకు ఏవో వివరించారు. అలాగే 2024 సంవత్సరం వానాకాలంలో మండలంలోని రైతులకు 369 మెట్రిక్ టన్నుల యూరియా అందజేయడం జరిగిందని తెలుపుతూ, 2025 సంవత్సరం వానాకాలంలో జూలై 19 వరకు 700 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందజేయడం జరిగిందని తెలిపారు. మండల రైతులు వ్యవసాయశాఖ అధికారుల సలహా సూచనలు పాటించి వివిధ రకాల పంటలను సాగు చేసుకుంటే తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందే అవకాశం ఉంటుందని మండల రైతులకు ఏవో తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఈఓ నాగరాణి, రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేద స్కూల్లో ముందస్తు బోనాలు ఆటపాటలతో అలరించిన విద్యార్థులు.



పరకాల జులై19 (వుదయం ప్రతినిధి: శాయంపేట మండలంలోని పెద్దకొడపాక గ్రామానికి చెందిన శ్రీ వేద పాఠశాలలో పాఠశాల హెచ్ఎం విజయ్ ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయకు ప్రాతిక అయిన తెలంగాణ బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం విజయ్ మాట్లాడుతూ తెలంగాణలో ఆషాడ మాసంలో గ్రామ గ్రామన బోనాల పండుగ నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు విద్యార్థులకు తెలివాలనే ఉద్దేశంతో పోతురాజు వేషాలతో సంప్రదాయ వేషాదారులలో తెలంగాణ అచ్చ తెలుగు బోనాల పండుగను కనువిందు చేసే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రియాంక, కీర్తి రెడ్డి, సౌందర్య, వేద విద్యార్థులు పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకులు అందజేసిన ఉపాధ్యాయుడు చేడే శ్రీనివాస్



మధిర జూలై 19 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలో సుశీల జూనియర్ కాలేజ్ వెనుక నివాసం ఉంటున్న నిరుపేద వృద్ధుడు కోమటి రాజేశం 75 సంవత్సరాల వయసు గల వ్యక్తి ఇటీవల ఇంటిలో కాలు జారిక్రింద పడి కాలు,చేయి విరిగినవి. ప్రస్తుతం మంచం లోనే ఉన్నాడు. ఇద్దరు కొడుకులు నిరుపేదలు, ఉన్న ఇల్లు అప్పుల్లో వుంది ఆర్థికంగా పరిస్థితి బాగా లేదు. ఈ విషయం సామాజిక సేవకులు కొండయ్య ధ్రుష్టికి తీసుకొని రాగా తన మిత్రుడు ప్రముఖ ఉపాధ్యాయులు ఆర్య వైశ్య మిత్రుడు చేడే శ్రీనివాసరావు మానవతా దృక్పధంతో విషయం తెలపగా వెంటనే స్ప%శీ%దించి, ఒక నెలకు సరిపడ నిత్యావసర సరుకులు బియ్యం శనివారం సాయంత్రం చేడే మిత్ర బృందం, లంకా కొండయ్య చేతుల మీదుగా వితరణ చేసి మానవత్వం చాటుకున్నారు. ఎదుటి మనిషి ఆపదలో ఉన్నపుడు సహాయం చేయటం అది భగవంతునికి సేవ చేయటం అని అన్నారు. ఈ కార్యక్రమంలో చేడే శ్రీనివాస్ రావుతో పాటు సహ ఉపాధ్యాయ మిత్రులు షాజహా న్,షరీఫ్ లు పాల్గొన్నారు.

# కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా ఎంపీ రఘురాంరెడ్డి

**-సన్మానించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



కొత్తగూడెం జూలై 19 (వుదయం ప్రతినిది): స్థానిక సంస్థల ఎన్నికల హడావిడి మొదలైంది. ఈ ఎన్నికలకు సంబంధించిన ప్రతి కార్యక్రమాల కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గం ఇన్చార్జిగా నియమితులైన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డిని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం రాత్రి కొత్తగూడెంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం సందర్భంగా పాల్వంచ మండలానికి చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘురాంరెడ్డిని ఇన్చార్జిగా నియమితులైనందుకు శాలువా బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, మాజీ జెడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలే జానకి రెడ్డి, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి కుమార్, సీనియర్ అడ్వకేట్ అయిత గంగాధర్, కాంగ్రెస్ నాయకులు దర్మసోత్ ఉపేందర్, ఎర్రంశెట్టి మధుసూదన్ రావు, వాసం మంగయ్య, వై వెంకటేశ్వర్లు, ప్రసాద్, అనిత, గిరిప్రసాద్, డిష్ నాగేశ్వరరావు, నాగిరెడ్డి, వెంకటరెడ్డి, గిరిప్రసాద్, ఆవుల మధు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ



గద్వాల జూలై 19 (వుదయం ప్రతినిధి) గద్వాల శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం రోజు ఘనంగా బోనాలపండుగా సంబరాలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని నల్లకుంట శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా బోనాలు సంబరాల కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు బోనాలతో పోతురాజుల ఆటలతో డప్పు వాయిద్యాలతో ఆడుతూ తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని తెలియజేస్తూ సుంకులమ్మ దేవాలయం వరకు ఊరేగింపుగా వెళ్లి నైవేద్యం సమర్పించి అమ్మవారి ఆశిస్సులు తీసుకున్నారు. తర్వాత పాఠశాలకు చేరుకొని సాంస్కృతిక నృత్యాలతో అలరించారు. దీనిలో ప్రధానోపాధ్యాయులు విజయరత్నంగారు, డీన్ శ్రీనివాస్ రెడ్డి, జోనల్ ఏఓ లక్ష్మీ పుత్ర శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆషాడ మాసంలో ముఖ్యమైన పండుగ బోనాలు

**-అక్షర ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ యు.మహేందర్**




అలంపూర్ జూలై 19 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ పరిధిలో అక్షర ఉన్నత పాఠశాలలో ఘనంగా బోనాలు వేడుకలు జరుపుకున్నారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి, బోనం కుండలను నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా వెళ్లి, అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అక్షర ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఈ పండుగను ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.సాంప్రదాయ నృత్యాలు చేసి, అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రంలో ఆషాడ మాసంలో జరుపుకునే ముఖ్యమైన పండుగ. ఈ పండుగను తెలంగాణ ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. గ్రామ దేవతలను పూజిస్తూ, తమ గ్రామాలను, పంటలను కాపాడమని వేడుకుంటారని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ పండుగను హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల్లో రాష్ట్రంలోని ప్రాంతాల్లో పండుగను ఘనంగా జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారడైస్ పాఠశాలలో బోనాల సంబరాలు



కరీంనగర్ 19 (వుదయం ప్రతినిధి): కరీంనగర్ రేకుర్తిలోని పారడైస్ స్కూల్లో బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పోతురాజు, అమ్మవారి వేషధారణలతో బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్ల మధ్య సాంప్రదాయ వేషధారణలతో సందడి చేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్మన్ డా పి. ఫాతిమా రెడ్డి పాల్గొని వేడుకలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆషాడ మాసంలో దేవతలను ప్రసన్నం చేసుకోవడానికి బోనం సమర్పిస్తారని బోనం ఎత్తడమ0టే అమ్మవారికి కృతజ్ఞత తెలుపడమని బోనాల పండుగ ప్రాముఖ్యతను వివరించారు. ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ డా%××% పి. ఫాతిమా రెడ్డి ప్రిన్సిపాల్ టీ. వసంత, వైస్ ప్రిన్సిపాల్ మధు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# త్వరలో జిల్లా బిజెపి కార్యాలయం ప్రారంభం

**-నాగురావ్ నామాజీ**



నారాయణపేట టౌన్ జూలై 19(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా కేంద్రంలో త్వరలో నూతన బిజెపి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగు రావు నామాజీ తెలిపారు. శనివారం ఆయన బిజెపి రాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాండురెడ్డి,జిల్లా బిజె పి అధ్యక్షుడు సత్య యాద వ్,పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్ కుమార్ తో కలిసి నారాయణపేట భార తీయ జనతా పార్టీ నూతన జిల్లా పార్టీ కార్యాలయాన్ని సంద ర్శించి జరుగుతున్న పనుల ను పరిశీలించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ కొన్ని పనులు మిగిలి ఉన్నాయని వాటిని పూర్తి చేసి త్వరలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

# యూరో కిడ్స్ పాఠశాలలో అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవం




జూలై 19 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర సంప్రదాయమైన బోనాల పండుగను పురస్కరించుకొని పటాన్చెరులోని యూరో కిడ్స్ పాఠశాల బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మహేష్ గారు మరియు సంజన గారు పర్యవేక్షించారు. ఉపాధ్యాయులు సుజాత, అన్నపూర్ణ, ఉమారాణి, స్వాతి మరియు రూప గారు సమన్వయంతో నిర్వహించిన ఈ వేడుక చిన్నారుల్లో ఆనందోత్సాహాలను రేకెత్తించింది. ఈ సందర్భంగా చిన్నారులు సంప్రదాయ వేషధారణలో ు అమ్మవార్లు, పోతురాజులు, దుర్గమ్మ, ఎల్లమ్మ వేషాలతో దిగ్బంధంగా అలరించారు. చిన్న వయస్సులోనే తమలోని కళాత్మకతను ప్రదర్శించిన విధానం అందర్నీ ఆకట్టుకుంది. పాటలు, నృత్యాలు, జానపద గీతాలతో అలరించిన ఈ వేడుక శ్రద్ధ, భక్తి, ఉత్సాహానికి నిదర్శనంగా నిలిచింది. పాఠశాల ఆవరణలోనే ప్రారంభమైన ఈ కార్యక్రమం, బోనాల ర్యాలీగా మారి స్థానిక పటాన్చెరు పోచమ్మ గుడి వరకు ప్రదర్శనగా సాగింది. డప్పు చప్పుళ్ల మధ్య చిన్నారులు చేతుల్లో బోనాలు ఎత్తి భక్తిశ్రద్ధలతో ఆలయంలో అమ్మవారికి సమర్పించారు. పాఠశాల స్టాఫ్, తల్లిదండ్రులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మహేష్ గారు మాట్లాడుతూ “పిల్లలలో చిన్నప్పటి నుండే సాంప్రదాయాల పట్ల గౌరవం, భక్తి, మరియు సమాజంలో కలిసికట్టుగా ఉండే బోధన కల్పించడమే మా లక్ష్యం,” అని అన్నారు. అలాగే ఈ విధమైన కార్యక్రమాలు పిల్లల్లో కళా పరంగా, సామాజికంగా అభివృద్ధికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఈ తరహా ఉత్సవాలు పాఠశాలలో జరగడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. చిన్నారుల ఆత్మవిశ్వాసం, క్రియాశీలత, నాట్య నైపుణ్యాల ప్రదర్శనపై కొనియాడారు.

## ఈనెల 23న విద్యాసంస్థల బందును జయప్రదం చేయండి

**–పేట వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు**



నారాయణపేట టౌన్ జూలై 19(వుదయం ప్రతినిధి) విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 23న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ( పి.డి.ఎస్.యు ) రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్.సాయికుమార్ , (ఎస్ఎఫ్ఐ)రాష్ట్ర నాయకులు నరహరి అన్నారు.నారాయణపేట జిల్లా కేంద్రంలోని పి.డి.ఎస్.యు – ఎస్ఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ కళాభవన్ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్. సాయికుమార్,ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు నరహరి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18,19 నెలలు గడుస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థలను గాలికి వదిలేసిందన్నారు.పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుతున్న విద్యాసంస్థలకు గత సంవత్సరాల తరబడి రావలసిన స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ 8000 వేల కోట్ల బకాయిలో పెండింగ్లో ఉండడంతో విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకోవడానికి అనేక రకాలైయిన ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.కాలేజీ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని పేద విద్యార్థులను తీవ్ర ఆవేదనకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం మన ఊరి మనబడి అనే కార్యక్రమం పెట్టి ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్న మూత్రశాలలను మరుగుదొడ్లను వంటశాలలను పాత బిల్డింగ్లను కూల్చివేసి కొత్తవి కడతామని చెప్పి నేడు వాటిని గాలికి వదిలేసారని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీలు వేసి కనీసం విద్యార్థులకు అందించవలసిన మూత్రశాలలు మరుగుదొడ్లనైన నిర్మించకపోవడం వల్ల విద్యార్థులు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అమ్మాయిలు అబ్బాయిలు బయటికి వెళ్లడం వల్ల అనేక రకాల సమస్యలను దుర్కొంటున్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే భవనాలు మరుగుదొడ్లు మూత్రశాలలో వంట గదులను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కార్పోరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలలో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోలు చట్టాల ప్రకారం ఈ ఒక్క ప్రైవేటు ,కార్పోరేట్ విద్యా సంస్థలను నడవడం లేదు ఎవరికి వారే ఇష్టానుసారంగా ఫీజుల దందాను చేస్తున్నారు అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఫీజుల నియంత్రణ చట్టాన్ని ప్రైవేటు కార్పొరేట్ విద్య సంస్థలో పకడ్బందీగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. జూలై 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బందుకు విద్య సంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు మేధావులు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్,జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవన్ , పిడిఎస్ యు జిల్లా కోశాధికారి మహేష్ ,జిల్లా నాయకులు సురేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నిధులు లేక మరమ్మతులకు నోచుకోని బోర్ మోటార్

**–పంచాయతీ కార్యదర్శి కి మొరపెట్టుకున్న ఫలితం లేదు**

**–గ్రామాలలో సమస్యల తిష్ట**

గద్వాల జూలై 19 (వుదయం ప్రతినిధి) గ్రామ పంచాయతీ నిధులు లేక పంచాయతీ పరిధిలోని బోర్ మోటార్ లు మరమ్మతులు నోచుకోవడం లేదు. గ్రామాలలో ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా త్రాగు నీటి సరఫర అందిస్తున్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపి వేసినప్పుడు గ్రామ పంచాయతీ బోర్ మోటార్ల ద్వారా త్రాగు నీటిని అందించాలి. కాని కొన్ని గ్రామాలలో బోర్ మోటార్లు రిపేర్లకు రావడంతో ప్రజలు త్రాగు నీటి కోసం పొలాల వెంటా బోరు బావులను ఆశ్రయిస్తున్న పరిస్థితి నెలకొంది. ప్రతి సంవత్సరం అధికారులు పల్లెలో ముక్కుపిండి ఇంటి పన్ను కట్టించుకుంటున్నారు. కాని త్రాగు నీటి సమస్య మాత్రం తీర్చలేకపోతున్నారని అధికారుల మీద గ్రామ ప్రజలు దుమ్మెతిపోస్తున్నారు. కేటిదొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ బోరు మోటర్ కాలిపోవడం, మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో మంచినీటి కోసం మహిళలు, గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సమీపంలో ఉన్న బోరు బావులే దిక్కుగా మారింది. గత రెండు రోజులుగా మిషన్ భగరీథ నీళ్లు సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఇప్పటికే అధికారులు ప్రకటించారు. ప్రత్యామ్నాయంగా గ్రామంలో ఉన్న పంచాయతీ బోరు మోటార్ ద్వారా త్రాగు అందించాలి. కాని నాలుగు రోజుల క్రితమే బోరు మోటార్ కూడా కాలిపోవడంతో పట్టించుకునేవారు కరువైపోయారని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. బోరు మోటార్ కాలిపోవడంతో మరమ్మతులు చేయడానికి నిధులు లేవని గ్రామ పంచాయతీ కార్యదర్శి చెప్పినట్లు గ్రామస్తులు ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మంచి నీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. పలు కాలనీలకు అందని మిషన్ భగీరథ నీళు



గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలోని పలు కాలనీలు నెల రోజుల నుంచి మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు. దీంతో గ్రామస్తులు మంచినీళ్లు రావడం లేదని సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్నా ఇంతవరకు సమస్య పరిష్కారం కాలేదని గ్రామస్తులు, అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని పలుమార్లు పంచాయతీ కార్యదర్శి, అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు ఆరోపించారు. మంచి నీళ్లు రాక బోరు బావుల వద్ద నుంచి తెచ్చుకునే దుస్థితి నెలకొందని గ్రామస్తులు పేర్కొన్నారు

## మహిళలను కోటీశ్వరులుగా చేయడం ప్రభుత్వ లక్ష్యం

**–ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**



గద్వాల జూలై 19 (వుదయం ప్రతినిధి) ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని, మహిళలు కోటీశ్వరులుగా ఎదగాలని గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. శనివారం గట్టు మండల కేంద్రంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాలను అమలు చేస్తుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే నియోజకవర్గం అన్ని రంగాలలో ముందుకు వెళు తుందన్నారు. గట్టు మండల అభివృద్ధి కోసం 780 ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. గట్టు మండలం గతం కంటే అన్ని రంగాలలో ఎంతో అభివృద్ధి చెందుతుందని, మండలం వ్యవసాయంపై ఆధారపడినందును వ్యవసాయానికి అవసరమైన ఇరిగేషన్ నీటి కాలువలు, త్రాగునీటి సదుపాయంతో పాటు రోడ్ల నిర్మాణం, విద్యాభివృద్ధికి విశేష కృషి చేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డుల ద్వారా ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయడం జరుగుతుందని ఎవరు కూడా నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు ప్రత్యేక పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం సోలార్ విద్యుత్ ప్లాంట్ లు, పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్లు, బస్సులకు యజమానులుగా చేస్తుందని అన్నారు. గోనుపాడు, అలంపూర్ లలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అలాగే పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ప్రభుత్వ స్థలం కేటాయించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మహిళల కోసం ప్రభుత్వం కొత్తగా గట్టు మండలానికి 1,700 రేషన్ కార్డులు అందించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారు పనులను వేగవంతం చేసి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసుకోవాలని కోరారు. అంతేగాక 2,030 కోట్ల రూపాయల రుణాలను మహిళా సంఘాలకు మంజూరు చేయడం జరిగిందని, ఏప్రిల్ మాసం నుండి సెప్టెంబర్ మాసం వరకు ఐదు కోట్ల రుణ మాఫీ చేయడం జరిగిందని తెలియజేశారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం చర్య చేపట్టినందున ఇట్టి అవకాశాన్ని సదివినయోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘం సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే 10 లక్షలను బీమా పథకం క్రింద వారి కుటుంబానికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలో విద్యాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని మహిళలు తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలకు పంపించి చదివించాలన్నారు. బాల్య వివాహాలను నిర్మూలించాలని కోరారు. గట్టు మండలంలో ప్రస్తుతం 50 శాతం అక్షరాస్యత ఉందని, రాబోవు రోజులలో ఆడపిల్లలను బాగా చదివించి అక్షరాస్యతను 100 శాతానికి పెంచాలని ఆకాంక్షించారు. కేంద్ర ప్రభుత్వం గట్టు మండల అభివృద్ధికి కోటి రూపాయలను మంజూరు చేయడం జరిగిందని, ఇట్టి నిధులతో గట్టు మండలంలో అభివృద్ధి పనులు చేపడతామని అన్నారు. మహిళా సంఘాల అభివృద్ధితో పాటు అక్షరాస్యతను పెంపొందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులకు రూ. 7.25 కోట్ల బ్యాంకు రుణాల చెక్కు, రూ. 47.96 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కు, లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ తో కలిసి శాసనసభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, సెర్ప్ డైరెక్టర్ జమున, మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లహనుమంతు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ప్రభావతి, మహిళా సంఘాల సభ్యులు, మహిళలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వీరశైవ లింగాయత్ మహాపాదయాత్ర కరపత్రాల ఆవిష్కరణ

సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు నియోజకవర్గం, బొంతపల్లి జూలై 19(వుదయం ప్రతినిధి): శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని, లోకకల్యాణార్థంగా ప్రతి సంవత్సరం నిర్వాహించబడుతున్న వీరశైవ లింగాయత్ మహాపాదయాత్ర కార్యక్రమంకి సంబంధించి ఈ సంవత్సరం నిర్వహించబోయే 18 వ మహ పాదయాత్ర కార్యక్రమం వివరాలు ప్రకటిస్తూ, కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి వారి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆలయ చైర్మన్ శ్రీ ప్రభాకర్ రెడ్డి గారు హాజరై, మహాపాదయాత్ర విశిష్టతను వివరించారు. ఆయన మాట్లాడుతూ, "వీరశైవ లింగాయత్ ధర్మంలో పాదయాత్రలు భక్తి, సేవ, సద్గుణాల మార్గాన్ని చూపిస్తాయి. ఈ పాదయాత్రలు సమాజాన్ని ఒకే దారిలో నడిపించే పవిత్ర సాధనలు," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దె రాజు గారు,గటాడి రమేష్ గారు,గణేష్ గారు,బొంతపల్లి వీరశైవ లింగాయత్ సమాజ సభ్యులు, వీరశైవ లింగాయత్ మహాపాదయాత్ర కమిటీ సభ్యులు,ఆలయ పురోహితులు,యువత, మహిళలు, పెద్దలు గణనీయంగా పాల్గొన్నారు. కరపత్రం ద్వారా పాదయాత్ర మార్గం, ప్రారంభ సమయం, విశేషాలు, కార్యకలాపాలు, భక్తుల బాధ్యతలు మరియు రవాణా సదుపాయ అంశాలను వివరించారు. అనంతరం భక్తులు శ్రీ వీరభద్ర స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పటాన్చెరు శ్రీ ఉమామహేశ్వర దేవాలయం నుండి ప్రారంభమయ్యే ఈ 18 వ పాదయాత్ర ఆగస్టు 3న ప్రారంభం కానుంది. ఇది పటాన్చెరు నియోజకవర్గం అంతటా భక్తులను



ఆధ్యాత్మికంగా మేల్కొలిపే విధంగా ఉండనుంది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, "ఈ మహా పాదయాత్ర విశ్వ శాంతికి, సమాజ శ్రేయస్సుకు, భక్తి పరిపక్వతకు దోహదపడుతుంది. అందరూ ఈ కార్యక్రమాన్ని తమవైపు నుంచి విజయవంతం చేయడానికి భవ్యంగా పాల్గొనాలని కోరుతున్నాం" అని పేర్కొన్నారు. ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమాన్ని అన్ని విధాలా విజయవంతంగా నిర్వహించినందుకు కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## బీసీ హాస్టల్ లో అధ్వాన పరిస్థితి కుక్కలు పందులు స్వైర విహారం





జయశంకర్ భూపాలపల్లి జులై 19(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండల కేంద్రంలోని బీసీ హాస్టల్లో కుక్కలు పందులు స్వైర విహారం చేస్తున్నాయని హాస్టల్ ఆవరణలో అధ్వాన పరిస్థితి నెలకొందని ఎమ్మార్పీఎస్ మహాదేవపూర్ మండలాధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆరోపించారు శనివారం హాస్టల్ లోని విద్యార్థులను హాస్టల్ లో వసతులు కల్పిస్తున్నారా లేదా అని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ స్థానిక ప్రజలు హాస్టల్లో పరిస్థితి అధ్వానంగా ఉందని తెలపడంతో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులను వసతులకు సంబంధించి అడిగి తెలుసుకోవడం జరిగిందని హాస్టల్లోకి రాగానే పందులు కుక్కలు స్వైర విహారం చేస్తూ దర్శనమిచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థులు భోజనాలు చేసే హాల్లోనే కుక్కలు సేదతీర్చుతున్నాయని ఆరోపించారు హాస్టల్ తనిఖీ చేయగా విచిత్రమైన సంఘటనలు దర్శనమిచ్చాయని హాస్టల్లో కుక్కలు పందులు స్వైర విహారం చేస్తూన్నాయి అన్నారు హాస్టల్ లో బాత్రూంలు సరిగా లేక నీరు అందక విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విద్యార్థుల పరిస్థితులు చాలా ఘోరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు హాస్టల్ చుట్టూ విపరీతమైన చెట్లపొదలు అదే కాకుండా మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం పిల్లలకు ఇవ్వకుండా గుడ్లు ఇవ్వమంటే ప్రభుత్వం ఇవ్వంది నేను ఎక్కడ నుండి తెచ్చి ఇవ్వాలని ఇప్పటివరకు పిల్లలకు గుడ్లు కూడా పెట్టకపోవడం చాలా బాధాకరం అని అన్నారు ఇలాంటి హాస్టల్ లో మండల అధికారులు వారంలో ఒకసారి తనిఖీ చేసి వాస్తవిక పరిస్థితులను తెలుసుకుంటే హాస్టల్ లు బాగుపడతాయని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం బీద ప్రజలకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించేందుకు వేలకోట్ల రూపాలు వేచించి విద్యతోపాటు వసతి గృహాల నిర్వహణ కొనసాగిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని బీద ప్రజలు తమ పిల్లలు చదువుకొని బాగుపడతారని ఆశతో వసతి గృహాలలో చేర్పిస్తున్నారని తెలిపారు హాస్టలలో అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వం బదనామయ్యే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు హాస్టల్ వార్డెన్లు తమ పిల్లలను ఇదే పరిస్థితిలో పెంచుతారా అని ప్రశ్నించారు నిర్లక్ష్యం వహిస్తున్న బీసీ హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ పక్షాన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యువసేన మండల అధ్యక్షులు మంతెన రవితేజ పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ధర్మసాగర్ జూలై 19 (వుదయం ప్రతినిధి) హనుమకొండ జిల్లా, ధర్మసాగర్ మండలం రైతు వేదిక నందు మొట్టమొదటిగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపాలననే ఒక కార్యక్రమాన్ని తీసుకొని ఆ ప్రజా పాలన కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన దరఖాస్తు తీసుకోవడం జరిగింది అందులో కొత్త రేషన్ కార్డ్స్ కొరకు చేర్పులకు మార్పుల కొరకు కూడా దరఖాస్తులు చేసుకున్నారు. రేషన్ కార్డ్స్ కావాలని మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను నేరుగా తహసిల్దారు దగ్గరకు వచ్చిన దరఖాస్తు అన్నింటిని కూడా పరిశీలించి విచారణ జరిపి ఈరోజు అరుహులైన వాళ్ళందరి కూడా కొత్త రేషన్ కార్డ్ ఇస్తున్నాము. వాటితో మార్పులు చేసిన రేషన్ కార్డులు కూడా ఈరోజు ఇవ్వడం చాలా సంతోషకరంగా ఉంది అని చెప్పి నేను ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను ఇవాళ కొత్త రేషన్ కార్డు 924 కొత్త రేషన్ కార్డ్ ఇస్తున్నాం. ఇది కాకుండా మెంబర్ ఎడిషన్ అంటే ఉన్న పాత రేషన్ కార్డు లోపల కొత్తగా వచ్చిన వాళ్ళ పేర్లు కొత్తగా పుట్టిన వాళ్ల పేర్లు రెండువేల ఒక వంద 19 924 కొత్త రేషన్ కార్డ్ ఇస్తున్నాము 20019 చేర్పులతో కూడిన రేషన్ కార్డ్ ఇస్తున్నాం ఈ రకంగా మొత్తంగా చేర్పుల ద్వారా మన ఒక్క మండలంలోని 4381 మందికి లబ్ధి కలుగబోతున్నది చాలా గొప్ప విషయం ఇంకో మాట కూడా మీ అందరికి చెప్పాలనుకుంటున్నారు మీ ద్వారా గ్రామాలలో కూడా మీరు చెప్పండి రేషన్ కార్డ్స్ ఇవ్వడం అనేది



నిరంతరం జరిగే ప్రక్రియ ఈరోజుతోనే ఆగడం లేదు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది రేషన్ కార్డ్స్ రాని వాళ్ళు ఎవరైతే ఉన్నారో ఇప్పటికి కూడా మీరు మీ సేవలో దరఖాస్తు చేసుకొని లేదా నేరుగా తహసిల్దారు దగ్గరకొచ్చి మీరు దరఖాస్తు పెట్టుకోండి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా డిప్యూటీ కలెక్టర్, ధర్మసాగర్ మండలం ఎమ్మార్వో సదానంద్, ఎంపీడీవో అనిల్ కుమార్, మండల అధ్యక్షుడు గుర్రం ప్రసాద్, ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఏరియా లో డైరెక్టర్ పర్యటన

బెల్లంపల్లి, జులై19 (వుదయం ప్రతినిధి) రెబ్బెన మండలం గోలేటిలో శనివారం కె వెంకటేశ్వర్లు ( డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) బెల్లంపల్లి ఏరియా జీఎం. విజయభాస్కర్ రెడ్డి తో కలిసి బెల్లంపల్లి ఏరియాలో పర్యటించారు. జీఎం కార్యాలయంలో అన్నివిభాగాల అధిపతులతో సమావేశం నిర్వహించారు. గోలేటి ఉపరితల గని పనుల ప్రగతి ని సమీక్షించారు. వర్షాలు కురిస్తే ఉత్పత్తి, ఉత్పాదకత విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏరియా అధికారులకు సూచనలు చేశారు. అనంతరం ఖైరిగుర ఓసి వద్ద వ్యూ పాయింట్ నుండి పని స్థలాలను తనిఖీ చేశారు. బొగ్గు నిల్వలు, వర్షాలు కురిస్తే తీసుకోబోయే ముందస్తు చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. ఈస్ట్ వ్యూ పాయింట్ సమీపంలో మొక్కలు నాటారు. వట్టి వాగు పై నిర్మిస్తున్న రక్షణ కట్ట పనులను పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యత గా త్వరగా పూర్తి చేయించాలని అధికారులకు చెప్పారు. అనంతరం గోలేటి డిస్పెంసరిని తనిఖీ చేశారు. ఫర్నిచర్, మందుల నిల్వల వివరాలు తెలుసుకున్నారు. ఉద్యోగులకు అందిస్తున్న వైద్య సేవలు, అత్యవసర వైద్య సేవలు అందిస్తున్న విదానాన్ని వైద్యులు డైరెక్టర్ కు వివరించారు. ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాదుల పట్ల ఉద్యోగులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం నర్సరీని పరిశీలించారు. నర్సరీలో పెంచుతున్న మొక్కల రకాలు, ఈ వర్షాకాలంలో నాట బోయే మొక్కలు, ప్రదేశాల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సమీప



గ్రామాల ప్రజలకు కూడా మొక్కలు పంపిణి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఖైరిగుర పిఓ మచ్చగిరి నరేందర్, ఎస్ ఓ టూ జీఎం.కె రాజమల్లు ,సెక్యూరిటీ అధికారి ఎన్ ఉమాకాంత్, డిజిఎం (సివిల్) ఎస్ కె మధీనా బాషా, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరన్న, మేనేజర్ జే శంకర్, డా. మురళి, జూనియర్ ఫారెస్ట్ అధికారిణి సుష్మ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**-సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం**
**-కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి**



వెల్దండ జూలై 19, (వు దయం ప్రతినిధి) దేవాలయ అభివృద్ధికి సహకారం అందజేస్తామని కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి పేర్కొన్నారు మండల కేంద్రంలోని బస్టాండు నుండి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం వరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం ఆయన భూమి పూజ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందజేస్తామని పేర్కొన్నారు శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిపై సువిశాలమైన స్థలంలో గత 40 సంవత్సరాల క్రితం మూడు పూరి కమలమ్మ నారాయణ దంపతులు, అన్నదానం కృష్ణయ్య, గార్ల భక్తుల సహకారంతో నిర్మాణం చేపట్టిన దేవాలయం ఎంతోమందికి పయోగపడుతుందని దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా మరిన్ని నిధులు కేటాయిస్తామని పేర్కొన్నారు కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు మిరియాల పద్మ రాజయ్య,, అన్నదానం కృష్ణయ్య, పురుషోత్తం చారి., పాండు చారి, జంగా చారి, జగన్ చారి, భరత్ గౌడ్, శంకర్ నాయక్, కాడు రామ్ నాయక్, ప్రవీణ్ రెడ్డి, శీను. పూజారి రాఘవేందర్ శర్మ కమల తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్ర జలదోపిడిపై బీఆర్ఎస్వి అవగాహన సదస్సు



పెద్దపల్లి జిల్లా: జూలై 19 (వుదయం ప్రతినిధి): కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వివిధ కళాశాలలలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం (బీఆర్ఎస్వి) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చేస్తున్న జలదోపిడిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో బీఆర్ఎస్వి జిల్లా ఇన్చార్జి, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజోజుల శివకుమార్ మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్రం తెలంగాణకు చెందే వాటా నీటిని అక్రమంగా వాడుతోందని, దీనిపై ప్రతి విద్యార్థి ప్రగతిపథంలో ఆలోచించాలన్నారు. ఈ సదస్సులో బీఆర్ఎస్వి మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్రె దేవేందర్ రెడ్డి, జిల్లా నాయకులు ఉప్పు శివకుమార్ పాల్గొన్నారు. స్థానిక విద్యార్థి నాయకులతో పాటు మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతు సమన్వయ కమిటీ సభ్యుడు నిదానపురం దేవయ్య, పెగడపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కుకట్ల నవీన్ యాదవ్, ఓడ్నాల శ్రీనివాస్, బీఆర్ఎస్ సోషల్ మీడియా సభ్యులు దర్మల రవి, దబ్బేట శ్రీకాంత్, చిలుముల రాజేష్, తాండ్ర అనిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం విద్యార్థుల్లో నదీజలాలపై జాగ్రత్తలు, తెలంగాణ హక్కులపై అవగాహన కల్పించే విధంగా కొనసాగింది.

# బాధిత కుటుంబాలకు పరామర్శ



పెద్దవంగర, జులై 19 (వుదయం ప్రతినిధి): మండలంలోనీ చిన్నవంగర, చిట్యాల, ఆర్ సి తండ, గ్రామాల్లో ఝాన్సీ రాజేందర్ రెడ్డి పర్యటించి బాధిత కుటుంబాలకు పరామర్శించి ప్రగడ సానుభూతి తెలియజేశారు. వల్లపు అశోక్,జలగం మల్లేష్, బొమ్మెర బిక్షపతి, నారబోయిన బిక్షపతి, గజ్జి సాలమ్మ,ఆవుల ఐలయ్య,ఎండీ లాల్ మదర్ అనారోగ్యంతో మృతి చెందారు కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆర్ సి తండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ వెంకన్న ను శనివారం టి పి సి సి ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కార్యకర్తలు అధైర్య పడద్దని, ధైర్యంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు హమ్యా నాయక్, మండల అధ్యక్షులు, ముద్దసాని సురేష్, ఉపాధ్యక్షులు రంగు మురళి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు , మండల బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సీతారాం నాయక్, మార్కెట్ డైరెక్టర్ ఉపేందర్ రెడ్డి, గోపాల్ నాయక్, పూర్ణచందర్, మండల యూత్ అధ్యక్షులు బిసు హరీకృష్ణ గౌడ్, యూత్ ఉపాధ్యక్షులు అవుల మహేష్, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష, బ్లాక్ మహిళా ఉపాధ్యక్షురాలు వాళ్లపు లావణ్య, మండల మహిళా అధ్యక్షురాలు చిలక దేవేంద్ర, సీనియర్ మండల సినియర్ నాయకులు దుంపల శ్యామ్, సంకేపల్లి రవీందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు రామ్ రెడ్డి, పాకా శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి మెట్టు నగేష్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్ రామ్ చరణ్ తేజ్, యాసరపు రవి, ఓరిగంటి సతీష్ కందుల యాకన్న, గ్రామ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# పింగిలి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో సాంస్కృతిక ఉత్సవాలు



హనుమకొండ, జూలై 19(వుదయం జిల్లా ప్రతినిధి) : స్థానిక ప్రభుత్వ పింగిలి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల, హనుమకొండలో మూడవ శనివారం రోజున సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి .చంద్రమౌళి మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, మానసిక వికాసం పెంపొందించబడి, వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పడుతాయని ఆయన అన్నారు. వాటిని భవిష్యత్ తరాలకు అందించడానికి సహాయపడతాయి అని అన్నారు. అనంతరం విద్యార్థులు నృత్యం, పాటలు, మోనో యాక్షన్, మూకాభినయం, స్కిట్ ల తో అలరించారు. కార్యక్రమంలో సాంస్కృతిక విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ లక్ష్మీకాంతం, డాక్టర్ బి మమత, డాక్టర్ పి అరుణ, కే రాజేశ్వరి, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు మరియు ఇతర అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని బృందం పాల్గొని విజయవంతం చేశారు.

# స్పోర్ట్స్ యూనిఫామ్స్ అందజేత



జూలై 19(వుదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం,దస్తురాబాద్ మండలంలోని బుట్టపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు దాతలు స్పోర్ట్స్ యూనిఫామ్స్ అందజేశారు.ఆ గ్రామానికి చెందిన వెన్నమనేని నర్సింగ్ రావు చిన్న కుమారుడు ప్రవీణ్ కుమార్ (%చీ=×%) సమకూర్చిన రూ. 75 వేలువచేసే స్పోర్ట్స్ యూనిఫామ్ లను ఏంఈఓ గంగాధర్,పాఠశాల హెచ్ఎం బ్రహ్మాచారి లకు ఫాక్స్ చైర్మన్ రమేష్ రావు శనివారం అందజేశారు.

# జాజాపూర్ పాఠశాలలో గోరింటాకు సంబరాలు



నారాయణపేట టౌన్ జూలై 19(వుదయం ప్రతినిధి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో గోరింటాకు సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ ఆషాడ మాసంలో గోరింటాకు ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేస్తూ శరీరంలో వేడిని తగ్గించి రోగనిరోధక శక్తిని పెంచుతూ రక్తప్రసరణ బాగా జరుగుతుందన్నారు. ఈ మాసంలో ప్రతి ఒక్కరు గోరింటాకు పెట్టుకోవాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు ఒకరికి ఒకరు గోరింటాకును పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విజయ,మంగళ,శశిరేఖ, శ్రీదేవి, శిరీష,మధుసూదన్, ప్రతాప్, భాను ప్రకాష్,లక్ష్మణ్,నరసింహ, వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# శాకంబరి అవతారం దర్శనమిచ్చిన వాసవి మాత



కోరుట్ల జూలై 19 (వుదయం ప్రతినిధి) వాసవి మాత పునఃప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా వాసవి అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు పాలెపు రాము శర్మ వైదిక నిర్వహణలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని వాసవి మాతను శాకంబరి అలంకరణ చేసి సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు ముందుగా అమ్మవారికి అభిషేకం లలిత పారాయణం చండి హెూమం నిర్వహించారు ఈకార్యక్రమంలో పట్టణ వైశ్య సంఘ అధ్యక్షులు మోటూరి రాజేంద్రప్రసాద్ కోశాధికారి నీలి సంతోష్ పడిగెల శ్రీనివాస్ పవన్ నీలి కాశీనాథం మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 23న స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్.




జూలై 19 (వుదయం ప్రతినిధి) తిరుమలాయపాలెం మండలం తెలంగాణలో ఈ నెల 23న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది.దీనికి సంబంధించి అధికారులు ఏర్పాట్లు వేగవంతం చేస్తున్నారు. బి సీ లకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావాలని భావిస్తోంది.అయితే ఆర్డినెన్స్ జారీ కాకపోతే హస్తం పార్టీ తానే ముందుగా బి సీ లకు 42 శాతం సీట్లు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

# పేదల ఆరోగ్యాన్ని కాపాడుతున్న ముఖ్యమంత్రి సహాయనిధి

**-మూడు లక్షల 50 వేల ఎల్ వో సి అందజేత**
**-ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి**



వెల్దండ జూలై 19 (వు దయం ప్రతినిధి) పేద ప్రజల ఆరోగ్యాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో కాపాడుతుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు మండల పరిధిలోని బండోనిపల్లికి చెందిన ఇస్లావత్ రాజుకు ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించిన మూడు లక్షల 50 వేల ఎల్ ఓ సి నీ శనివారం హైదరాబాద్లోని ఆయన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు మరియు ఇతర మండలాలకు చెందిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సీ పీ ఐ ఎం పార్టీ సత్తా చాటాలి.

**-సీ పీ ఐ ఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పిలుపు**




జూలై 19(వుదయం ప్రతినిధి) తిరుమలాయపాలెం మండల కేంద్రంలో శనివారం గజ్జల వెంకటయ్య భవన్లో సీపీఎం మండల కార్యవర్గ సమావేశం బింగి రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలంలోని గ్రామాల్లో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం పార్టీ అభ్యర్థులను ఎర్ర జెండా సాక్షిగా గెలిపించుకొని సత్తా చాటాలని అదే విదంగా ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న సీపీఎం పార్టీ అభ్యర్థులను ప్రజలు ఆదరించాలని నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్న పార్టీ సీపీఎం పార్టీ నే అని తిరుమలాయపాలెం మండలంలో అన్ని గ్రామాలలో సీపీఎం పోటీ చేస్తున్నట్లు సీపీఎం పార్టీని ఆదరించాలని ఆయన పిలుపునిచ్చారు అట్లాగే వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ 26వ తారీకు మండల కేంద్రంలో జరుగుతుందని రైతు సంఘం మండల మహాసభలు జరుగుతున్నాయని ప్రజాసంఘాల మండల మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యవర్గ సభ్యుడు నాగేశ్వరావు, పద్మనాభుల సుధాకర్ రావు , బింగి రమేష్,, దాసరి మహేందర్., వేగినాటి మంగతాయి, అంగిరేకుల నరసయ్య, కొత్తపల్లి వెంకన్న , కొమ్ము నాగేశ్వరరావు, వెంకటేష్, దొడ్డ లింగస్వామి , మండల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ఏరియా లో డైరెక్టర్ పర్యటన



బెల్లంపల్లి, జులై19 (వుదయం ప్రతినిధి) రెబ్బెన మండలం గోలేటిలో శనివారం కె వెంకటేశ్వర్లు ( డైరెక్టర్ ప్లానింగ్ అండ్ (ప్రాజెక్ట్స్) బెల్లంపల్లి ఏరియా జీఎం. విజయభాస్కర్ రెడ్డి తో కలిసి బెల్లంపల్లి ఏరియాలో పర్యటించారు. జీఎం కార్యాలయంలో అన్నివిభాగాల అధిపతులతో సమావేశం నిర్వహించారు. గోలేటి ఉపరితల గని పనుల ప్రగతి ని సమీక్షించారు. వర్షాలు కురిస్తే ఉత్పత్తి, ఉత్పాదకత విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏరియా అధికారులకు సూచనలు చేశారు. అనంతరం ఖైరిగుర ఓసి వద్ద వ్యూ పాయింట్ నుండి పని స్థలాలను తనిఖీ చేశారు. బొగ్గు నిల్వలు, వర్షాలు కురిస్తే తీసుకోబోయే ముందస్తు చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. ఈస్ట్ వ్యూ పాయింట్ సమీపంలో మొక్కలు నాటారు. వట్టి వాగు పై నిర్మిస్తున్న రక్షణ కట్ట పనులను పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యత గా త్వరగా పూర్తి చేయించాలని అధికారులకు చెప్పారు. అనంతరం గోలేటి డిస్పెంసరిని తనిఖీ చేశారు. ఫర్నిచర్, మందుల నిల్వల వివరాలు తెలుసుకున్నారు. ఉద్యోగులకు అందిస్తున్న వైద్య సేవలు, అత్యవసర వైద్య సేవలు అందిస్తున్న విదానాన్ని వైద్యులు డైరెక్టర్ కు వివరించారు. ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాదుల పట్ల ఉద్యోగులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం నర్సరీని పరిశీలించారు. నర్సరీలో పెంచుతున్న మొక్కల రకాలు, ఈ వర్షాకాలంలో నాట బోయే మొక్కలు, ప్రదేశాల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సమీప గ్రామాల ప్రజలకు కూడా మొక్కలు పంపిణి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఖైరిగుర పిఓ మచ్చగిరి నరేందర్, ఎస్ ఓ టూ జీఎం.కె రాజమల్లు ,సెక్యూరిటీ అధికారి ఎన్ ఉమాకాంత్, డిజిఎం (సివిల్) ఎస్ కె మధీనా బాషా, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరన్న, మేనేజర్ జే శంకర్, డా. మురళి, జూనియర్ ఫారెస్ట్ అధికారిణి సుష్మ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు ఖాయం

**-జిల్లా అధ్యక్షులు ఎస్ఆర్ రెడ్డి**



నారాయణపేట టౌన్ జూలై 19(వుదయం ప్రతినిధి) స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ గెలుపు ఖాయమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్. ఆర్ రెడ్డి అన్నారు. నారాయణపేట మండలంలోని కోటకొండ గ్రామములో మార?ండేయ స్వామి ఆలయ మినీ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు యస్.రాజేందర్ రెడ్డ్ ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీనీ ఓడించి బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అంతకంటే ముందు కార్యకర్తలతో సలహాలు సూచనలు తెలుసుకొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు,కార్మికులు,విద్యార్థులు,మహిళలు అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ పథకాలు అందక ఇబ్బంది పడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం అనివార్యం అని అన్నారు. బిఆర్ఎస్ శ్రేణులు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి అని పిలుపునిచ్చారు. మండలాల ముఖ్య నాయకులు గ్రామాలలో పర్యటించి ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు ఎట్లా తూట్లు పొడిచి ప్రజలను మోసం చేసిన విషయాలను గ్రామ గ్రామాలలో పర్యటించి ప్రజలకు తెలిసే విధంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు, 6గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమై ప్రజలలో చులకన అయ్యిందని గుర్తు చేశారు. ప్రజలలో కెసిఆర్ పట్ల, బిఆర్ఎస్ పార్టీ పట్ల ఆదరణ పెరిగిందని ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని ఎన్నికలలో పోరాడాలని అన్నారు. ఎన్నికలలో నాయకులు, కార్యకర్తలు ఏవిధంగా వ్యవహరించి ప్రజలకు చేరువ కావాల్సిన వ్యూహాలను వివరించారు. ప్రభుత్వ మెడలు వంచి హామీలు అమలు చేయాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు



మధిర, జూలై 19 (వుదయం ప్రతినిధి) మధిర మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డ్ మాజీ కౌన్సిలర్ మాధవి భర్త ధీరావత్ శ్రీను ఇటీవల ఆపరేషన్ చేయించుకున్నందున పరామర్శించారు. దిడుగుపాడు ఒకటో వార్డు కమల్ రాజు వీరాభిమాని అనుచరుడు షేక్ మదర్ షాను,ఎనిమిదవ వార్డులో ఇటీవల ప్రమాదానికి గురి అయ్యి కాలు ఫ్రాక్చర్ అయిన బాలసాని నాగరాజు ను పరామర్శించారు. ఎనిమిదో వార్డులో కత్తి సత్యవతి మరణించినందున వారికి నివాళులు తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ఎనిమిదో వార్డులో కరెంటు షాకుకి గురి అయ్యి ప్రమాదానికి గురి అయిన సంపసాల ఎలమంద కుమారుడు సైదులను పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో కమల్ రాజు తో పాటుగా మధిర పట్టణ మండల ఆయా వార్డులలోని బి ఆర్ ఎస్ బాధ్యులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్ లో భాగంగా ఐదు రోజుల కార్యాచరణ పాటించాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జూలై 19 ( వుదయం ప్రతినిధి):స్వచ్ఛ సర్వేక్షణ్ 2025 లో భాగంగా గ్రామాల పరిశుభ్రతను పెంపొందించేందుకు ఐదు రోజుల కార్యాచరణను అమలులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ఆయన స్వచ్ఛ సర్వేక్షణ్ పై టెలీకాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాలలో స్వచ్ఛత పెంపొందించేందుకు స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం కింద ప్రతి వారం ఐదు రోజుల కార్యాచరణను పాటించాలని సూచించారు. సోమవారం రోజున బహిరంగ ప్రదేశాలు, కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు వంటి ఖాళీ ప్రదేశాల్లోని పిచ్చి మొక్కలను తొలగించి, వాటి స్థానంలో ప్రజలకు ఉపయోగపడే మొక్కలను నాటాలని ఆదేశించారు. మంగళవారం తడి చెత్త%-%పొడి చెత్త వేరు చేయడం వల్ల లాభాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ఇక నుంచి ప్రతి మంగళవారం శు క్రవారం రోజుల్లోనే పొడి చెత్తను సేకరించాలని తెలిపారు. బుధవారం రోజున ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో పనికిరాని వస్తువులను తొలగించడం, నీటి నిల్వలు లేకుండా చూసేలా చర్యలు తీసుకోవడం, నీటి నిలువుదల చోట్ల ఇంకుడు గుంతలు త్రవ్వే పనులు చేయాలని సూచించారు. గురువారం రోజున డ్రైనేజీల శుభ్రత, దోమల నివారణకు మందుల పిచికారీ, కమ్యూనిటీ మరుగుదొడ్ల శుభ్రత చేపట్టాలని చెప్పారు. శుక్రవారం నాడు ప్రతి ఇంటి ఆవరణంలో మరుగుదొడ్ల శు భ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో ఇండ్లలో మరుగుదొడ్ల వాడకం, తడి%-%పొడి చెత్త వేరు చేయడం, కంపోస్టు షెడ్ల నిర్వహణ, మురుగు నీటి ప్రవాహం, పారిశుద్ధ్యం వంటి అంశాలను పరిశీలిస్తారు. ఐదు రోజుల కార్యాచరణ ద్వారా గ్రామాల్లో పరిశుభ్రత పాటించడం మరింత సులభతరం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రానున్న బుధవారం లోపు ప్రతి గ్రామపంచాయతీలో మ్యాజిక్ సోక్ పిట్లు పూర్తిగా నిర్మించాలి. అలాగే, పిచ్చి మొక్కల నుండి వచ్చిన వ్యర్థాలతో బయోచార్ తయారు చేసి, దానిని మరుగునీటి శుభ్రత, దోమల నివారణకు ఉపయోగించవచ్చని సూచించారు. ప్రతి గ్రామంలో ఏబీసీడి డ్రైవ్‌ల పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వనమోత్సవ లక్ష్యాలను కూడా వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

# ఘనంగా ప్రారంభమైన సిపిఐ మహాసభలు

**-అరుణ పతాకాన్ని ఆవిష్కరించిన పువ్వాడ**




మధిర, జూలై 19 (వుదయం ప్రతినిధి): సిపిఐ ఖమ్మం జిల్లా 23వ మహాసభలు శనివారం పోటుప్రసాద్ నగర్(రెడ్డి గార్డెన్స్) లో ఘనంగా ప్రారంభమయ్యాయి. 20 మండలాలతో పాటు ఖమ్మం నగరం,మూడు మున్సిపాలిటీలకు ప్రాతినిధ్యం వహిస్తూ 600 మంది ప్రతినిధులుహాజరయ్యారు.ప్రతినిధులంతా ఎర్రచొక్కాలు, మహిళా ప్రతినిధులు ఎర్ర చీరలు ధరించి రావడంతో మహాసభ ప్రాంగణం అరుణ వర్ణాన్ని పులుముకుంది. ఉ.8 గం. నుండే ప్రతినిధుల నమోదుకార్యక్రమంప్రారంభమైంది.మహాసభలో ప్రారంభ సూచికగా సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎంఎల్సి పువ్వాడ నాగేశ్వరరావు అరుణపతాకాన్నిఆవిష్కరించగా,అమరవీరుల స్మారక జ్యోతిని మహ్మద్ మౌలాన జోహార్ జోహార్ అనే నినాదాల నడుమ ప్రారంభించారు. గత మహాసభలు జరిగిన వైరా నుండి అఖిలభారత యువజన సమాఖ్య కార్యకర్తలు అమర జ్యోతిని తీసుకురాగా, సిపిఐ నాయకులు ఆ జ్యోతి ని అందుకున్నారు. మహాసభల ప్రారంభం కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు, ఎంఎల్సి నెల్లికంటి సత్యం, సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా తదితరులు పాల్గొనగా, సంతాప తీర్మానాన్ని సిద్దినేని కరుణ కుమార్ ప్రవేశపెట్టారు. మహాసభల -ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా వ్యవహరించిన కర్నాటి రామ్మోహన్ రావు అధ్యక్షోపన్యాసాన్ని చేశారు. కార్యదర్శి నివేదికను జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ప్రవేశపెట్టారు. సభ ప్రారంభానికి ముందు -అధ్యక్ష వర్గం తీర్మానాల కమిటీ మహాసభల స్టీరింగ్ కమిటి అర్హతల కమిటి మినిట్స్ కమిటీలను ఏర్పాటు చేసి ప్రతినిధుల ఆమోదాన్ని తీసుకున్నారు. రెండ్రోజుల పాటు జరగనున్న సభల్లో తొలిరోజు పలు తీర్మాణాలు ఆమోదం పొందాయి. వివిధ మండలాలు, పట్టణ బాధ్యులు కార్యదర్శి నివేదికపై చర్చల్లో పాల్గొన్నారు. అధ్యక్ష వర్గంగా జమ్ముల జితేందర్ రెడ్డి, మందడపు రాణి, అజ్మీరా రామ్మూర్తి, దొండపాటి రమేష్, మేకల శ్రీనివాసరావు, ఎంగల ఆనందరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘ అధ్యక్ష కార్యదర్శులు కర్నాటి రామ్మోహన్ రావు, కార్యదర్శి బెజవాడ రవి, బాధ్యులు ఊట్ల కొండలరావు, ఎంఎ రహీం తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకులకు కమ్యూనిస్టులంటే భయం.

**-ఎరుపు చూస్తే వారు ఉలిక్కి పడుతారు.**
**-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే**
**-కూనంనేని సాంబశివరావు**




మధిరజూలై 19 (వుదయం ప్రతినిధి): బీజేపీ నాయకులకు కమ్యూనిస్టులంటే భయం ఎరుపు చూస్తే వారు ఉలిక్కి పడుతారు ఒక్క కమ్యూనిస్టును తుడిచి పెట్టేస్తే వంద మంది పుట్టుకొస్తారు' అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.విప్లవకారులను హతమార్చిన తర్వాత మృతదేహాలను కుటుంబీకులకు ఇచ్చేందుకు జంకుతున్నారని కూనంనేని తెలిపారు.మరణించిన తర్వాత కూడా విప్లకారులు ప్రజలను చైతన్యవంతులను చేస్తారనే భయంతో బిజెపినేతలు జంకుతున్నారని, విప్లకారులను లేకుండా చేయడం ఎవరితరం కాదన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మం జిల్లా 23వ మహాసభలు శనివారం మధిర నియోజకవర్గ కేంద్రంలోని పోటు ప్రసాద్ నగర్ (రెడ్డి గార్డెన్స్)లో ఘనంగా ప్రారంభమయ్యాయి.మహాసభలకు ముందు పార్టీ పతాకాన్ని సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు ఎగురవేశారు. మృతవీరుల స్మారక స్థూపాన్ని రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ బిజెపి నేతలు మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రశ్నించే వారిని లేకుండా చేయాలని చూస్తున్నారని,ఈ క్రమంలోనే మావోయిస్టులను తుదముట్టిస్తామని అమితా లాంటివారు ప్రగల్బాలు పలుకుతున్నారన్నారు.ప్రజలపక్షాన పనిచేసే కమ్యూనిస్టులను లేకుండా చేయడం ఎవరి తరం కాదని, కమ్యూనిస్టు సిద్ధాంతం విశ్వవ్యాపితమైన సిద్దాంతాన్ని ప్రతిపాదించిన కారల్ మార్క్స్ ఆయనకు సహకరించిన ఎంగిల్స్ అమలు చేసిన లెనిన్ ప్రపంచ మానవాళికి కొత్త వెలుగులునిచ్చారన్నారు.సమాజహితం కోరే కమ్యూనిస్టుల అవసరం పెరుగుతోందని ఆయన తెలిపారు. ప్రపంచంలో సగం జనాభా కమ్యూనిస్టుల పాలనలోనే ఉన్నారని, దామాషా పద్దతిలో ఎన్నికలు నిర్వహిస్తే భారత దేశంలో కూడా ఘననీయమైన స్థానాలు దక్కుతాయని ఆయన తెలిపారు.బూర్జువా పార్టీల అంతిమ లక్ష్యంఅధికారమేనని,కమ్యూనిస్టులకు మాత్రం ప్రజాభ్యుదయం సమాజమార్పు, ఆర్థిక అసమానతలులేని సమాజ నిర్మాణమే లక్ష్యం అన్నారు.దోపిడీకి వ్యతిరేకంగా పురుడుపోసుకున్న కమ్యూనిస్టుల పోరాటాల ఫలితంగానే అనేక చట్టాలు రూపొందాయని, సంక్షేమం అమలవుతోందని, ఇప్పుడు బిజెపి ఆ చట్టాలను రద్దు చేసేందుకు ప్రయత్నిస్తుందని కూనంనేని తెలిపారు.ప్రజలపక్షాన కమ్యూనిస్టులు బహుముఖ పోరాటాలకు సిద్ధం కావాలని మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు.అప్పులున్నాయని రాష్ట్ర ప్రభుత్వం హామీలు అమలు చేసేందుకు జాప్యం చేస్తే సిపిఐ పోరుబాట పట్టక తప్పదని ఆయన హెచ్చరించారు. మాజీ భారతప్రధాని మన్మోహన్ సింగ్ మాదిరి అప్పుల నుంచి బయటబడే మార్గాలను అన్వేషించాని, సంక్షేమం,అభివృద్ధి విషయంలో నానిచివేత దోరణి మానుకోవాలన్నారు.స్థానిక ఎన్నికల్లో తమ బలానికి అనుగుణంగా పొత్తులు కుదిరితే కలిసిపోటీ చేస్తామని,లేదంటే ఒటరిపోరుతో తమ సత్తా చాటుతామన్నారు. పార్టీ సభల్లో విప్లవ కార్యచరణతో ముందుకుసాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఓటమి తర్వాత కొందరు నాయకులు వేరుదారులు వెతుక్కుంటారని,అదే దారిలో బిఆర్ఎస్ కవిత పయణిస్తోందని ఆయన తెలిపారు. ప్రజల మధ్య ఉండే కమ్యూనిస్టుల అవసరం పెరుగుతోందని, అందుకు అనుగుణంగా ప్రజల పక్షాన నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఐఐటీ వారణాసి లో సీట్ పొందిన విద్యార్థిని సుస్మిత కు10వేలు ఆర్థిక సహాయం

**-ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**




వరంగల్ /రాయపర్తి, జూలై 19(వుదయం ప్రతినిధి):మండలం కిష్టపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గిద్దె మైపాల్ కుమార్తె గిద్దె సుస్మిత కు ఐ ఐ టీ వారణాసి లో సీట్ సాధించిన సందర్భంగా ఆమెను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, 10,000 రూపాయలు' ఆర్థిక సహాయం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. అనంతరం తాజా మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి సుష్మితకు ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలోమండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గట్టు నర్సింహా చార్యులు,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, స్థానిక తాజా మాజీ సర్పంచ్ లు సంకినేని నవీన్, సజ్జన్, మాజీ ఎంపీటీసీ భూక్య క్రాంతి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి,కేమిడి యాదగిరి,చెన్నబోయిన సమ్మయ్య, గిద్దె యాకయ్య, ఈదురు బిక్షపతి, ఈదురు యాకయ్య, వేల్పుల ఐలయ్య, వల్లపు ప్రవీణ్, వంశీ, వెంకటేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# గట్టుగ్రామ సమస్యలపై పూర్తిగా విఫలమైన అధికార యంత్రాంగం

**-కలెక్టర్ గారు మా గ్రామాన్ని ఒక్కసారి సందర్శించండి.**
**-గట్టుగ్రామ పంచాయతీ ప్రాంగణంతోపాటు బస్టాండ్ రోడ్డును ఆక్రమించినా -నిమ్మకు నీరెట్టి నట్లయింది అధికారులకు**
**-రాజకీయ నాయకుల ముసుగులో పంచాయంతి కార్యదర్శి**
**-కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేయాలి.**
**-గట్టు గ్రామ ప్రజల ఆవేదన**

గద్వాల జులై 19 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గము గట్టు మండల కేంద్రము సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని ఏ ఒక్క సమస్య పరిష్కారం కావడం లేదని ఎన్నో సందర్భాలలో గ్రామ సమస్యలపై పరిపాలన అధికారి దృష్టికి తీసుకెళ్లినా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమవుతున్నారు. గట్టు గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మాణానం అందాజ 30 సంవత్సరాల క్రితం నిర్మాణం చేశారు. ఈ మధ్యకాలంలో గట్టుగ్రామ పంచాయతీ ప్రాంగణంతోపాటు బస్టాండ్ రోడ్డును ఆక్రమించిన కొంతమంది వ్యక్తులు పంచాయతీ ఆఫీసు బస్టాండ్ను పూర్తిగా ఖబ్జాకు గురై మూసివేసినారు. ఇలా చేయడం వల్ల గట్టు మాచర్ల బలిగెర చింతలకుంట వైపుకు వెళ్లకుండా రోడ్డు ఇరుకుగా అవుతుందని, ట్రాఫిక్ కు చాలా ఇబ్బంది అవుతుందని గట్టుకు వచ్చి పోయే బస్సులకు ద్విచక్ర వాహనదారులకు స్కూల్ పిల్లల ఆటోలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతుందని సమస్యను పరిష్కరించకుండా కార్యదర్శి జాప్యం చేస్తుంన్నాడని ఇప్పటికైనా గట్టు గ్రామ ప్రజల ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని సమస్యను పరిష్కరించగలరని జిల్లా కలెక్టర్ అధికార యంత్రంగానికి గ్రామ ప్రజలు గట్టు గ్రామపంచాయతీ కార్యదర్శి కురుమన్న పై దేవన్న, టీ. శంకరయ్య, గోవిందప్పలు గురు వారం కలెక్టర్ బీఎం సంతోష్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. గట్టుగ్రామ పంచాయతీ ప్రాంగణంతోపాటు బస్టాండ్ రోడ్డును ఆక్రమించిన వారిపై కార్య దర్శికి ఫిర్యాదు చేయగా స్పందించకపోవడంతో ఎంపీవో, ఎంపీడీవో, డీపీవో,




అదనపు కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని వుదయం తెలుగు డైలీ దినపత్రిక ప్రతినిధికి తెలిపారు. గట్టుగ్రామకార్య దర్శి ఫిర్యాదుదారులకు, అధికారులకు సమాచారం ఇవ్వకుండా తన సొంత నిర్ణయంతో ఆక్రమణదారులకు సహక రించారన్నారు. దీంతో మా గట్టు గ్రామానికి నష్టం వాటి ల్లిందని కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. తప్పుడు సమాచారం ఇచ్చిన గట్టుగ్రామ పంచాయతీ కార్యదర్శి పై అధికారులు చర్యలు తీసుకొని బస్టాండ్ రోడ్డును, పంచాయతీ ప్రాంగణాన్ని కాపాడాలని గట్టుగ్రామ ప్రజలు చుట్టుపక్కల గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు

# నిబద్ధతో అందించిన సేవలకు కోటకు దక్కిన అదురైన గౌరవం





కోట రాజబాబు పార్టీకి అందించిన సేవలను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో కోట కు భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా నియమించడంతో కోట రాజబాబు అరుదైన గౌరవం దక్కింది శుక్రవారం హైదరాబాద్లోని మినిస్టర్ కోటర్స్ లో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా కోట రాజబాబు గ్రంధాలయ చైర్మన్ గా నియమకమైన పత్రాన్ని స్వీకరించారు చైర్మన్గా నియమకమైన కోట శనివారం మహాదేవపూర్ మండల కేంద్రానికి మొట్టమొదటిసారిగా చేరుకోని బాపు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అంతకుముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చైర్మన్ రాజబాబు కు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు కోట రాజబాబు చైర్మన్ గా నియామకం కావడంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ తీపి పంపకాలు జరుపుతూ సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్బర్ ఖాన్ కట్కూ0అశోక్, వామన్ రావు, వెన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, అశోక్, ఆకుతోట సుధాకర్, అస్రార్ కురేసి, నైముద్దీన్, పోలుమండయ్య, తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జయశంకర్ భూపాలపల్లి జులై 19(వుదయం ప్రతినిధి) దశాబ్దలకాలంగా కాంగ్రెస్ పార్టీకి అందించిన సేవలకు గుర్తుగా కాంగ్రెస్ ప్రభుత్వం కోట రాజబాబుకు భూపాలపల్లి గ్రంథాలయ జిల్లా చైర్మన్ గా నియమించడంతో కోటకు అరుదైన గౌరవం దక్కింది మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన కోట రాజబాబు దివంగత నేత మాజీ స్పీకర్ శ్రీపాదరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరి దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తూ మహాదేవపూర్ కు రెండు సార్లు సర్పంచ్ గా కాళేశ్వర దేవస్థానం చైర్మన్ గా ప్రజలకు సేవలందిస్తూ పార్టీలో సైతం కీలక పాత్ర పోషిస్తూ మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా దశాబ్దలకాలంగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తూ పార్టీ నష్టాల్లో ఉన్నప్పుడు కూడ పార్టీలో చురుగ్గా పనిచేస్తూ కార్యకర్తలకు నాయకులకు ధైర్యం చెబుతూ కోట అంటేనే కాంగ్రెస్ పార్టీ అనే ముద్రను వేసుకున్నారు మహాదేవపూర్ ప్రాంతంలో

# మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్ద పీట

**-మహిళలను అన్ని రంగాలలో బలోపేతం చేయడానికి మహిళా శక్తి కార్యక్రమం**
**-లబ్ధిదారులైన మహిళలకు ఇంది రమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ**
**-నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో**
**-మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి జులై19(వుదయం విలేకరి): మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని,మహిళలను అన్ని రంగాలలో బలోపేతం చేయడానికి మహిళా శక్తి కార్యక్రమంను ప్రభుత్వం అమలు చేస్తున్నదని,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.శనివారం ధర్మపురి నియోజకవర్గంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో ముఖ్య అతిధిగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలకు సాధికారత కల్పించడానికి, అన్నీ జీవనోపాధి అంశాలలో మహిళ లను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్న దని,కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా వివిధ రకాల కార్యక్ర మాలను ప్రభుత్వం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ రాయితీ కింద 4 వేల 683 స్వశక్తి సంఘాలకు 5 కోట్ల 70 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. స్త్రీ నిధి బ్యాంకు ద్వారా 40 పట్టణ మహిళా పొదుపు సంఘాలకు 32 లక్షల రూపాయల చెక్కును పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో భాగంగా 10 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేశారు. మహిళా జీవితాల్లో వచ్చిన మార్పును గుర్తు చేసు కుంటూ సంబరాలు చేసుకునేం దుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించడంతో పాటు లోన్ బీమా,ప్రమాద బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.మహిళల ఆదాయం పెంచెందుకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, పాడి పశువుల పెంపకం, ఇందిరా శక్తి క్యాంటీన్,ఆర్టిసి కు అద్దె బస్సులు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి అనేక మార్గాలను అన్వేషిస్తున్నామని అన్నారు.ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారా లు చేయడం వల్ల నెలకు మహిళ లకు అదనపు ఆదాయం లభిస్తుం దని అన్నారు.ఆర్టిసి కు పెట్టిన అద్దె బస్సు ద్వారా నెలకు 70 వేల రూపాయల ఇస్తున్నామని అన్నారు.మహిళా సంఘాలు వారికి అందే రుణాలతో చిన్న చిన్న వ్యాపారాలు ప్రారం భించాలని మంత్రి తెలిపారు. మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల



రూపాయుల అందిస్తున్నామని అన్నారు. మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయ ల వరకు లోన్ బీమా అమలు అవుతుందని అన్నా రు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా ధర్మపురి నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌళిక వసతుల ఏర్పాటులో మహిళలను భాగస్వా మ్యం చేస్తూ వారికి పనులను కేటాయించడం జరిగిం ది. 127 ప్రభుత్వ స్కూళ్ళలో మరమ్మతులు చేయిం చడం జరిగింది. ధర్మపురి నియోజకవర్గం కు 5 కొత్త బస్సులు ధర్మపురి, బుగ్గారం, గొల్లపల్లి, వెల్గటూర్, ధర్మారం కు మంజూరు అయినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి మహిళ సభ్యురాలికి ప్రమాద బీమా, లోన్ బీమా కల్పించామని, ఎవరైనా ప్రమాదంలో మరణిస్తే కుటుంబ సభ్యులకు 10 లక్షల పరిహారం అందుతుందని, సహజ మరణం పొందితే ఆ సభ్యురాలు పేరిట ఉన్న రుణం గరిష్టంగా 2 లక్షల వరకు మాఫీ అవుతుందని అన్నారు. ఏకరూప దుస్తులు కుట్టడం ద్వారా జిల్లాలో 908 మహిళలకు నూతన కుటీర వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ సంస్థకు 15 అద్దె బస్సులు పెట్టామని అన్నారు. జగిత్యాల మండలం తాటిపల్లి గ్రామం, పెగడపల్లి మండలం నందగిరి గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్ట్ కింద వెయ్యి మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు చేస్తున్నా మని, అదే విధంగా జగిత్యాల మండలం చల్ గల్ గ్రామంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత,ఆర్డీఓ మధు సుధన్,డిఆర్డిఓ రఘువరన్, సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు,ఏపిఎంలు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాటలు అర్థరహితం

-మాజీ మంత్రి లిఫ్ట్ ల గురించి మాట్లాడడం సిగ్గుచేటు

-మంత్రి అడ్లూరి.లక్ష్మణ్ కుమార్



ధర్మపురి జులై 19(వుదయం విలేకరి): మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాటలు అర్థరహితమని,లిఫ్ట్ ల గురించి మాట్లాడడం సిగ్గుచేటని మంత్రి అడ్లూరి.లక్ష్మణ్ కుమార్ ఘాటుగా విమర్శించారు. రైతాంగాని కి సాగునీటి విషయం లో మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడడం సిగ్గుచేటు అని,పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గ రైతాంగానికి ఏం చేశావో చెప్పాల ని ,కాళేశ్వరం అదనపు టీఎంసి పేరుతో వెయ్యి ఎకరాల రైతుల భూములను లాక్కొని మేఘా కంపెనీకి అప్పజెప్పిన ఘనత కొప్పుల ఈశ్వర్ దేనని,రాష్ట్రంలో ఏ మంత్రి ,ఎమ్మెల్యే చేయని విధంగా దొంతాపూర్,జైన, రాజా రం, ధమ్మన్నపేట రైతాంగానికి గోదావరిలో నీరురాకపోవడం తో,లిఫ్టులు పనిచేయక,పంటపొ లాలకు నీరందక, రైతులు ఇబ్బందులు పడితే,సీఎం దృష్టికి తీసుకు వెళ్ళిన వెంటనే ఒకటీఎంసి నీటిని సాగుకోసం వదిలిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ఎంత నష్టపరిహారం అందించారో చెప్పాలని,బీఆర్ఎస్ ప్రభుత్వంలో దమ్మన్నపేట వద్ద నిర్మించిన లిఫ్ట్ కు కాంట్రాక్టర్ కు బిల్లులు చెల్లించని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ లిఫ్ట్ ల గురించి మాట్లాడడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు.

# బ్యాంక్ ఆఫ్ బరోడా స్థాపన దినోత్సవం సందర్భంగా పి.ఎం.శ్రీ జడ్పీ

-బాలుర ఉన్నత పాఠశాలకు వాటర్ కూలర్ ఫ్యాన్లు బహుకరణ



కోదాడ టౌన్ జూలై 19(వుదయం) బ్యాంక్ ఆఫ్ బరోడా స్థాపన దినోత్సవం సందర్భంగా శనివారం పీఎం శ్రీ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు 10 వేలు రూపాయలు విలువగల వాటర్ కూలరు, ఫ్యాన్లు బహుకరించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు , మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ తెలిపారు. బ్యాంక్ ఆఫ్ బరోడా భవాని నగర్, కోదాడ శాఖ మేనేజర్ శ్రీమతి లిల్లీ, సిబ్బంది సమంత, జాన్, అజయ్ ప్రకాష్, లకు యం ఈ ఓ సలీం షరీఫ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు డి. మార్కండేయ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీ వారణాసి లో సీట్ పొందిన విద్యార్థిని సుస్మిత కు10వేలు ఆర్థిక సహాయం

- ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



వరంగల్ /రాయపర్తి, జూలై 19(వుదయం ప్రతినిధి):మండలం కిష్టపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గిద్దె మైపాల్ కుమార్తె గిద్దె సుస్మిత కు ఐ ఐ టీ వారణాసి లో సీట్ సాధించిన సందర్భంగా ఆమెను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, 10,000 రూపాయలు' ఆర్థిక సహాయం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. అనంతరం తాజా మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి సుష్మితకు ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలోమండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గట్టు నర్సింహా చార్యులు,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, స్థానిక తాజా మాజీ సర్పంచ్ లు సంకినేని నవీన్, సజ్జన్, మాజీ ఎంపీటీసీ భూక్య క్రాంతి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి,కేమిడి యాదగిరి,చెన్నబోయిన సమ్మయ్య, గిద్దె యాకయ్య, ఈదురు బిక్షపతి, ఈదురు యాకయ్య, వేల్పుల ఐలయ్య, వల్లపు ప్రవీణ్, వంశీ, వెంకటేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# జూలై 23 విద్య సంస్థల బంద్ ను విజయవంతం చేయండని వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు.



నర్సంపేట జూలై 19 (వుదయం ప్రతినిధి) నర్సంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 23 వ తేదీన తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త విద్య సంస్థల బంద్ ను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దిడ్డి పార్థసారథి, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్, నరేష్ లు పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలు, ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకోడం కారణంగా అధికారాన్ని కోల్పోయిందని గత ప్రభుత్వం చేసిన తప్పిదంలు మేము చేయము పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు బకాయిలను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తామని, విద్య రంగానికి 15% నిధులు కేటాయిస్తామని, నిరుద్యోగ సమస్య తీరుస్తామని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనా అందిస్తామని అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం రెండు సంవత్సరలు కావొస్తున్న కూడ ఇప్పటి వరకు పెండింగ్ బకాయిలను విడుదల చేయకపోగ కనీసం విద్య రంగం ఎదురకొంటున్న సమస్యలపై ఒక సమీక్షా నిర్వహించకుండా ఇప్పటివరకు విద్య శాఖ మంత్రిని నియమించకుండా,ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ ప్రవేట్ కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ విచ్చలవిడిగా ప్రవేట్ యూనివర్సిటీలకు అనుమతులిస్తూ పేద, మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రకు తెరలేపుతూన్నారన్నారు. ప్రజా పాలనా అని మాటల్లో చెపుతూ, ఆచరణలో అప్రజాస్వామ్య పాలనా కొనసాగుతుందన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి ప్రశ్నించే వారిపైన అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. ఒకవైపు ధనిక రాష్ట్రం అంటూనే మరో వైపు ఖజానా ఖాళీగా ఉందని నిస్సిగ్గుగా మాట్లాడుతున్న తీరు రేవంత్ రెడ్డి చేతగానితనానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, ఎలాంటి పెండింగ్ బకాయిలు పెట్టకుండా, విద్య రంగంలో ఉన్నా అన్ని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ, ఫీ జు నియంత్రనా చట్టం తీసుకోస్తు, విద్యార్థులందరికి ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 23 న తలపెట్టిన విద్య సంస్థల బంద్ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని బంద్ ను విజవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి పైస గణేష్, పి డి ఎస్ యు డివిజన్ అధ్యక్షులు రవి ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు పవన్ వరుణ్ వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు కిరణ్, క్రాంతి ప్రవళిక కళ్యాణి శ్వేత రజిని నాగేంద్ర,గౌతమ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త సేకరణ ఆటో డ్రైవర్లను యధా విధిగా కొనసాగించాలి.

-మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేత..

-కోరుట్ల పట్టణ భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు.



కోరుట్ల జూలై 19 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలోని 33 వార్డులకు సంబంధించి చెత్త సేకరించే ఆటో డ్రైవర్లను ఇతర వార్డులకు బదిలీ చేయడం వలన కొత్త వార్డులలో డ్రైవర్లకు సరైన అవగాహన లేక వార్డులలోని ప్రజలకు వర్షాకాలం అవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని చెత్త సేకరణ విషయంలో గత ఆరు సంవత్సరాలుగా పూర్తి అవగాహన కలిగిన డ్రైవర్లను తిరిగి అదే వార్డులో కొనసాగించి వార్డులలో పారిశుద్ధ్య పనులు యధావిధాంగా జరిగేలా సహకరించాలని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ భారత రాష్ట్ర సమితి పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఫహీమ్ మాజీ కౌన్సిలర్లు సజ్జు పేర్ల సత్యం భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు మురళి వాసిక్ ఆనంద్ చిత్తారి అస్లం అర్బాజ్ ఇమ్రాన్ ఉమార్ తదితరులు పాల్గొన్నారు

# వృద్ధ దంపతులకు 10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేసిన మల్దకల్ ఎస్సై నంధీకర్



గద్వాల జూలై 19(వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్వారం గ్రామానికి చెందిన వృద్ధ్యాప దంపతులు కర్రెన్న సవారమ్మ,వారి మనవరాలు విద్యార్థిని శృతి అనారోగ్య కారణంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. ఇట్టి విషయాన్ని ఆశావర్కర్ ఎన్ . కాంతమ్మ, జర్నలిస్ట్ ఎస్.తిరుమలేష్ ద్వారా తెలుసుకున్న మల్దకల్ ఎస్ఐ.నంధీకర్, బిజ్వారం గ్రామంలోని కర్రెన్న, సవారమ్మ నివాసానికి చేరుకొని మానవత్వంతో స్పందించి నెల రోజులపాటు అవసరమయ్యే నిత్యవసర సరుకులను అందించి వీరి ఆస్పత్రుల ఖర్చుల నిమిత్తమై 10 వేల రూపాయలను నేరుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ.నంధీకర్ మాట్లాడుతూ కర్రెన్న, సవారమ్మ దంపతులు వారి మనవరాలు శృతి అనారోగ్యం, ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని మీడియా ద్వారా తెలుసుకొని నా వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశామని అన్నారు. సమాజంలో ఇలాంటి నిరుపేదరికంలో ఉన్నవారికి మన వంతుగా సహాయం అందిస్తే మనోధైర్యంతో పాటు గొప్ప భరోసా ఇచ్చిన వాళ్ళం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ తిప్పారెడ్డి,లక్ష్మన్న, హోంగార్డు మురళి, సామాజిక కార్యకర్తలు బిజ్వారం ఎస్.తిమ్మోతి, ఎస్.కర్రెన్న, ఎస్.యువరాజ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా బోనాల పండగ సాంప్రదాయవస్త్రాలతో బోనం ఎత్తుకొని వచ్చిన విద్యార్థులు

- పోతురాజు వేషాదరణలతో వచ్చిన విద్యార్థులను

- అభినందించిన డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి



నర్సంపేట జులై 19 (వుదయం ప్రతినిది): నర్సంపేట పట్టణంలోని అక్షర స్కూల్ నందు శనివారం (19/7/2025) రోజున బోనాల పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో స్కూల్ చైర్మన్ డా:వనజ రాజేంద్రప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ బోనాల జాతర పండగ యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఆషాడ మాసంలో తెలంగాణలో బోనాల జాతరలో ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి జరుపుకోవడం జరుగుతుందన్నారు. అందులో బాగానే నేడు బోనాల పండుగ ఏర్పాటు చెయ్యగా విద్యార్థులు బోనాలు తమ ఇంటి వద్ద తయారు చేసుకుని రావడం, మరికొందరు పోతురాజుల వేషధారణలో రావడం తమని ఆకట్టుకున్నారని అన్నారు. తదుపరి స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అత్యంత పేరు ప్రసిద్ధిగాంచిన పండుగ బోనాల పండుగ ఈ బోనాల పండుగ ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో బోనలు తమ ఇంటి వద్ద నుండి తయారు చేసుకుని ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు నైవేద్యం సమర్పిస్తారు. సకాలంలో వర్షాలు పడి సిరిసంపదలు తమ చేతికి అందాలని బోనాల పండుగ జరుపుకుంటారు. ఈ బోనాల జాతర రాష్ట్రవ్యాప్తంగా జరుపుకుంటారని విద్యార్థిని విద్యార్థులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సెక్రటరీ డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ వనజ, ఎంఈఓ సారయ్య, బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతి, అక్షర స్కూల్ ప్రిన్సిపల్ భవాని, సి ఏ ఓ సురేష్, బాలాజీ మహిళా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ రామ్ రాజ్, ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులందరికీ నూతన రేషన్ కార్డులు మంజూరు చేసింది

-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



జయశంకర్ భూపాలపల్లి జులై 19(వుదయం ప్రతినిధి)రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులందరికీ నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు శనివారం గోరి కొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో రేషన్ కార్డులు ఇవ్వలేదని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం సంవత్సరం కాలంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు, కార్డుల్లో నూతన పేర్లు జత చేయడం చేపట్టినట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలో 5967 నూతన రేషన్ కార్డులు, 10349 అదనపు కుటుంబ సభ్యులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి కార్డులు మంజూరుతో 33,017 మంది సభ్యులు లబ్ధి పొందుతున్నారని, అదనంగా 200 మెట్రిక్ టన్నులు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నూతన రేషన్ కార్డులు జారీ, కుటుంబ సభ్యులు నమోదు చేయు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ఇంకనూ అర్హులై ఉండి రేషన్ కార్డు లేని వారు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. పేద ప్రజలకు అండగా నిలుస్తూ చరిత్రలో ఎన్నడు లేని విధంగా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు. రేషన్ కార్డులు జారీ చేయడం ప్రతి పేద కుటుంబానికి ఎంతో అవసరమని వీటి ద్వారా వివిధ రకాలైన ధ్రువీకరణ పత్రాలు జారీ, ఉచిత వైద్య సేవలకు ఉపయోగ పడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో 8993 నూతన రేషన్ కార్డులు, 14949 మంది అదనపు కుటుంబ సభ్యులు నమోదు జరిగిందని తెలిపారు. ఇట్టి మంజూరు ద్వారా 48,524 మంది సభ్యులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఇందుకు గాను మొత్తం 300 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులోని ప్రతి సభ్యునికి 6 కిలోలు పంపిణీ జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ అర్హత మేరకు కార్డులు మంజూరు జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజాపాలన, మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసిన వారందరికీ సమగ్ర విచారణ అనంతరం రేషన్ కార్డులు ఇస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డులు ప్రజలకు చాలా ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్,మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టప్ప, తహసీల్దార్ లక్ష్మీ రాజయ్య, ఎంపిడిఓ రాం ప్రసాద రావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కల నెరవేర్చింది ఎమ్మెల్యే జారె



అశ్వరావుపేట, జులై 19 (వుదయం ప్రతినిధి): అశ్వారావుపేట నియోజకవర్గంలో అర్హులైన ప్రతిలబ్ధిదారునికి రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం పట్ల ఎంతగా కట్టుబడి ఉందో మళ్లీ ఒకసారి చాటిచెప్పింది ఇందులో భాగంగా ములకలపల్లి మండలంలోని రైతు వేదికలో నిర్వహించిన పంపిణీ కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యులు జారె ఆదినారాయణ నూతనంగా మంజూరైన కొత్త రేషన్ కార్డులను స్వయంగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో కాలంగా రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న అనేక మంది పేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరగడం సంతోషంగా ఉందన్నారు రాబోయే మూడు సంవత్సరాలలో మరిన్ని సంక్షేమ పథకాలు అందజేస్తామని పేర్కొన్నారు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని దీవించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే పులివర్తి నాని తల్లి లక్ష్మీ భారతమ్మ అంతిమ సంస్కారాలు పూర్తి.



తిరుపతి జిల్లా, చంద్రగిరి, పాకాలజూలై 19 (వుదయం ప్రతినిధి): శాసనసభ్యులు పులివర్తి నాని తల్లి పులివర్తి లక్ష్మీ భారతమ్మ అంతిమ సంస్కారాలు శనివారం రోజు వారి స్వగ్రామమైన పులివర్తివారిపల్లెలో సాంప్రదాయబద్ధంగా, అశ్రునయనాల మధ్య పూర్తయ్యాయి. పులివర్తి నాని కుటుంబ సభ్యులు అన్ని కార్యక్రమాలను పూర్తి చేశారు. ఈ అంతిమ సంస్కారాలకు నియోజకవర్గ స్థాయి నుంచే కాకుండా, ఉమ్మడి చిత్తూరు జిల్లా నలుమూలల నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ప్రముఖులు, గ్రామానికి వచ్చి లక్ష్మీభారతమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పులివర్తి నానిని పరామర్శించి, కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి... జడ్జి కె.భవ్య



కోదాడ టౌన్ జూలై 19(వుదయం) మహిళల రక్షణ కోసం ఉన్న చట్టాల గురించి మహిళలు అవగాహన కలిగి ఉండాలని కోదాడ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కె. భవ్య కోరారు. శనివారం కోదాడ కోర్టులో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడుతూ మహిళలు తమ హక్కుల కోసం, తమకు జరుగుతున్న అన్యాయాలపై చట్టాలను రక్షణగా ఉపయోగించుకొవాలన్నారు,మహిళలు గృహహింస కు గురైతే కోర్టులో కేసు వేసుకోవచ్చన్నారు,గృహహింస కేసులో మహిళలకు షెల్టర్,నష్టపరిహారం, భరణం,స్త్రీ ధనం తిరిగి ఇవ్వడం కోసం చట్టం పని చేస్తుందన్నారు. మొదటి అదనపు జడ్జి ఎం డీ. ఉమర్ మాట్లాడుతూ భారతీయ కుటుంబ వ్యవస్థ బలమైనదని,దాన్ని కాపాడుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. వివాహాలు ,కుటుంబం, సంసారాల్లో మూడవ వ్యక్తి ప్రమేయం వలన గొడవలు వస్తాయని,వాటి వలన కోర్టు వరకు రావాల్సి వస్తుందన్నారు. రెండవ అదనపు జడ్జి జకీయా సుల్తానా మాట్లాడుతూ గృహహింస చట్టంలో భాగంగా కుటుంబం నుండి వేరుగా వేరే ప్రాంతంలో నివసించే వారిపై కేసులు పెట్టడం తగదన్నారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయవాదులు యడ్లపల్లి వెంకటేశ్వరరావు,గట్ల నర్సింహారావు, మంద వెంకటేశ్వర్లు,సామ నవీన్ కుమార్, కె.శరత్ కుమార్, ఆవుల మల్లిఖార్జున్, పారాలీగల్ వాలంటీర్లు, మండల లీగల్ సర్వీస్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అయిజ వ్యక్తికి ప్యారిస్ లో అవార్డు


అలంపూర్ జూలై 19 (వుదయం ప్రతినిధి) అవార్డు అందుకున్న (ఐ బి ఎమ్ టి ఏ ) అయిజ బిల్డింగ్ మెటీరియల్ ట్రేడర్స్ అసోసియేషన్ కోశాధికారి కే .వెంకటరమణ ఆచారి ని జే ఎస్ డబ్ల్యూ పెయింట్ ఆధ్వర్యంలో జరిగిన అవార్డు ప్రధాన ఉత్సవంలో జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణానికి అత్యుత్తమ సేల్స్ కనబరిచినందుకు గాను,అయిజ(ఐ బి ఎమ్ టి ఏ) కోశాధికారి వి బి కే.వెంకటరమణ ఆచారి ప్యారిస్ లో అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భం గా వెంకటరమణ ఆచారి మాట్లాడుతూ నాకు అవార్డు రావడానికి కృషిచేసిన నా కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని తెలిపారు. మీ అందరి సపోర్టుతో మీకు మరిన్ని సేవలు అందిస్తానని భవిష్యత్తులో మీ అందరి సపోర్ట్ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు.




# బిజినెస్



## ఆహార ఉత్పత్తుల ఎగుమతుల్లో దూసుకెళ్తున్న భారత్.



వ్యవసాయ, ప్రాసెస్డ్ ఫుడ్ ఎగుమతుల్లో భారత్ గణనీయమైన వృద్ధిని కనబర్చింది. 2025 26 మొదటి త్రైమాసికంలో (ఏప్రిల్-జూన్) భారతదేశ వ్యవసాయ, ప్రాసెస్ చేసిన ఆహార ఉత్పత్తుల ఎగుమతులు సంవత్సరానికి 7 శాతానికి పైగా పెరిగి 5.96 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. బియ్యం, మాంసం, పండ్లు, కూరగాయల ఎగుమతులు దీనికి కారణమయ్యాయని ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ నివేదించింది. బాస్మతి, బాస్మతియేతర రకాలు రెండూ సహా బియ్యం ఎగుమతులు 3.5 శాతం పెరిగి 2.9 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. 2025 ఆర్థిక సంవత్సరంలో బియ్యం ఎగుమతులు రికార్డు స్థాయిలో 12.47 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఇది 2023-24తో పోల్చుకుంటే 20 శాతానికి పైగా పెరిగింది. ప్రపంచ బియ్యం మార్కెట్లో 40 శాతానికి పైగా వాటా కలిగి ఉన్న భారతదేశం, దశాబ్దానికి పైగా ప్రధాన బియ్యం ఎగుమతిదారుగా తన స్థానాన్ని నిలుపుకుంది. మాంసం, పాలు, పౌల్ట్రీ ఎగుమతులు 17 శాతం పెరిగి 1.18 బిలియన్ డాలర్లకు చేరుకోగా, పండ్లు, కూరగాయల ఎగుమతులు 13 శాతం పెరిగి 0.95 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం.. భారతీయ గేదె మాంసం నాణ్యత, పోషక విలువల కారణంగా ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరుగుతోందని అధికారులు గుర్తించారు. భారతదేశం ఇప్పుడు ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద గేదె మాంసం ఎగుమతిదారుగా ఉంది. వియత్నాం, మలేషియా, ఈజిప్ట్, ఇరాక్, సౌదీ అరేబియా, యుఎఇలలో కీలక మార్కెట్లు ఉన్నాయి. అగ్రికల్చర్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ ) బాస్కెట్ కింద ఎగుమతులు FY 25లో 25.14 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఇది FY 24 నుండి 12 శాతానికి పైగా పెరిగి మొత్తం వ్యవసాయ ఎగుమతుల్లో 51 శాతం వాటాను కలిగి ఉంది. మిగిలిన వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల్లో పొగాకు, కాఫీ, టీ ఉన్నాయి.



## పెరుగుతున్న బంగారం ధరలు..


పసిడి ధరలు నాన్‌స్టాప్‌గా దూసుకెళ్తున్నాయి.. ఇటీవలి కాలంలో ఆల్‌టైమ్ గరిష్టానికి చేరిన బంగారం, వెండి ధరలు.. స్వల్పంగా తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి.. గత వారం లక్ష రూపాయలను దాటేసిన బంగారం ప్రస్తుతం 99 వేలకు దిగి వచ్చింది. ఈ క్రమంలోనే మళ్లీ బంగారం ధర పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. వాస్తవానికి బంగారానికి ఎల్లప్పుడూ డిమాండే ఉంటుంది.. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులతో బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కోసారి పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతూ వస్తుంటాయి..తాజాగా.. బంగారం ధర పెరగగా.. వెండి ధర స్వల్పంగా తగ్గింది. జులై 19 2025 శనివారం ఉదయం 6 గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.99,390 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.91,110 గా ఉంది. శుక్రవారం ఉదయంతో పోల్చుకుంటే.. పది గ్రాముల బంగారంపై రూ.50 మేర ధర పెరిగింది. వెండి ధర రూ.100 తగ్గి రూ.1,13,800 లుగా ఉంది. అయితే, ప్రాంతాల వారిగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి..హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,390 ఉంటే.. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.91,110 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,23,800 గా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.99,390, 22 క్యారెట్ల ధర రూ.91,110 లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,23,800 లుగా ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,530, 22 క్యారెట్ల ధర రూ.91,260 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,13,800 లుగా ఉంది.ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,390, 22 క్యారెట్ల ధర రూ.91,110 ఉంది. వెండి ధర కిలో రూ.1,13,800 గా ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.99,390 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.91,110 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,23,800 లుగా ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.99,390, 22 క్యారెట్ల ధర రూ.91,110 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,13,800 లుగా ఉంది.గమనిక, బంగారం, వెండి ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

## మాతో పెట్టుకుంటే మటాషే




బ్రిక్స్ దేశాలపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి విరుచుకుపడ్డారు. అది ఓ చిన్న గ్రూప్ అంటూ విమర్శించారు. ఆ దేశాలు డాలర్‌కు చేటు తెచ్చే కార్యాచరణ మొదలు పెడితే తమ ప్రతాపం చూపిస్తామని ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. బిక్స్ కూటమిలో ఉన్న ఏ దైశమైనా 10 శాతం అదనపు సుంకాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రంప్ మరోసారి హెచ్చరించారు. క్రిప్టో కరెన్సీ చట్టబద్ధతకు సంబంధించిన 'జీనియస్' బిల్లుపై సంతకం చేసిన ట్రంప్.. అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు. "మాతో ఆటలు వద్దు. అమెరికా డాలర్‌కు గ్లోబల్ రిజర్వ్ హోదా ఉంది. దాన్ని ఎప్పటికీ కొనసాగించాల్సిన అవసరం ఉంది. డాలర్ విలువ తగ్గడాన్ని మేం ఎన్నటికీ అంగీకరించబోం. మా కరెన్సీ స్టేటస్ పడిపోతే.. దాన్ని మేం ఓటమిగానే భావిస్తాం" అని ట్రంప్ స్పష్టం చేశారు. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికాలతో కలిసి బ్రిక్స్ కూటమి ఏర్పడింది. ఆ తర్వాత అందులో ఇరాన్, ఇథియోపియా, ఈజిప్ట్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇండోనేసియా కూడా చేరాయి. ఈ పది దేశాలను కలిపి బ్రిక్స్ ప్లస్‌గా వ్యవహరిస్తున్నారు. ఇటీవల బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో ట్రంప్ ఏకపక్ష సుంకాల పెంపుపై ఈ దేశాలు ఆందోళన వ్యక్తంచేశాయి. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన అమెరికా అధ్యక్షుడు.. బ్రిక్స్ అనుసరిస్తున్న అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతిచ్చే దేశాలపై 10% అదనపు సుంకాలు విధిస్తామని హెచ్చరించారు. బ్రిక్స్ దేశాల పైనా టారిఫ్‌లు ఉంటాయని ప్రకటించారు. ప్రతీకార సుంకాలపై ప్రపంచదేశాల్లో వ్యతిరేకత వస్తున్నా తగ్గేదే లేదంటున్నా.. ట్రంప్ బ్రిక్స్ దేశాలపై కన్నెర్రచేశారు. అమెరికా విధానాలను వ్యతిరేకించే దేశాలపై 10శాతం అదనపు సుంకం తప్పదంటున్నారు. అయితే ట్రంప్ ఏకపక్ష టారిఫ్‌లను వ్యతిరేకించాయి బ్రిక్స్ దేశాలు. బ్రిక్స్ ప్రకటనపై భారత్ కూడా సంతకం చేసింది. రియో డిక్లరేషన్‌పై రియాక్షయిన ట్రంప్..బ్రిక్స్ దేశాలను వదిలేది లేదంటూ హెచ్చరికలు జారీ చేశారు. ట్రంప్ అధ్యక్షుడిగా గెలిచాక గ్లోబల్ ట్రేడ్ వార్ మొదలయ్యింది. ఏప్రిల్‌లో 10 శాతం బేస్ టారిఫ్ రేటుతో చాలా దేశాలకు అదనపు టారిఫ్‌లను ప్రకటించారు. కొన్ని దేశాలపై 50 శాతం వరకు సుంకాలు విధించారు. బ్రిక్స్ దేశాలు అమెరికా సుంకాలను తప్పుపట్టటంతో.. టారిఫ్‌ల విషయంలో ట్రంప్ పంతంమీదున్నారు.

## కీళ్ల వాపు, నొప్పిని తగ్గించే అద్భుత ఔషధం పతంజలి




కీళ్లలో వాపు, నొప్పిని ఆర్థ్రరైటిస్ అంటారు. శరీర రోగనిరోధక వ్యవస్థ ఎముకలు, కీళ్ల మృదులాస్థిని దెబ్బతీయడం ప్రారంభించినప్పుడు ఇది సంభవిస్తుంది. ప్రారంభంలో తేలికపాటి దృఢత్వం, వాపు ఉంటుంది, కానీ కాలక్రమేణా నొప్పి పెరుగుతుంది. ఈ వ్యాధి నడవడం, వంగడం, లేవడం, కూర్చోవడంలో ఇబ్బందిని కలిగిస్తుంది. ఈ వ్యాధిని ఆయుర్వేదం ద్వారా నియంత్రించవచ్చు. పతంజలి ఆర్థోగ్రిట్ అనేది ఆర్థరైటిస్, కీళ్ల నొప్పులను తగ్గించడానికి ప్రత్యేకంగా రూపొందించబడిన ఆయుర్వేద ఔషధం. పతంజలి పరిశోధనా సంస్థ పరిశోధనలో ఆర్థోగ్రిట్ ఆర్థరైటిస్, కీళ్ల నొప్పులలో ప్రభావవంతంగా ఉంటుందని తేలింది. ఆర్థోగ్రిట్ తీసుకోవడం వల్ల శరీరంలో మంట తగ్గుతుంది, కీళ్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఈ ఔషధం ఎముకలను బలపరుస్తుంది, మృదులాస్థిని పోషిస్తుంది, తద్వారా నొప్పి, దృఢత్వం నుండి ఉపశమనం పొందుతుంది. ఆర్థోగ్రిట్‌లో ఉండే సహజ పదార్థాలు శరీరంలోని విషాన్ని తగ్గించడం ద్వారా రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తాయి. దీని ప్రభావం నొప్పిని తగ్గించడంలోనే కాకుండా, కీళ్ల దృఢత్వాన్ని సడలించడంలో, ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. ఆయుర్వేదంగా దీని దుష్ప్రభావాలు చాలా తక్కువగా ఉంటాయి, దీర్ఘకాలిక ఉపయోగం కోసం ఇది సురక్షితమైనదిగా పరిగణించబడుతుంది.

ఆర్థోగ్రిట్ ఏ వ్యాధులలో ప్రభావవంతంగా ఉంటుంది?

ఆర్థోగ్రిట్ ఆర్థరైటిస్‌లోనే కాకుండా అనేక రకాల కీళ్ల నొప్పులు, ఎముక సంబంధిత సమస్యలలో కూడా ప్రభావవంతంగా ఉంటుంది. ఇది ముఖ్యంగా ఆస్టియో ఆర్థరైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్, గర్భాశయ, స్పాండిలైటిస్ వంటి సమస్యలలో ఉపశమనాన్ని అందిస్తుంది. పాత గాయాలు లేదా వృద్ధాప్యం కారణంగా ఎముకలలో బలహీనత, నొప్పిని అనుభవించే వారికి కూడా ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది క్రీడలు లేదా భారీ పని వల్ల కలిగే కీళ్ల ఒత్తిడి, వాపును కూడా తగ్గిస్తుంది. చాలా కాలంగా కీళ్ల సమస్యలతో బాధపడుతున్న, సురక్షితమైన చికిత్సను కోరుకునే వారికి ఆర్థోగ్రిట్ ఒక సహజ ఎంపిక.

ఔషధంలోని పదార్థాలు, వాటి ప్రయోజనాలుఅశ్వగంధ.. శరీర బలాన్ని పెంచుతుంది, వాపును తగ్గిస్తుంది.


సలై గుగ్గులు.. కీళ్ల నొప్పులు, వాపు నుండి ఉపశమనం కలిగిస్తుంది. షల్లాకి.. ఎముకలను బలపరుస్తుంది, మృదులాస్థి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

గిలోయ్.. శరీరం రోగనిరోధక శక్తిని పెంచడం ద్వారా కీళ్ల వాపును తగ్గిస్తుంది.

ఎండు అల్లం, పసుపు.. యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాల వల్ల నొప్పిని తగ్గిస్తుంది. సెలెరీ, మెంతులు.. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, శరీరంలో పేరుకుపోయిన విషాన్ని తొలగిస్తుంది. కుచ్లా, నాగకేసర్.. కీళ్ల దృఢత్వాన్ని తగ్గించి, ఎముకలను బలపరుస్తుంది. ఎలా ఉపయోగించాలి?

ఆర్థోగ్రిట్‌ను ఆయుర్వేదచార్యుడు లేదా వైద్యుడి సలహా మేరకు తీసుకోవాలి. సాధారణంగా ఈ ఔషధం మాత్రల రూపంలో వస్తుంది, రోజుకు రెండుసార్లు, ఉదయం, సాయంత్రం గోరువెచ్చని నీటితో తీసుకోవాలి. జీర్ణక్రియ సులభం కావడానికి భోజనం తర్వాత తీసుకోవాలి. తీవ్రమైన నొప్పి ఉన్నవారు వైద్యుడి సలహా మేరకు మోతాదును పెంచవచ్చు. దీని పూర్తి ప్రయోజనాలు ఎక్కువ కాలం పాటు క్రమం తప్పకుండా వాడితేనే ఫలితం ఉంటుంది. అలాగే మంచి ఆహారం, తేలికపాటి వ్యాయామంతో దీని ప్రభావం మరింత మెరుగ్గా ఉంటుంది. గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు లేదా ఏదైనా ఇతర తీవ్రమైన వ్యాధితో బాధపడుతున్న వ్యక్తులు దీనిని తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి. ఆయుర్వేదం ఏం చెబుతుంది? ఆయుర్వేదం ప్రకారం.. వాత దోషం పెరగడం వల్ల ఆర్థ్రరైటిస్, కీళ్ల నొప్పులు వస్తాయి. శరీరంలో వాత అసమతుల్యత ఉన్నప్పుడు, కీళ్ళు వాపు, దృఢత్వం, బాధాకరంగా మారుతాయి. ఆయుర్వేద గ్రంథాలు మూలికా మందులు వాతాన్ని సమతుల్యం చేయడం ద్వారా ఉపశమనం కలిగిస్తాయని చెబుతున్నాయి. ఆర్థోగ్రిట్‌లో ఉపయోగించే అశ్వగంధ, గిలోయ్, గుగ్గులు వంటి మూలికలు వాతాన్ని శాంతపరుస్తాయి, మంటను తగ్గిస్తాయి, ఎముకలను బలోపేతం చేస్తాయి. కీళ్ల ఆరోగ్యానికి సరైన ఆహారం, దినచర్య, నిర్విషీకరణ ప్రక్రియలు అవసరమని ఆయుర్వేదం కూడా నమ్ముతుంది. ఆర్థోగ్రిట్ ఈ సూత్రంపై నిర్మించబడింది, ఇది శరీరంలో సహజ సమతుల్యతను పునరుద్ధరించడం ద్వారా నొప్పి, దృఢత్వాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

## రూ.1 లక్ష పెడితే రూ.20 లక్షల లాభం.



ఈ రోజుల్లో డబ్బు సంపాదించేందుకు రకరకాల మార్గాలున్నాయి. తక్కువ ఇన్వెస్ట్‌మెంట్‌తో ఎక్కువ లాభాలు వచ్చే పథకాలు ఎన్నో ఉన్నాయి. స్కీమ్స్ మాత్రం కేవలం లక్షతోనే 20 లక్షల రూపాయల వరకు లాభాలు తెచ్చి పెట్టింది. ఇందు కోసం చాలా మంది ఇన్వెస్టర్లు లార్జ్ క్యాప్ మ్యూచవల్ ఫండ్స్ ఎంచుకుంటుంటారు. ఈ ఫండ్స్ తమ పెట్టుబడులను లార్జ్, స్థిరమైన వృద్ధి గల కంపెనీల్లో ఇన్వెస్ట్ చేస్తుంటాయి. పెద్ద కంపెనీలు మార్కెట్ అనిశ్చితులు, ఆర్థిక మాంద్యం వంటి పరిస్థితుల్లోనూ బలంగా నిలబడగలే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. మీరు లార్జ్ క్యాప్ ఫండ్స్ పథకాల్లో ఇన్వెస్ట్ చేస్తే మీ డబ్బులు బలమైన బ్యాలెన్స్ షీట్లు, బలమైన మేనేజ్‌మెంట్, స్థిరమైన నగదు నిర్వహణ ఉన్న కంపెనీల్లోకి వెళ్తాయి. గత 20 సంవత్సరాల్లో రెండు ఫండ్స్ హైరిటర్న్స్ అందించాయి. ఇన్వెస్టర్ల సంపదను 20 రెట్లు పెంచాయి. లక్ష రూపాయలు పెట్టిన వారికి రూ.20 లక్షలు అందించాయి. ఫండ్స్ ఇండియా, ఏస్ ఎంఫ్ రీసర్చ్ డేటా ప్రకారం.. గత 20 ఏళ్లలో దేశంలోనే కేవలం 2 ఫండ్స్ మాత్రమే ఇన్వెస్టర్ల సంపదను 20 రెట్లు పెంచాయి. అవే ఆదిత్య బిర్లా సన్ లైఫ్ లార్జ్ క్యాప్ ఫండ్, హెచ్‌డీఎఫ్‌సీ లార్జ్ క్యాప్ ఫండ్. ఈ రెండు ఫండ్స్ రూ.1 లక్షల పెట్టుబడిని 20 ఏళ్లలో రూ.20 లక్షలు చేశాయి. గత 20 ఏళ్లలో ఆదిత్య బిర్లా సన్ లైఫ్ లార్జ్ క్యాప్ ఫండ్ 21.1 రెట్లు రిటర్న్స్ అందించింది.

# ఏటీఎంలో డబ్బులు పోగొట్టుకున్న వ్యక్తికి రికవరీ చేసిన

**-గద్వాల పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్**



గద్వాల జూలై 19 (వుదయం ప్రతినిధి) గద్వాల పట్టణ కేంద్రంలోని రిజిస్టర్ ఆఫీస్ సమీపంలో ఉన్న ఎస్ బి ఐ ఏటీఎంలో బీహార్ కు చెందిన వ్యక్తి వినోద్ ఖాని ఏటీఎం మిషన్లో 8వేల జమ చేసి వెళ్లాడు. కానీ ఏటీఎం మిషన్ లో వేసిన అమౌంట్ రిటర్న్ వచ్చిన సంగతి చూసుకోలేదు. బీహార్ కు చెందిన వ్యక్తి ఆ డబ్బులు అతను ఖాతాలో పడకపోవడంతో వెంటనే పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయడం జరిగింది. స్పందించిన గద్వాల పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్ ఏటీఎం సీసీ కెమెరా, గద్వాల పట్టణ కేంద్రాలలో అమర్చినటువంటి ఏటీఎం ముందు ఉన్న సీసీ కెమెరాల ద్వారా అసలు విషయాన్ని కనుగొన్నాడు. బీహార్ కు చెందిన వ్యక్తి 8 వేలు డబ్బులు ఏటీఎం మిషన్ లో వేసి వెళ్ళాడు. కానీ అవి ఏటీఎం మిషన్ లో జమ కాకపోవడం, వెనకాల ఉన్న వ్యక్తి అట్టి డబ్బులు తీసుకెళ్లడం ఇదంతా సీసీ కెమెరాల ద్వారా పరిశీలించిన పట్టణ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ గంట వ్యవధిలో డబ్బులు తీసుకున్న వ్యక్తి నుంచి 8వేల రూపాయలను బీహార్ కు చెందిన వ్యక్తి వినోద్ ఖానీ కు ఎస్సై అందించడం జరిగింది. పోగొట్టుకున్న డబ్బును అందించినందుకు పట్టణ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు. అంతేకాకుండా సమస్య తెలిసిన వెంటనే ప్రత్యేకంగా చొరవ తీసుకొని ఏటీఎం సీసీ కెమెరా, ఏటీఎం ముందు ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించి డబ్బులు తీసుకున్న వ్యక్తి నుంచి రికవరీ చేసినందుకు పట్టణ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ కు పలువురు అభినందనలు తెలియజేశారు.

# పిడుగుపాటుకు యువరైతు మృతి.

**-గ్రామంలో విషాధచాయలు**



చంద్రుగొండ, జులై 19( వుదయం ప్రతినిధి ): పిడుగుపడి యువరైతు మృతి చెందిన సంఘటన శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి చంద్రుగొండ మండలం, వెంకటియాతండ గ్రామానికి చెందిన యువరైతు బానోత్ రవి(38) తనకు గల పత్తి చేసులో అరకతో పైపాటు చేస్తుండగా, సాయంత్రం వేళలతో ఉరుములులో కూడిన వర్షం ప్రారంభమైంది. ఈ క్రమంలో పంట చేనులో ఉన్న రైతు బానోత్ రవిపై అకస్మాత్తుగా పిడుగుపడి స్పృహతప్పి పడిపోయాడు. వెంటనే తోటి రైతులు, గ్రామస్తులు కలిసి చంద్రుగొండలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతడు మృతి చెందిన్నట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య కవిత, ఇద్దరు పిల్లలు కలరు. వ్యవసాయ పనుల్లో నిమగ్నమైనా రైతు పిడుగుపాటుతో మృతి చెందటం పట్ల ఆ గ్రామంలో విషాధచాయలు అలముకున్నాయి. పిడుగు పాటుతో మృతి చెందిన రైతు కుటుంబాన్ని అన్ని విధలా ఆదుకోవాలని గ్రామస్తులు, తోటి రైతులు ప్రభుత్వాన్ని కోరుచున్నారు.

# భూభారతి ని తక్షణమే అమల్లోకి తీసుకురావాలి పేదల గుడిసెలకు పట్టాలివ్వాలి

**-నర్సంపేట ఎం సి పి ఐ ( యు) డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి డిమాండ్.**



నర్సంపేట వుదయం ప్రతినిధి జులై 19 నర్సంపేట పట్టణం లో ధరణి స్థానంలో తీసుకొచ్చిన భూభారతి ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎం సిపిఐ (యు) డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఆధ్వర్యంలో ఆర్డీవో ద్వారా జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొత్తకొండ రాజమౌళి, మరియు రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ భూ భారతి అమలు చేయకపోవడం మూలంగా రైతుల భూముల సమస్యలు తీవ్రతరం అయ్యాయని భూభారతి అమలుకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. గత 15 ఏళ్లుగా నర్సంపేట పట్టణంలో 111 లో సర్వే నెంబర్ లో పేదలు వేసుకున్న గుడిసెలకు ఇప్పటివరకు పట్టాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ వాసుల కనీస మౌలిక సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని, అంతర్గత రోడ్లు , డ్రైనేజీ , మంచినీటి సౌకర్యం వెంటనే కల్పించాలని వారు కోరారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న క్రమంలో కాలనీలో హెల్త్ క్యాంపులను తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు .వినతి పత్రం అందజేసిన వారిలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న, మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి వంగల రాగసుధ , రైతు సంఘం రాష్ట్ర నాయకులు నాగేల్లి కొమురయ్య ,, ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు ఎండి మా షూక్ పాల్గొన్నారు.

# ఘనంగా షైన్ పాఠశాలలో బోనాల పండుగ ఉత్సవాలు



హనుమకొండ, జూలై 19(వుదయం జిల్లా ప్రతినిధి) : షైన్ ఉన్నత పాఠశాల రాంనగర్ ఎలైట్ క్యాంపస్ లో బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బోనాల పండుగ విశిష్టత విద్యార్థులు వివరించారు ఈ వేడుకలకు షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల ముత్యాలను పోతురాజుల విన్యాసాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో షైన్ విద్యాసంస్థల డైరెక్టర్ మూగల రమ ప్రిన్సిపాల్ ప్రగతి రెడ్డి ఉపాధ్యాయ బృందం విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరై బోనాలకు ఉన్న విశిష్టతను తెలుపుతు విద్యార్థులకు వివరించారు.

# కోరుట్ల పబ్లిక్ స్కూల్లో ఆషాడ మాసం బోనాల పండుగ.



కోరుట్ల జూలై 19 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పబ్లిక్ స్కూల్ లో తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక అయిన బోనాల పండుగ వేడుకను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఇట్టి వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అమ్మాయిలు సాంస్కృతిక దుస్తులు ధరించి బోనాలను ఎత్తుకొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు పోతరాజులు పెద్దపులి వేషాలలో సందడి చేశారు పోచమ్మ తల్లికి విద్యార్థులు బోనాలను సమర్పించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు తెలంగాణ జానపద సాంస్కృతిని తెలిపారా ఈ వేడుకలు ఎంతో ఉత్సాహంగా కొనసాగాయి విద్యార్థుల మనసులో సాంస్కృతి సాంప్రదాయ విలువలను పెంపొందించేలా కోరుట్ల పబ్లిక్ స్కూల్ పాఠశాల ఎప్పుడు ముందుంటుందని పాఠశాల కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ తెలిపారు

# పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలి. పీ డి ఎస్ యు.

**-ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలి.**




జూలై 19 (వుదయం ప్రతినిధి) తిరుమలాయపాలెం మండలం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ఖమ్మం ఉమెన్స్ కాలేజీ నుండి కాల్వ ఒడ్డు వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మస్తాన్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్. , స్కాలర్షిప్స్ విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తూ ఉద్యమిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ లేక విద్యార్థులు అరిగోస పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం జాప్యం చేయకుండా వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా మన ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నా విద్యార్థులకు ఒరిగింది శూన్యమన్నారు. సాక్షాత్తు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి జిల్లాకు సంబంధించిన వారు ఉన్నా విద్యార్థులకు చిల్లి గవ్వ కూడా ఇవ్వలేదన్నారు. ఆంధ్ర ప్రాంత నాయకుడి విగ్రహాలకు, అందాల పోటీలకు , తమ పార్టీ ప్రజా ప్రతినిధుల కాంట్రాక్టర్లకు వేల కోట్ల రూపాయలు ఇస్తూ విద్యార్థులను పట్టించుకోకపోవడం విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న బాధ్యత తెలియజేసిందన్నారు. టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ లేక విద్యారంగం నాశనం అవుతుందన్నారు. పేద విద్యార్థులకు చదువులు చెప్పేవారు కరువయ్యారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాంట్రాక్ట్., గెస్ట్ లెక్చరర్లను కొనసాగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలన్నారు హాస్టల్స్ మరియు గురుకులాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలి కానీ ఈ జిల్లాలో ఉప ముఖ్యమంత్రి ఉండి విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా ఉండటం సిగ్గు సేటు ఇకనైనా ఆర్థిక మంత్రి తక్షణమే స్పందించి విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమస్యను పరిష్కరించని యెడల పి డి ఎస్ యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో. గాంధీ అజయ్ , శ్రీకాంత్., శ్రీలత , అశ్విని పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలకి ఎంపికైన విద్యార్థినికి అభినందనలు



జయశంకర్ భూపాలపల్లి జులై 19(వుదయం ప్రతినిధి) రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలకి ఎంపికైన విద్యార్థినికి పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థిని కోల శాన్వి రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ స్కూల్ కి ఎంపిక కావడంతో శనివారం పాఠశాల ఆవరణలో కోల శాన్వి ని పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సాలలతో సన్మానించి అభినందించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థిని విద్యార్థులు క్రీడలపై ఆసక్తి చూపే విధంగా కార్యచరణ చేపడుతుందని దానిలో భాగంగానే పాఠశాలలలో విద్యార్థిని విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామ్, రాజేందర్, లక్ష్మి, శ్రీధర్, నస్రీన్, పాల్గొన్నారు.

# ఘనంగా గ్రీన్ డే సెలబ్రేషన్స్




లక్షెట్టిపేట, జులై 19 (వుదయం ప్రతినిధి): మున్సిపాలిటీ పరిధిలోని పలు పాఠశాలలలో శనివారం గ్రీన్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల వేషధారణలు అలరించాయి. రాఘవేంద్ర కృష్ణవేణి స్కూల్లో చిన్నారి రైతు వేషధారణ అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆర్కె స్కూల్ అడ్మినిస్ట్రేటర్ శిల్ప మాట్లాడుతూ... కొన్ని సంస్కృతులలో పచ్చ రంగు ఆరోగ్యం శ్రేయస్సులతో ముడిపడి ఉంటుందని అన్నారు.పచ్చ రంగు సాధారణంగా ప్రకృతి, వృక్ష సంపద పెరుగుదలను సూచిస్తుందన్నారు. ప్రకృతిలో పచ్చదనమే అన్నింటికీ మూలం అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యూ గీతాంజలి ఉన్నత పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు



అలంపూర్ జూలై 19 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ పరిధిలో న్యూ గీతాంజలి ఉన్నత పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు జరుపుకున్నారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి,బోనం కుండలను నెత్తిన పెట్టుకొని పురవీధుల్లో ఊరేగింపుగా తిరిగారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వెంకటేష్ మాట్లాడుతూ బోనం అంటే తెలుగులో భోజనం అని అర్థం. ఇది మాతృదేవికి సమర్పించే నైవేద్యం, ఈ పండుగలో, స్త్రీలు కొత్త కుండలో వండిన అన్నం, బెల్లం, పాలు, పెరుగు వంటి వాటిని కలిపి అమ్మవారికి సమర్పిస్తారు. బోనాలు పండుగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక,ఇది భక్తి, నమ్మకం, ఐక్యతను తెలియజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయుల బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

# గాంధీనగర్ లో కార్డెన్ సెర్చ్



జన్నారం, జూలై 19(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని పోనకల్ గ్రామపంచాయతీ పరిధిలోని గాంధీనగర్ లో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు శనివారం రోజున ఉదయం గాంధీనగర్ వీధిలో ఎక్సైజ్ శాఖ,అటవీ శాఖ లతో కలిసి పోలీసులు కార్టెన్ సెర్చ్ చేశారు. ఈ సందర్భంగా లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,శాంతిభద్రతలకు ఇబ్బంది కలిగించద్దని, సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు.సరైన ధ్రువపత్రాలు, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను పోలీస్ స్టేషన్ తీసుకెళ్లారు.అలాగే ఐదు లీటర్ల గుడుంబా ను స్వాధీనం చేసుకొని 100 లీటర్ల గుడుంబా వాష్ నీ ధ్వంసం చేసి ఆ వ్యక్తులపైన కేసు నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో సిఐ రమణమూర్తి, జన్నారం, దండేపల్లి ఎస్సైలు గొల్లపల్లి అనూష, తహసీనుద్దీన్,లక్షెట్టిపేట్ రెండో ఎస్ ఐ రామన్న ఎక్సైజ్ ఎస్సై గొల్లపెల్లి మౌనిక, అటవీ సిబ్బంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# హరిప్రియను సన్మానించిన కురుమలు

అన్నపురెడ్డిపల్లి జూలై 19 :(వుదయం ప్రతినిధి ) మండల పరిధిలోని రాజపురం గ్రామానికి చెందిన కంచు హరిప్రియ ఇటీవల విడుదల అయిన నీట్ ఫలితాల్లో 444 మార్కులుతో రాష్ట్ర స్థాయిలో 2334 ర్యాంకు సాధించడంతో ఆమె తల్లితండ్రులు వెంకటేశ్వరావు,వెంకటకుమారి సమక్షంలో వారి నివాస గృహం నందు కురుమ సంఘం జిల్లా నాయకులు భారత రాంబాబు ఆధ్వర్యంలో హరిప్రియ ను శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ హరిప్రియ మట్టిలో మాణిక్యం అని చదువులు కోసం ఎంతో కొంత ఆర్థికంగా ఆదుకునేందుకు రాష్ట్ర కురుమ సంఘ నాయుకులుతో చర్చించి హరిప్రియ చదువుకు కోసం ఆర్థికంగా ఆదుకుంటాము అని హామి ఇచ్చారు.ఈ సందర్భంగా హరిప్రియ,వారి తల్లితండ్రులు కురుమ సంఘం నాయుకులుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు చిన్నం రామకృష్ణ,చెగూరి వేణు,కంచు రామకృష్ణ,వెంకటేశ్వరావు,వెంకట కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు...

# మంత్రుల పర్యటనకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



జయశంకర్ భూపాలపల్లి జులై 19(వుదయం ప్రతినిధి) ఈ నెల 21వ తేదీ సోమవారం రాష్ట్ర మంత్రుల పర్యటన సందర్భంగా జిల్లాలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు జరగనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.ఘోరి కొత్తపల్లిలో కొత్తగా నిర్మించిన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం, గణపురంలో పోలీస్ సర్కిల్ కార్యాలయం, చెల్పూర్ బస్ స్టాండ్, గ్రంథాలయ భవనం, టాస్క్ ఆధ్వర్యంలో యూత్ శిక్షణా కేంద్రం ప్రారంభోత్సవాలు జరగనున్నాయని సంబంధిత శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే, లబ్ధిదారులకు ఇందిరమ్మ రెండు పడకగదుల ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.ప్రతి కార్యక్రమం సజావుగా జరిగేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. మంత్రుల పర్యటన విజయవంతం చేయడానికి అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మీ, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల జాతరకు సర్వంసిద్ధం

**-ఆలయ అభివృద్ధి ప్రధాత మారగాని శ్రీనివాసరావు**



అన్నపురెడ్డిపల్లి జూలై 19 : (వుదయం ప్రతినిధి ) భద్రాద్రికొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో కొలువైన అతి మహిమగల శ్రీ అంకమ్మ తల్లి దేవాలయం లో బోనాల జాతరకు ఏర్పాట్లు సర్వంసిద్ధం చేసినట్లు ఆలయ అభివృద్ధి ప్రధాత మారగాని శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రంలో ఆషాడ మాసంలో జరుపుకునే ముఖ్యమైన పండుగ .బోనాల పండుగ సందర్భంగా విద్యార్థులు,మహిళలు ఇళ్లలో బోనం తయారుచేసి నైవేద్యాన్ని తలపై పెట్టుకుని ఊరేగింపుగా అంకమ్మ తల్లి దేవాలయాలకు వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించాలి అని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రతి ఏటా ఘనంగా సాంప్రదాయ నృత్యాలు చేస్తూ ఆషాడ మాసం బోనాల ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని సాంప్రదాయ బోనాలతో అమ్మవారి శోభాయాత్రను ఘనంగా నిర్వహించడం జరిగిందని. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల్లో అత్యంత ప్రముఖమైన పండుగలో బోనాలు ఎండంగ విశిష్టమైందని అన్నారు. గ్రామ దేవతలను పూజిస్తూ రైతులు సామాన్య ప్రజలు అందరూ కూడా లోక కళ్యాణం కోసం బోనాలను అమ్మవారికి సమర్పించి గ్రామం సమృద్ధిగా ఉండాలని గ్రామ సౌఖ్యము పంటలు విరివిగా పండడానికి పెరగడానికి అమ్మవారిని వేడుకుంటారని తెలిపారు. . సంస్కృతులు సాంప్రదాయాల విలువలు తెలపడం ఈ బోనాలపండుగ ఎంతో ఆవశ్యకమని తెలంగాణ జీవన విధానంలో బోనాలు పండుగ ఒక భాగమని ఆయన అన్నారు.ఆలయ కమిటీసభ్యులు పాల్గొన్నారు.

# చక్కని ఆరోగ్యం

## చర్మ సంరక్షణ కోసం పుచ్చకాయ..!



వేసవిలో పుచ్చకాయ తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఇందులో అధిక నీటి శాతం ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడానికి పని చేస్తుంది. ఇది మొటిమలు వంటి చర్మ సంబంధిత సమస్యలను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది చర్మానికి ఎలా ఉపయోగపడుతుందో తెలుసుకుందాం.

1. చర్మ సంరక్షణ కోసం పుచ్చకాయ రసాన్ని వాడండి పుచ్చకాయ తాజా ముక్కలను గ్రైండర్‌లో వేసి జల్లెడ పట్టి గుజ్జు తీయండి. పుచ్చకాయ రసం తీసుకొని దూది సహాయంతో ముఖం, మెడపై రాయండి. 20-30 నిమిషాలు ఆరిన తరువాత సాదా నీటితో కడగాలి. ప్రతిరోజూ చేయవచ్చు. వేసవిలో చర్మ సంరక్షణ కోసం పుచ్చకాయను ఉపయోగించడానికి ఇది గొప్ప మార్గం. పుచ్చకాయ రసం చర్మాన్ని హైడ్రేట్ చేయడానికి సహాయపడుతుంది. ఇది కళ్ళ కింద ఉన్న నల్లటి వలయాలను తొలగిస్తుంది. కళ్ళ చుట్టూ పుచ్చకాయ రసం పూయడం వల్ల అలసిపోయిన కళ్ళకు ఉపశమనం లభిస్తుంది.

2. కలబంద జెల్, పుచ్చకాయ ఒక కప్పు తాజా పుచ్చకాయ క్యూబ్స్ తీసుకొని గ్రైండర్‌లో వేసి గుజ్జు రసం తీయండి. పుచ్చకాయ రసం, కలబంద జెల్ సమాన మొత్తంలో కలపండి. ముఖం, మెడ అంతా అప్లై చేసి మంచినీటితో కడగడానికి ముందు 30 నిమిషాలు ఆరనివ్వండి. వారానికి రెండుసార్లు చేయవచ్చు. పుచ్చకాయను ఉపయోగించడం వల్ల చర్మం తాజాగా ఉంటుంది.

3. పుచ్చకాయ, తేనె టాన్ తొలగించడానికి ఇది గొప్ప సహజ నివారణ. ఒక గిన్నెలో 2 టీస్పూన్ల పుచ్చకాయ గుజ్జు తీసుకొని దానికి 2 టీస్పూన్ల ముడి తేనె కలపండి. ఇప్పుడు ఫేస్ మాస్క్ ను సిద్ధం చేయండి. ముఖంతో పాటు మెడ మొత్తం రాయండి. 15-20 నిమిషాలు అలాగే ఉంచండి. తరువాత మంచినీటితో కడగాలి. వారానికి రెండుసార్లు ఇలా చేయవచ్చు.

4. పుచ్చకాయ, అవోకాడో ఒక గిన్నెలో రెండు టేబుల్ స్పూన్ల తాజా పుచ్చకాయ గుజ్జు తీసుకోండి. ఒక అవోకాడోను సగానికి కట్ చేసి, విత్తనాలు తీసివేసి ఒక గిన్నెలో వేయండి. ఈ మిశ్రమాన్ని మెత్తగా చేసి పుచ్చకాయ గుజ్జుతో కలపాలి. ముఖంతో పాటు మెడ మొత్తం అప్లై చేసి కొన్ని నిమిషాలు వేళ్ళతో మెత్తగా మసాజ్ చేయాలి. వారానికి రెండుసార్లు చేయండి. ఇది గొప్ప యాంటీ ఏజింగ్ ట్రీట్మెంట్.

## వృద్ధాప్య ఛాయలను తగ్గించే బొప్పాయి ఫేస్ ప్యాక్..



వయసు పెరుగుతున్నకొద్దీ చర్మం దాని ప్రకాశాన్ని కోల్పోతుంది. కొన్ని కొన్నిసార్లు చాలా నీరసంగా తయారై ఉన్నదాని కంటే ఎక్కువ వయసు ఉన్నవారిగా అనిపిస్తుంది. అలాంటప్పుడు చర్మ సంరక్షణలో జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. దానికి ఫేస్ ప్యాక్స్ చాలా బాగా పనిచేస్తాయి. ఇంట్లో ఉండి తయారు చేసుకోగలిగే ఫేస్ ప్యాక్స్ వాడడం ఉత్తమం. అందులో బొప్పాయి ఫేస్ ప్యాక్ మీకు బాగా పనిచేస్తుంది. చర్మానికి సహజమైన మెరుపుని తీసుకురావడంలో, ఇంకా వృద్ధాప్య ఛాయలను తగ్గించడంలో బొప్పాయి బాగా ఉపయోగపడుతుంది. పండిన బొప్పాయిని తీసుకుని ముక్కలుగా కోసుకోవాలి. ఆ తర్వాత గ్రైండర్ లో వేసుకుని బాగా చిక్కటి పదార్థం అయ్యేలాగా చేయండి. అపుడు ఆ చిక్కటి మిశ్రమాన్ని ముఖభాగం మీద, మెడభాగాల మీద వర్తించాలి. 15నిమిషాలు అలాగే ఉంచి, ఆ తర్వాత సబ్బుతో శుభ్రంగా కడగండి. ఇలా వారానికి 2-3సార్లు చేస్తే సరిపోతుంది. దీనివల్ల చర్మం సహజంగా మెరిసే గుణాన్ని సంతరించుకుంటుంది. బొప్పాయి పండుని కోసి 4-5ముక్కలను పక్కన పెట్టుకోండి. ఆ తర్వాత 2-3చెంచాల తేనె సిద్ధం చేసుకోండి. బొప్పాయి ముక్కలను గ్రైండర్ లో వేసుకుని పేస్టులాగా తయారయ్యాక దానికి తేనె కలుపుకుని, ముఖం, మెడభాగాల మీద వర్తించాలి. 20నిమిషాల తర్వాత సబ్బుతో శుభ్రంగా కడిగితే సరిపోతుంది. ప్రతి రెండు రోజులకు ఒకసారి ఉపయోగించవచ్చు. దీనివల్ల చర్మంపై ముడుతలు, గీతలు తగ్గి యవ్వనంగా కనిపిస్తారు. ఒక్కసారి ప్రయత్నించి చూడండి.

## మరకల్ని వదలగొట్టొచ్చు



శీతల పానీయాలు మొండి మరకల్ని వదలగొట్టడంలో బాగా పనిచేస్తాయి. వంటింట్లో మాడిన వంటసామాన్లు త్వరగా శుభ్రం కావు. అలాంటి పాత్రలో అర కప్పు కోలా వేసి ఓ పదినిమిషాల తర్వాత కడిగితే పాత్రకి పట్టుకున్న మాడు వెంటనే వదిలిపోతుంది. అలాగే స్టీలు సామాన్లపై పేరుకుపోయిన తుప్పు మరకల్ని కూడా కోలా ఇట్టే తొలగిస్తుంది. ఎక్కడైతే తుప్పు మరకలు ఉంటాయో... అక్కడ ఐదారు చుక్కల కోలా పోసి ఓ పావుగంట తర్వాత స్పాంజ్‌తో గట్టిగా తుడిస్తే వెంటనే తుప్పు మరకలు పోతాయి. బాత్‌రూమ్‌లలో వాడే టబ్బులు సున్నం మరకలతో ఉంటాయి. అలాంటి మరకల్ని కూడా కోలా ఇట్టే పోగొడుతుంది. టబ్బులపై కోలా నీళ్లు చల్లి పదినిమిషాల తర్వాత బ్రష్‌తో రుద్దితే కొత్త టబ్బుల్లా తయారవుతాయి. సన్నటి దుమ్ము పట్టిన గాజు అద్దాలను కూడా కోలాతో శుభ్రం చేసుకోవచ్చు. ఒక మగ్గులో ఒక కప్పు కోలా, రెండు కప్పుల నీళు పోసి అందులో బట్టని ముంచి గట్టిగా పిండి ఆ బట్టతో అద్దాలను తుడిస్తే తళతళలాడుతాయి. బట్టలపై ఉండే మరకలు మరింత ఇబ్బంది పెడుతుంటాయి. ముఖ్యంగా నూనె మరకలు. కొన్నిసార్లు రక్తపు మరకలు కూడా పోవు. ఈ రెంటికీ కోలా మంచి డిటర్జెంట్‌గా ఉపయోగపడుతుంది. బట్టల్ని నానబెట్టేముందు డిటర్జెంట్ నీళ్లలో రెండు కప్పుల కోలా కూడా పోయాలి. లేదంటే వాషింగ్ మిషన్‌లో వేసినా పరవాలేదు. నూనె, రక్తపు మరకలు త్వరగా వదిలిపోతాయి. కేవలం తాగడం కోసమే అనుకునే కోకో కోలా వల్ల ఇన్ని ప్రయోజనాలు ఉన్నాయి.

## యువతకు మంచి కిక్కిచ్చే ఫ్రూట్..



స్ట్రాబెర్రీస్‌లో చర్మ సంరక్షణకు ఉపయోగపడే చాలా పోషకాలు ఉంటాయి. అందుకే వీటిని మీ డైట్‌లో చేర్చుకుంటే మంచిది. ఇది కాకుండా ఫేస్‌మాస్క్‌లు, స్క్రబ్‌లు, ఫేషియల్స్ చేసుకోవడానికి కూడా ఉపయోగపడుతాయి. స్ట్రాబెర్రీలు తినడానికి రుచికరమైనవే కాకుండా వీటిని క్రమం తప్పకుండా ఉపయోగిస్తే చర్మం మెరుస్తూ ఉంటుంది. అయితే ఎలా ఉపయోగించాలో కొన్ని పద్దతులను తెలుసుకుందాం.

1. చర్మం ప్రకాశవంతం చేయడానికి పనిచేస్తుంది

స్ట్రాబెర్రీ రసం చర్మం రంగును మార్చడానికి ఉపయోగిస్తారు. ముఖంపై మొటిమలు, మచ్చలను తొలగిస్తుంది. దీని కోసం మీరు ఒక గిన్నెలో మూడు నాలుగు స్ట్రాబెర్రీలను వేసి రసాన్ని తీయాలి. దీనిని ముఖం మొత్తం అప్లై చేయాలి. సుమారు 20 నిమిషాలు ఉంచి ఆరిన తర్వాత చల్లటి నీటితో కడగాలి. మంచి ఫలితాలను పొందడానికి వారానికి మూడుసార్లు చేయాలి.

2. మొటిమలను వదిలిస్తుంది..

స్ట్రాబెర్రీస్‌లో ప్రక్షాళన లక్షణాలు ఉంటాయి. ఇవి చర్మంపై డెడ్ సెల్స్‌ని తొలగిస్తాయి. చర్మాన్ని శుభ్రపరుస్తుంది. మీరు స్ట్రాబెర్రీలను కలిగి ఉన్న ఫేస్ వాష్‌ను ఉపయోగించవచ్చు.

3. టోనర్

100 గ్రాముల రోజ్ వాటర్‌కు 2 టీస్పూన్ల స్ట్రాబెర్రీ జ్యూస్ కలపండి. రాత్రి పడుకునే ముందు దూది సాయంతో ముఖంపై అప్లై చేయండి. మీరు ఈ మిశ్రమాన్ని 15 రోజులు ఫ్రిజ్‌లో ఉంచవచ్చు. మెరిసే చర్మం పొందడానికి రోజూ వాడండి.

4. మెరిసే చర్మం కోసం స్ట్రాబెర్రీ స్క్రబ్ మీరు 5 నుంచి 6 స్ట్రాబెర్రీలను మెత్తగా కలపాలి. దానికి 2 టీస్పూన్ల తేనె కలపాలి. స్ట్రాబెర్రీ విత్తనాలు కూడా ఈ పేస్ట్‌లో ఉండాలి. అందులో కొన్ని చుక్కల వేడినీరు వేయాలి. ఈ మిశ్రమాన్ని మీ ముఖానికి అప్లై చేసి సుమారు 10 నిమిషాలు అలాగే ఉంచి మసాజ్ చేయండి. మీరు ఈ రెమెడీని వారానికి 3 రోజులు ప్రయోగిస్తే కొన్ని వారాల్లో మీకు మెరిసే చర్మం సొంతమవుతుంది.

5. కంటి చూపునకు..

కంటి ఆరోగ్యానికి స్ట్రాబెర్రీ ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్ కంటి శుక్లాలను నివారించడంతో, అంధత్వాన్ని దూరం చేయడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తుంది. అంతేకాకుండా ఇందులో ఉండే విటమిన్ సి.. ఫ్రీరాడికల్స్ నుంచి కళ్లను కాపాడుతుంది.

6. నోటి సమస్యలను..

క్రమం తప్పుకుండా స్ట్రాబెర్రీని ఆహారంలో భాగం చేసుకుంటే నోటి సమస్యలను చెక్ పెట్టవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. ముఖ్యంగా నోటి క్యాన్సర్‌ను దూరం చేయవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అంతేకాకుండా నోటి దుర్వాసనతో పాటు దంత సమస్యలను కూడా నివారించవచ్చు.

## బరువు తగ్గొచ్చు



నలభై ఏండ్లు దాటిన వాళ్ళు బరువు తగ్గడం చాలా కష్టం. అయితే కొన్ని పద్ధతులు అనుసరించడం వల్ల కచ్చితంగా బరువు తగ్గొచ్చు అంటున్నారు నిపుణులు. మన జీవన విధానం, చేసే పనులు వలన బరువు తగ్గే అవకాశం ఉంది. అవేంటో చూద్దాం...మీరు తినేటప్పుడు సగం ప్లేట్ నిండా సలాడ్, కూరగాయల్ని వేసుకుని తినండి. అదే విధంగా మాంసం, గింజలు కూడా చాలా ముఖ్యం. పండ్లు, కూరగాయలు డైట్‌లో ఎక్కువగా తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి చాలా మేలు కలుగుతుంది. పండ్లు కూరగాయల్లో విటమిన్స్, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల జీర్ణం అభివృద్ధి అవుతుంది. దీని కారణంగా బరువు తగ్గొచ్చు. అలానే అతిగా ఆహారం తీసుకోవద్దు.

మంచి ఆహారం తీసుకోవడంతో పాటు మధ్యలో ఏ మీల్స్ కూడా స్కిప్ చేయకుండా ఉండడం చాలా ముఖ్యం. రోజు మీరు గ్యాప్ ఇచ్చి భోజనం తినడం వల్ల క్యాలరీలు త్వరగా కరిగిపోతాయి అలానే స్నాక్స్ లాంటివి తినడానికి ఉండే టెంప్టేషన్ కూడా పోతుంది. మీల్స్‌ని స్కిప్ చేయడం వల్ల పోషక పదార్థాలని మిస్ అయిపోతూ ఉంటారు. దీని వల్ల ఆరోగ్యంగా మీరు ఉండలేరు. ప్రతి రోజూ అల్పాహారం తీసుకోవడం కూడా చాలా ముఖ్యం అని నిపుణులు అంటున్నారు.మనకి మంచి ఆహారం ఎలా అవసరమో నీళ్లు కూడా అంతే అవసరం. తప్పకుండా ప్రతి రోజూ ఎక్కువ నీళ్లు తాగుతూ ఉండండి. బరువు తగ్గడానికి నీళ్లు కూడా ప్రధాన పాత్ర పోషిస్తాయి. హైడ్రేట్‌గా ఉండటం చాలా మంచిది. నీళ్లు తాగడం వల్ల శరీరంలో ఉండే చెడు మలినాలు తొలగిపోతాయి. సమయానుసారం నీళ్లు తాగడం వల్ల ఆకలి కూడా ఉండదు. ప్రతి రోజు కనీసం రెండు నుంచి మూడు లీటర్లు నీళ్లు తాగడం మంచిది. అన్నం తినే ముందు నీళ్లు తాగడం వల్ల కడుపు నిండుగా ఉంటుంది దానితో మీరు తక్కువ ఆకలి కలిగేలా చేస్తుంది.యాక్టివ్‌గా ఉండండి.రెగ్యులర్‌గా వ్యాయామం చేయడం కూడా చాలా మంచిది. ఎక్స్ట్రా కొవ్వును తగ్గించడంలో ఇది బాగా ఉపయోగపడుతుంది. అదే విధంగా మీరు బరువు కూడా తగ్గవచ్చు. హార్ట్ రేట్‌ని కూడా ఇది పెంచుతుంది. అదే విధంగా కొవ్వుని కరిగిస్తుంది. కావాలంటే మీరు జుంబా డాన్స్ లాంటివి ప్రయత్నం చేయవచ్చు.రోజూ కనీసం 30 నుండి 45 నిమిషాల పాటు వ్యాయామం చేయడం మంచిది. ఒకవేళ కనుక ఏమైనా గాయాలు ఇబ్బందులు ఉంటే అప్పుడు యోగా లేదా వాకింగ్ లాంటివి చేయండి. ఇలా వీటిని అనుసరించినా సరే మీరు బరువు తగ్గొచ్చు. ప్రాసెస్డ్ ఫుడ్ తీసుకోవద్దు: చిప్స్ లాంటి ప్రాసెస్డ్ ఫుడ్స్ తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మంచిది కాదు. అలానే ఎక్కువ కేలరీలు కొవ్వు పదార్థాలు ఉండే ఆహార పదార్థాలను దూరం పెట్టడం మంచిది. ఫైబర్, ప్రోటీన్స్, మినరల్స్, విటమిన్స్ వంటి తక్కువ న్యూట్రియంట్స్ ఉండే ఆహారాన్ని ప్రిఫర్ చేయండి. ఇలా ప్రాసెస్డ్ చేసిన ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు కలగదు. అలానే సోడా డ్రింక్స్ లాంటివి కూడా తీసుకోవద్దు. షుగర్ ఎక్కువగా ఉండే వాటిని కూడా తీసుకోకుండా ఉండటం మంచిది. వీటితో పాటుగా మీకు మంచి నిద్ర కూడా ఉండాలి. ఇది కూడా ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి.

## మెరిసేదంతా విషం కావచ్చు!



తాజాగా.. మంచి రంగులో మెరిసిపోతున్న కూరగాయలు, ఆకుకూరలు కొనుగోలు చేస్తున్నారా? అయితే అవి నిజంగా తాజాగా ఉన్నాయా... లేదా రసాయనాలతో నిండిపోయాయా అని ఒక్కసారి ఆలోచించండి! సాధారణంగా ప్రతి మనిషి రోజుకు 350 గ్రాముల కాయగూరలు, వంద గ్రాముల పండ్లు తినాలని జాతీయ పోషకాహార సంస్థ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. ఇప్పటికే పండ్లను కార్బైడ్ వంటి వాటితో మాగబెడుతున్నారు. తాజాగా కాయగూరల విషయంలోనూ రసాయనాల వినియోగం పెరుగుతుండటంతో ఏం తినాలన్నా ఒకింత ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది. కాయగూరలు పాడైపోకుండా కొందరు వ్యాపారులు ప్రమాదకర రసాయనాలు వినియోగిస్తున్నారు. అప్పటికప్పుడు విక్రయించేందుకు వీల్లేని పరిస్థితుల్లో కాపర్ సల్ఫేట్‌లో ముంచి కాయగూరలను తాజాగా ఉంచుతున్నారు. బఠాణి, పచ్చిమిర్చిలో పచ్చరంగు కోసం మాలచైట్ అనే రసాయనం వినియోగిస్తున్నారు. సాధారణంగా ఆకుకూరలు మూడు నుంచి నాలుగు గంటల వరకు వాడిపోకుండా ఉంటాయి. తర్వాత వాటికి అందాల్సిన సూక్ష్మ పోషకాలు నిలిచిపోవడంతో వాడిపోతాయి. మరుసటి రోజు వరకు నిల్వ చేసేందుకు రైతులు గోనె సంచులు, గుడ్డ కప్పి ఎప్పటికప్పుడు నీళ్లు చల్లుతూ ఉంటారు. కానీ కొందరు వ్యాపారులు రసాయనాలను ఆశ్రయిస్తున్నారు. ఇలాంటి కాయగూరలను ఎంత కడిగినా రసాయనాలను వేరు చేయలేమని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల దీర్ఘకాలంలో ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది. "కాయగూరలను తాజాగా ఉంచేందుకు రసాయనాల వినియోగంపై ప్రత్యేకంగా పరిశీలన చేయాల్సిన అవసరం ఉంది. కాయగూరలలో చొచ్చుకు వెళ్లే రసాయనాలు, వాటి శాతం, ఎంత తరచుగా వాటిని తింటున్నామనే విషయాలపై మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది." అని ఎన్ఐఎన్ శాస్త్రవేత్త గణపవరపు సుబ్బారావు వివరించారు.

## ఆరోగ్యంగా ఉండాలంటే...



ఉద్యోగాలు, పనులు, టార్గెట్‌లతో బిజీ జీవితం గడిపే వారిలో అధికశాతం ఆరోగ్యంపై దృష్టిని కేంద్రీకరించలేరు. పనులతో తీరిక లేకున్నా సరే కొన్నింటిని తీరిక చేసుకుని మరీ ఫాలో అవ్వాల్సిందే. ఎప్పుడు చూసినా పని, తీరిక దొరికితే ఊరికే కూర్చోవడం కాకుండా కాస్త కొత్తగా ఆలోచించాలి. పిల్లలతో ఆడుకోవడంతో పాటు వంటింట్లోకి వెళ్లి గరిటె తిప్పాలి. కొత్త ప్రదేశాలకు వెళ్లాలి. అపుడు మీకు మీరే డిఫరెంట్‌గా కనిపిస్తారు. వేళకు తినటం ఎంతో ముఖ్యం. చక్కెర ఉండే ఆహారాన్ని తీసుకోవడం బదులు మంచినీళ్లు తాగడం మంచిది. నూనె పదార్థాలు, కొవ్వును పెంచే మాంసాహారంను అతిగా తినొద్దు. కూరగాయలు, పండ్లు సీ ఫుడ్‌ను మెనూలో ఉంచుకోవడం ఆరోగ్యానికి మంచిది. ఎంత పనిచేసినా, ఎంత సంపాదించినా సరైన సమయానికి తినకుంటే అనారోగ్యమే అంటూ పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. రోజుకు కనీసం ఏడు గంటలు నిద్ర ఉండాల్సిందే అంటున్నారు నిపుణులు. అలా చేస్తే శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. రీఫ్రెషలాంటిది నిద్ర. మంచి నిద్రవల్ల జ్ఞాపకశక్తి, మూడ్ బావుంటుంది. ఏదైనా నేర్చుకోవాలనే ఆసక్తి కలుగుతుంది. వ్యాధినిరోధకశక్తి పెరుగుతుంది.

ఉదయాన్నే లేవగానే నడక మంచిది. మీ ఇంటి దగ్గర అనువుగా లేకుంటే ఇంట్లోనే కూర్చుని లేవడం, జంపింగ్ జాక్స్, పుషప్స్, యోగా లాంటివి మంచిదే. ఇలా చేస్తే శారీరక ఆరోగ్యంతో పాటు మానసికంగా ఆనందంగా ఉండొచ్చు.

## ఎక్కువ నీళ్లు తాగినా ముప్పే



ఏ విషయమైనా చేయాల్సిన దానికంటే ఎక్కువగా చేస్తే కష్టమే. అలానే తాగాల్సిన దానికంటే ఎక్కువ నీళ్లు తాగినా కూడా ముప్పే అంటున్నారు డాక్టర్లు. రోజుకు కనీసం 3 - 4 లీటర్లు తాగాలి. కానీ కొందరు ఎక్కువగా తాగుతారు. అలా ఎక్కువగా నీళ్లు తాగితే సమస్యలు వస్తాయట. యూరిన్ కలర్‌ని బట్టి మనం ఎన్ని నీళ్లు తాగుతున్నామో అర్థం అవుతుంది. యూరిన్ కలర్ డార్క్ ఎల్లోలో ఉంటే కావాల్సినన్ని నీళ్లు తాగడం లేదని, డీ హైడ్రేషన్ అయిందని . లైట్ ఎల్లో కలర్‌లో ఉంటే కావాల్సినన్ని నీళ్లు తాగుతున్నట్లు. ట్రాన్స్‌పరెంట్‌గా వస్తే ఓవర్ హైడ్రేషన్ అయినట్లు. రోజుకు కనీసం 6 - 8 సార్లు యూరిన్‌కు వెళ్లాలి. అంతకంటే ఎక్కువసార్లు వెళ్తే అది ఓవర్ హైడ్రేషన్‌కు సూచన. నీళ్లు ఎక్కువగా తాగితే రక్తంలోని సోడియం నిల్వలు బాగా తగ్గిపోతాయి. దీంతో నీరసంగా, తొందరగా అలసి పోతారు. విపరీతమైన తలనొప్పి, వాంతులు, డయేరియా లాంటి సమస్యలు వస్తాయి. శరీరంలో ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్‌ను మెయింటెయిన్ చేసేందుకు నీళ్లు బాగా ఉపయోగపడతాయి. ఎలక్ట్రోలైట్స్ ఎక్కువగా ఉంటే మనం ఎనర్జిటిక్‌గా ఉంటాం. నీళ్లు ఎక్కువగా తాగడం వల్ల వాటి బ్యాలెన్స్ తప్పుతుంది. పాదాలు, చేతులు, పెదాలు ఉబ్బుతాయి. కాళ్లు, చేతులు వణకడం, బాడీ బ్యాలెన్స్ తప్పడం లాంటివి ఉంటే కచ్చితంగా మనం తాగే నీళ్ల శాతం ఎక్కువైనట్లే. దానివల్ల కండరాల నొప్పులు వస్తాయి.

## కొద్ది పాటి జాగ్రత్తలతో...

మారుతున్న జీవన శైలికి అనుగుణంగా చేసే పనుల్లోనూ మార్పులు వస్తున్నాయి. ఒకప్పుడు ప్రజలు శారీరక శ్రమతో కూడిన పనులు చేసేవారు. అయితే ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. కరోనా వల్ల ఎక్కువ మంది ఇంటి నుంచి పని చేస్తున్నారు. ఫలితంగా చాలా మంది బద్ధకస్తులుగా మారి అనారోగ్యం తెచ్చుకుంటున్నారు. ఇలా పని చేసే వారు కొద్ది జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతీ ఒక్కరూ దానికి తగ్గట్టుగా మారుతున్నారు. కరోనా కారణంగా వర్క్ ఫ్రం హోమ్ అంటే ఎంటో తెలియని వారికి కూడా దీనిని పరిచయం చేసింది. అవకాశం ఉన్న ప్రతీ సంస్థలో ఇప్పుడు వర్క్ ఫ్రం హోమ్‌ను ఇస్తున్నారు. ఎక్కువగా ఐటీ కంపెనీల వారు ఈ సౌకర్యం కల్పిస్తున్నారు. రోజుకు ఏకధాటిగా 12 గంటలు కూర్చుని పనిచేసే వారు ఇటీవల బాగా పెరిగిపోయారు. అయితే కదలకుండా అదే పనిగా కూర్చుంటే మీ ఆరోగ్యాన్ని మీరే పాడు చేసుకున్నట్టు అని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఒకే చోట కదలకుండా గంటల కొద్దీ కూర్చుని పనిచేయడం అనేది ఆరోగ్యానికి ఎంత మాత్రం మంచిది కాదని నిపుణులు తెలిపారు. ఇది ఎన్నో అనారోగ్యాలను తెచ్చిపెడుతుందని అంటున్నారు. రెండు గంటల పాటు అదేపనిగా కూర్చొని ఉంటే మనం 20 నిమిషాల సేపు వ్యాయామం చేయడం వల్ల పొందిన ఆరోగ్యాన్ని నష్టపోతామని చెబుతున్నారు.

# సినిమా






## వైరల్ అవుతున్న 'విజయ్ దేవరకొండ' స్టంట్

టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న కొత్త సినిమా కోసం గట్టిగానే శ్రమించారు. అందుకు తగ్గట్లుగానే ఆయనకు సంబంధించిన ఒక వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. వరుస ఫ్లాపులతో ఉన్న ఆయన ఈసారి కింగ్‌డమ్ సినిమాతో విజయం అందుకోవాలని చూస్తున్నాడు. ఈ క్రమంలోనే కొద్దిరోజుల క్రితం విడుదలైన టీజర్ మెప్పించేలా ఉంది. 'ఏమైనా చేస్తా సర్... అవసరమైతే మొత్తం తగలబెట్టేస్తా సర్...' అంటూ విజయ్ దేవరకొండ పేల్చిన డైలాగ్ ఇప్పటికీ ట్రెండింగ్‌లోనే ఉంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు. అనిరుధ్ సంగీతం సమకూర్చారు. విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' కోసం ప్రత్యేక శిక్షణ తీసుకున్నాడు. ఇప్పటికే ఆయన మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ తీసుకున్నాడు. అయితే, 'కింగ్‌డమ్' కోసం తన శక్తి సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించి, పాత్రకు తగిన శారీరక, మానసిక శిక్షణ కూడా పొందాడు. యుద్ధ నేపథ్యంతో కూడిన యాక్షన్ డ్రామా కావడంతో, ఆయన పాత్రకు తగినంత ఇంటెన్సిటీ, ఫిజికల్ ప్రెజెన్స్ అవసరం అయ్యింది. అందుకు తగ్గట్టుగానే విజయ్ కష్టపడ్డాడు. తాజాగా విజయ్ చేసిన స్టంట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది. చేతుల సాయం లేకుండా రెండు గోడలను కాళ్ళతో సపోర్ట్ చేసుకుంటూ సుమారు 12 అడుగులపైకి విజయ్ వెళ్లాడు. చాలా కష్టంతో కూడుకున్న ఈ స్టంట్‌ను సులువుగా విజయ్ చేసేశాడు. తమ కోసం విజయ్ చాలా కష్టపడుతున్నాడంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు అక్కడ ఉంది విజయ్ కాదంటూ విమర్శలు కూడా ఎక్కుబెట్టారు. కింగ్‌డమ్ సినిమాలో యుద్ధ సన్నివేశాల కోసం విజయ్ దేవరకొండ శారీరక శిక్షణ పొందాడు. టీజర్‌లో కనిపించిన యాక్షన్ సన్నివేశాలు, విజయ్ కొత్త లుక్ చూస్తే, ఆయన బహుశా ఫిట్‌నెస్, స్టంట్ ట్రైనింగ్‌తో పాటు బాడీ ట్రాన్స్ఫర్మేషన్‌పై కృషి చేసినట్లు తెలుస్తోంది. సినిమాను వేరే స్థాయికి తీసుకెళ్లేందుకు విజయ్ నూటికి నూరు శాతం కృషి చేశాడని నిర్మాతలు పేర్కొన్నారు. జులై 31న ఈ చిత్రం విడుదల కానుంది.



## ఇకపై ఏ సినిమాకీ ఇలాంటి అగ్రిమెంట్ చేయను

"హరి హర వీరమల్లు' లో పంచమి పాత్ర చేశాను. ఈ పాత్రలో ఎన్నో కోణాలున్నాయి. ఈ పాత్రకు తగ్గట్టుగా స్టైలిస్ట్ ఐశ్వర్య నా దుస్తులను, ఆభరణాలను అద్భుతంగా రూపొందించారు" అని నిధీ అగర్వాల్ తెలిపారు. పవన్ కల్యాణ్ హీరోగా నటించిన చిత్రం 'హరిహర వీరమల్లు'. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నిధీ అగర్వాల్ కథానాయికగా నటించారు. ఏఎం రత్నం సమర్పణలో ఎ. దయాకర్ రావు నిర్మించారు. ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ నెల 24న విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం విలేకరులతో నిధీ అగర్వాల్ పంచుకున్న విశేషాలు. మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో ఓ కల్పిత పాత్రను తీసుకొని 'హరిహర వీరమల్లు' కథ రాశారు. పవన్ కల్యాణ్‌గారు రాబిన్ హుడ్ తరహా పాత్రలో కనిపిస్తారు. 'ఇండియానా జోన్స్' సినిమాకి ఇండియన్ వెర్షన్‌లా మా చిత్రం ఉంటుంది. ఈ చిత్రంలో భరతనాట్యం నేపథ్యంలో ఒక సీన్ ఉంటుంది. ఆ సన్నివేశం చిత్రీకరణ నాకు సవాల్‌గా అనిపించింది. భారీ సినిమా, పవన్ కల్యాణ్‌గారితో నటించే చాన్స్... పైగా ఏఎం రత్నంగారిలాంటి లెజెండరీ ప్రొడ్యూసర్. అందుకే ఆలోచించకుండా ఈ సినిమాకి ఓకే చెప్పాను. ఇంత గొప్ప సినిమాలో పంచమి వంటి శక్తివంతమైన పాత్రలో నటించే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. క్రిష్‌గారు పంచమి పాత్రకు నన్ను ఎంపిక చేశారు. అలాగే జ్యోతికృష్ణగారు సరైన సమయానికి ఈ సినిమా దర్శకత్వ బాధ్యతలు తీసుకొని సినిమాని పూర్తి చేశారు. ఇద్దరూ నాకు ప్రత్యేకమే. ఈ సినిమా షూటింగ్ పూర్తయ్యే వరకు మరో సినిమా ఏదీ చేయకూడదన్నది అగ్రిమెంట్. అందుకే ఈ చిత్రం కోసం ఐదేళ్లు కేటాయించాను. అయితే ఈ సమయంలో ఆర్థికంగా ఇబ్బందులు రాలేదు. ఎందుకంటే నెలకు కనీసం ఒక షాపింగ్‌మాల్ ప్రారంభోత్సవానికైనా వెళ్లేదాన్ని. ఐదేళ్లు ఆగినప్పటికీ ఓ మంచి చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాను. నా కష్టానికి తగిన గుర్తింపు వస్తుందని ఆశిస్తున్నాను.

## అసలు నేనెలా ప్రేమిస్తా.. రూమర్స్‌పై క్లారిటీ



జీంగ్ హీరోయిన్ వ్రాలీల వ్రపఱఖితం పలు ఖీఙ్లో ఊనిజూలు ఛఱూఖి బిజీగా ఉంది. తాజాగా హనిజీఘ్ర్ఫోర్డ్ జుజీర్యారిగా త్వగ ఱందడి ఛఖళఖింది. ఱమే ఈ ఱంగతులు పక్కాఖెడిత ఖాలీజుడ్ హీహో కారీఖిక్ ఆర్యాన్‌తో ఈప్పు వ్రపేజుర్దో ఉందన హూజుర్ట్ గత కొన్నాళ్లుగా గట్టుగా వినిపిఱఖిన్నాయి. వీళ్లిద్దూరూ కలిఱి పనిఛఱఖిండట్ ఇందుకు కాహఱం. తాజాగా ఇంటూర్వ్యూలో జూట్లాడుతూ వ్రాలీల ఈ పుకార్లతో దీాటు తాు పెళ్లి గురించ్చి క్లారిటీ ఇచ్చఱింది. 'నాయి ల్ ఛఱఖిన్నాయిని చీంతా చీయికుంటున్నారు. క్రా నన్వా వ్రపేజుర్దో పడగలాయి. వ్రపతిఖారి చీజ్మ నాతో ఉంటోంది. చీయినాఱమే నాపై హూజుర్ట్ జుఱూఖిన ఉన్నాయి.ద;క్ద;క మిజీూమీర్ఫ్ల్లిఘప్పుడు కూడా నా ్ఫంట చీజ్మ జుచ్చింది. ద్దీంటప్పుడు నన్వా వ్రపేజుర్దో పడతాయి చ్చప్పండి' చీని వ్రాలీల క్యూట్‌గా క్లారిటీ ఇచ్చింది. కొన్నిహోజుల వ్రక్చతం పెళ్లి కూతుర్దా హెడీ్ఎట్చని వ్రాలీల ఖళఙ్ద్ మీడిజీర్దో దీళఙ్టు ఛఱింది. దీంతో చీంతా ఈప్పుకు పెళ్లి చీని ఫిక్టజీర్యారు. క్రా చీది తాు పుట్టుయిహోజు, ద్దీా బుట్టో =ఱుకెళ్ళడం తాు కుటుంబ ఱంవ్రపదాజీం చీని చ్చప్పింది. దీంతో కాఱఖి ద్దాక్ట్ చీజీర్యారు. ఇక పెళ్లి విఙెజీర్ఫు ఱ్పందించిు వ్రాలీల.. తాుకు ఇప్పుడు 23 ఏళ్లు చీని, ద్దోద;దన్నా 30 ఏళ్లు జుచ్చజుహకు తాు చీఱలు పెళ్లి ఛఱుకోనిని కూడా చ్చప్పుకొచ్చింది. జురి చీప్పుడ్లునా వ్రపేజు వాహజురా? ద;దంఖీ; పెద్దల కుదిర్చిు పెళ్లా చీఽది చూడాలి?





## మోస్ట్ పాపులర్ ఇండియన్ సెలబ్రిటీలుగా ప్రభాస్, సమంత

ప్రముఖ మీడియా సంస్థ ఆర్మాక్స్ ప్రతినెల దేశంలోని సెలబ్రిటీల గురించి సర్వే నిర్వహించి.. టాప్ పొజిషన్‌లో ఉన్న సెలబ్రెటీల జాబితాలను విడుదల చేస్తుందన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే జూన్ నెలకు సంబంధించిన మోస్ట్ పాపులర్ మేల్, ఫిమేల్ స్టార్స్ సర్వే జాబితాను ఆర్మాక్స్ వెల్లడించింది. ఈ లిస్ట్‌లో ప్రభాస్ టాప్ ప్లేస్‌లో నిలిచాడు. ప్రభాస్ తర్వాత మోస్ట్ పాపులర్ నటులలో తమిళ నటుడు దళపతి విజయ్ దక్కించుకున్నాడు. ఆయన తర్వాత ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ మూడో స్థానం సంపాదించారు. పుష్ప సిరీస్‌తో ఆయనకు దేశవ్యాప్తంగా ఫాలోయింగ్ పెరిగిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ నాలుగో స్థానంలో, తమిళ స్టార్ హీరో అజిత్ కుమార్ ఐదో స్థానంలో నిలిచారు. అలాగే మహేశ్ బాబు 6 స్థానంలో, జూనియర్ ఎన్టీఆర్ 7వ స్థానంలో, రామ్ చరణ్ 8వ స్థానంలో, అక్షయ్ కుమార్ 9వ స్థానంలో, నేచురల్ స్టార్ నాని 10వ స్థానంలో నిలిచారు. హీరోయిన్‌లలో స్టార్ సమంత మరోసారి అగ్రస్థానం సంపాదించి తనకు ఎదురు లేదని నిరూపించుకుంది. సమంత తర్వాత 2వ స్థానంలో అలియాభట్, 3వ స్థానంలో దీపిక పదుకొణె, 4వ స్థానంలో త్రిష, 5వ స్థానంలో కాజల్ అగర్వాల్, 6వ స్థానంలో సాయిపల్లవి, 7వ స్థానంలో లేడీ సూపర్‌స్టార్ నయనతార, 8వ స్థానంలో రష్మిక మందన్న, 9వ స్థానంలో కీర్తి సురేష్, 10వ స్థానంలో మిల్కీ బ్యూటీ తమన్నా నిలిచారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.